వాహిని
నేటి వారంటోజులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

మీ ఆర్థిక అవసరాల ఆశయసాధన
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital

Published from Srikakulam Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

11-11-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 280 పేజీలు: 12 వెల: 6.50

# ఢిల్లీలో ఉగ్రరాక్షసం



ఢిల్లీలో సోమవారం రాత్రి జరిగిన పేలుడుతో తగలబడుతున్న వాహనాలు

- ఎర్రకోటవద్ద కారులో పేలుడు
- సిగ్నల్ వద్ద ఆగగానే పేలిపోయిన కారు
- ఎనిమిది వాహనాలు పూర్తిగా ధ్వంసం
- వెంటనే ఘటనా స్థలికి వెళ్లి పరిశీలించిన అమిత్‌షా
- దర్యాప్తు చేస్తున్న ఎన్ఐఎ, ఎన్ఎస్‌జి బృందాలు
- ఢిల్లీ, యుపి, హార్యానా, జమ్ము కాశ్మీర్, పంజాబ్, హైదరాబాద్, అమరావతిలో హై అలర్ట్

## 13 మంది మృతి, 24 మందికి తీవ్రగాయాలు



**న్యూఢిల్లీ, నవంబరు 10:** దేశంలో ఉగ్రవాదుల కుట్రలు భగ్నం అవుతున్న వేళ రాజధాని ఢిల్లీలో సోమవారం రాత్రి జరిగిన పేలుడు పెను ప్రకంపనలు సృష్టించింది. దేశంలో ఉగ్రవాద దాడులకు పాల్పడేందుకు కుట్రలు చేస్తున్న పలువురిని అరెస్ట్ చేయడం, వారి ప్రయత్నాలను ఫెయిల్ చేయడం వంటివి కట్టుదిట్టంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. హార్యానాలో జరిగిన సంఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా >>2

# లక్ష కోట్ల పెట్టుబడులు

- రాష్ట్ర కేబినెట్ ఆమోదం
- పేదలందరికి గృహనిర్మాణం
- అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ వ్యవస్థ
- పరిశ్రమలకు తగిన భూముల కేటాయింపు
- రాజధానిలో మౌలిక సదుపాయాలకు రూ. 1500 కోట్ల రుణం
- రెవెన్యూ శాఖలో 19 కొత్త పోస్టులు
- మంత్రిమండలి నిర్ణయాలు



సోమవారం సచివాలయంలో జరిగిన మంత్రి మండలి సమావేశంలో సిఎం చంద్రబాబు, డిసిఎం పవన్,మంత్రులు అచ్చెన్న, నారా లోకేష్ తదితరులు

**విజయవాడ,నవంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పేదలందరికీ గృహ సదుపాయం కల్పించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఈ విషయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు బాధ్యత తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నివాస స్థలం లేని వారందరి అర్హుల జాబితా రూపొందించి అందరికీ హౌస్ సైట్స్ దక్కేలా చూడాలన్నారు. ఎపిలో సంవత్సరంలోగా నివాస స్థలం లేని వారికి లబ్ధి చేకూరేలా ప్రభుత్వ చర్యలు ఉండాలని సూచించారు. ప్రభుత్వం చేసే మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లే విషయంలో మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు కూడా బాధ్యత తీసుకునేలా ఇన్చార్జ్ మంత్రులు చొరవ చూపాలని సిఎం దిశానిర్దేశం చేశారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం విషయంలో జాప్యం తగదని అన్నారు. త్వరితగతిన సమస్యల పరిష్కారానికి సరైన విధానం రూపొందించాలని సూచించారు. సిఎం చంద్రబాబు అధ్యక్షతన దాదాపు 70 అజెండా అంశాలతో సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గం భేటీ అయింది.ఈ సమావేశంలో పలు అంశాలపై మంత్రులతో సిఎం చంద్రబాబు చర్చించారు. రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి పనులపై మంత్రులకు దిశానిర్దేశం చేశారు.వైజాగ్ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ ద్వారా యువతకు మనం ఏం చేస్తున్నామో తెలియజేయాలని సిఎం చంద్రబాబు అన్నారు. పాఠశాలల్లో వాళ్లకు ఎవరికైన ఆసక్తి ఉంటే వాళ్లు ఈ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ చూసే విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందుకోసం మంత్రులు పనిచేయాలన్నారు. >>2

## జోగి రమేష్‌పై మరికొన్ని కేసులు

### రంగం సిద్ధం చేసిన సిఐడి

**విజయవాడ, నవంబరు 10, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో నకిలీ మద్యం తయారీ కేసు ఇప్పటికే అరెస్ట్ అయిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,మాజీ మంత్రి జోగి రమేష్ పై మరిన్ని కేసుల నమోదు సిఐడి సిద్ధమవుతుంది.ప్రస్తుతం నెల్లూరు జిల్లా జైలులో రిమాండులో జోగి రమేష్ ఉన్నారు. ఆయన మరిన్ని కేసులు నమోదుకు రంగం సిద్ధమైనట్లుగా తెలుస్తోంది..తాజాగా అగ్రి గోల్డ్ భూముల కొనుగోలులో అక్రమాలపై కూడా మాజీ మంత్రి జోగి రమేష్‌పై సిఐడీ కొత్త కేసు నమోదు చేయనుంది ..అగ్రిగోల్డ్ భూముల అమ్మకాల్లో జోగి రమేష్ పాత్ర ఉన్నట్లు ఇప్పటికే గుర్తించినట్లు సిఐడీ అధికారులు. ప్రకటించారు. పెడనలో కూడా భూములు క్రయ విక్రయాల్లో జోగి రమేష్పఐ పలు ఫిర్యాదులు అందాయని చెబుతున్నారు. వీటిపై కూడా కేసు నమోదు చేసే అవకాశాలు సిఐడీ అధికారులు పరిశీలిస్తున్నట్లుగా తెలుస్తోంది. నకిలీ మద్యం తయారీ కేసులో వైఎస్సార్సీ సీనియర్ నేత,మాజీ మంత్రి జోగి రమేష్‌తో పాటు ఆయన సోదరుడు జోగి రామును కూడా పోలీసులు అరెస్ట్ చేసిన విషయం విదితమే. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని ఆయన నివాసంలో తెల్లవారుజామున జోగి రమేష్‌ను సిట్,పోలీసు,ఎక్సైజ్ సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాలు అదుపులోకి తీసుకున్నాయి. కాగా,ఉద్దేశ్యపూర్వకంగానే తప్పును వీడియోలతో జోగి రమేష్‌ను ఈ కేసులో ఇరికించారని వైఎస్సార్సీ నేతలు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా వైఎస్సార్సీ నేతలను అరెస్ట్ చేసి వరుసగా కేసులు నమోదు చేసి జైలు నుంచి బయటకు రాకుండా చాలా రోజులు ఇబ్బంది పెట్టారని...ఇప్పుడు జోగి రమేష్ విషయంలో కూటమి సర్కార్ అదేతీరుగా ముందుకు పోతోందని వైఎస్సార్సీ నేతలు ఫైర్ అవుతున్నారు.

## ప్రతి ధాన్యం గింజ కొంటాం: మంత్రి నాదెండ్ల

**విజయవాడ,నవంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజ ఏ స్థితిలో ఉన్నా కొనుగోలు చేయాలన్నదే ప్రభుత్వం కీలక లక్ష్యంగా పెట్టుకుందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.ఏపీలో 2025-26 ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు అనంతరం సిఎంఆర్ రైస్ నిల్వ కోసం అవసరమైన స్టోరేజ్ గోడౌన్ల ముందుగానే సిద్ధం చేసుకోవాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. సచివాలయం రెండో బ్లాక్‌లోని సివిల్ సప్లైస్ మంత్రి ఛాంబరులో సోమవారం మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షన రైస్ మిల్లర్స్ ప్రతినిధుల సమావేశం జరిగింది. గత ఏడాది కూటమి ప్రభుత్వం రైతులకు న్యాయం చేయడంతో పాటు ధాన్యం కొనుగోలులో చరిత్ర సృష్టించిందన్నారు. ఈ సీజన్‌లో పౌర సరఫరాల శాఖకు 20 లక్షల మెట్రిక్ టన్నులు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు 14 లక్షల మెట్రిక్ టన్నులు రైస్ నిల్వ కోసం గోడౌన్లను సిద్ధం చేయాలని మంత్రి అధికారులకు >>2

# స్ఫూర్తిమంత్రం.. వందేమాతరం

- నాలుగు దశల్లో యేడాదిపాటు వందేమాతరం 150 వసంతాల వేడుకలు
- ప్రజలతో కలిసి గీతం ఆలపించిన సిఎం చంద్రబాబు
- దేశాన్ని ప్రమోట్ చేసేలా ప్రధాని మోడీ ఆలోచనలు: సిఎం



సోమవారం విజయవాడలో వందేమాతం ద్వివజ్రోత్సవ కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, నవంబరు 10, ప్రభాతవార్తప్రతినిధి:** వందేమాతరం స్ఫూర్తితో దేశాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని సిఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. సోమవారం తుమ్మల పల్లి వారిక్షేత్రయ్య కళా క్షేత్రంలో సాంస్కృతిక శాఖ నిర్వహించిన వందేమాతరం 150 వసంతాల వేడుకల్లో సిఎం పాల్గొన్నారు. ఈ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శనను తిలకించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. ప్రజలతో కలిసి వందేమాతరం గేయాన్ని ముఖ్యమంత్రి ఆలపించారు. ఎపి సాంస్కృతిక, సృజనాత్మకశాఖ డైరెక్టర్ రెగుళ్ల మల్లిఖార్జునరావు రచించిన బకించంద్ర చటోపాధ్యాయ జీవిత చరిత్ర చిరు పొత్తాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "వందేమాతరం నినాదంతో స్వాతంత్ర్యోద్యమం చేపట్టారు.. అందర్నీ ఏకతాటి మీదకు తెచ్చిన గేయం వందేమాతరం. బెంగాల్లోని కంఠలపారా అనే గ్రామంలో ఈ వందేమాతర గేయం పుట్టింది. బంకిమ్‌చంద్ర ఛటర్జీ ఈ గేయాన్ని రూపొందించారు. మాతృభూమిని దేవతలా భావించి 'వందే మాతరం' పాట రాశారు. అది జాతీయ భావానికి తొలి జ్యోతి అయ్యింది. తన రచన 'ఆనందమఠం' నవల ద్వారా దీనిని ప్రజల్లోకి తీసుకొచ్చారు. ఆ తర్వాత కాలంలో వందేమాతరం గేయం స్వాతంత్ర్యోద్యమ సంగ్రామంలో జాతీయ భావాన్ని రగిలించింది. వందేమాతరం ఉద్యమ గేయంగా మారింది... ప్రజలందర్నీ ఏకం చేసింది. 1950 జనవరి 24న వందేమాతరానికి జాతీయ గేయం హోదా ఇచ్చారు. ఏడాది పాటు వందేమాతరం ఉత్సవాలు జరపాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. నాలుగు దశలుగా ఈ ఉత్సవాలు జరుపుకుంటున్నాం. ప్రతి భారతీయుడు అనునిత్యం ఈ గేయాన్ని నెమరువేసుకోవాలి. లాలా లజపతి రాయ్, బాల గంగాధర్ తిలక్, భగత్ సింగ్ వంటి వారికి ఈ గేయం స్ఫూర్తినిచ్చింది. వందేమాతరం గీతానికి బ్రిటీష్ వాళ్లు భయపడ్డారు.. నిషేధించారు. అయినా ప్రజలు వెనుకడగు వేయలేదు. లాఠీఛార్జీలు, అరెస్టులు, తూటాలను ఎదుర్కొంటూ వందే మాతరం అంటూ నినదిస్తూ వీధులలోకి వచ్చారు. ఉప్పెనలా ఉద్యమం సాగింది. స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా దేశం కోసం ఆ నినాదాన్ని వీడలేదు. చనిపోయేటప్పుడు కూడా వందేమాతరం అని నినదిస్తూ ప్రాణాలు వదిలారు. ఈ విశిష్ట గేయానికి 150 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా వేడకలు జరుపుకుంటున్నాం. ఈ వేడుకలు 2025 నవంబర్ 7నుంచి 2026 నవం >>2



### తెలంగాణ రాష్ట్ర గీత రచయిత


## అందెశ్రీ కన్నుమూత

- నేడు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు
- తెలుగు సాహితీలోకానికి తీరని లోటు: సిఎం చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు10:** తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ రూపశిల్పి, ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ (64) కన్నుమూశారు. సోమవారం తెల్లవారు జామున లాలా >>2

# మొంథా తుఫాన్‌తో రూ. 6384 కోట్లు నష్టం

- రూ. 901 కోట్ల తక్షణ సాయం చేయండి
- కేంద్ర బృందాన్ని కోరిన రాష్ట్ర ప్రభుత్వం
- తుఫాన్ నష్టంపై ఆర్టీజీఎస్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్



తుఫన్ నష్టంపై ఆర్టీజీఎస్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్న ప్రభుత్వ అధికార యంత్రాంగం

**విజయవాడ,నవంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** మొంథా తుపాను రాష్ట్రంలో అంచనాలకు మించి అపార నష్టం కలిగించిందని, కేంద్ర ప్రభుత్వం ఉదారత చూపి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బృందాన్ని కోరింది. మొంథా తుపాను వల్ల రూ.6384 కోట్ల నష్టం వాటిల్లిందని, రూ.901.4 కోట్లు తక్షణ సాయం చేసి ఆదకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. మొంథా తుపాన్ వల్ల వాటిల్లిన నష్టం మదింపు వేయడానికి కేంద్ర బృందం రాష్ట్రానికి వచ్చింది. కేంద్ర హోంశాఖ జాయింట్ సెక్రటరీ పాసుమీబసు, కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ కె. పొన్నుస్వామీల నేతృత్వంలోని 8 మంది సభ్యులతో కూడిన కేంద్ర బృందం సోమవారం ముందుగా అమరావతిలోని సచివాలయానికి వచ్చింది. ఈ బృందానికి సచివాలయంలోని ఆర్టీజీఎస్ లో అధికారులు స్వాగతం పలికారు. అనంతరం మొంథా తుపాను కలిగించిన నష్టం గురించి రెవెన్యూ శాఖ చీఫ్ కమిషనర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.జయలక్ష్మీ మ్మ, ఆర్టీజీఎస్ సీఈఓ ప్రఖర్ జైన్‌లు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. మొంథా తుపాన్ రాష్ట్రంలోని 24 జిల్లాల్లో విధ్వంసం సృష్టించిందని తెలిపారు. అంచనాలకు మించిన అపార నష్టం కలిగించిందని జయలక్ష్మీ మ్మ చెప్పారు. వ్యవసాయరంగానికి మొంథా తుపాను తీవ్ర నష్టం కలిగించింద న్నారు. కోత దశకు వచ్చిన పంటలను తుపాను ముంచెత్తిందని దానివల్ల రైతులకు జీవనాధారమైన >>2



# కొత్త ఎమ్మెల్యేలకు పాఠాలు చెప్పండి

- పలువురు మంత్రులతో జరిపిన సమావేశంలో మంత్రి లోకేష్ వ్యాఖ్య
- విశాఖ సదస్సులో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయి

**విజయవాడ,నవంబరు 10,పభాతవార్త ప్రతినిధి:** తొలిసారి గెలిచిన కొంతమంది ఎంఎల్ఏలకు మంచిచెడులు తెలియడం లేదని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ అన్నారు. అవగాహనా రాహిత్యం, అనుభవలేమితో సమన్వయం ఉండట్లేదని వ్యాఖ్యానించారు. ఉండవల్లి లోని సిఎం క్యాంపు కార్యాలయంలో పలువురు మంత్రులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. తొలిసారి గెలిచిన ఎంఎల్ఎలకు సీనియర్ ఎంఎల్ఎలకు సీనియర్ ఎంఎల్ఎలు, నేతలు అవగాహన కల్పించాలని సూచించారు. ఎంఎల్ఏగా గెలిచిన కొత్తలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారు?ఎలాంటి సమస్యలను అధిగమించి ఈ స్థాయికి వచ్చారనే విషయాలపై కొత్త ఎంఎల్ఎలకు అవగాహన అవసరమని చెప్పారు. కొత్తగా గెలిచిన ఎంఎల్ఎలు వరుస విజయాలు కొనసాగించాలంటే లోటుపాట్లు సరిచేసుకోవాలన్నారు.ఈ నెల 14,15 తేదీల్లో విశాఖ వేదికగా జరిగే పెట్టుబడుల భాగస్వామ్య సదస్సును కలిసికట్టుగా విజయవంతం చేద్దామని లోకేష్ పిలుపునిచ్చారు. ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి దాదాపు రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని చెప్పారు. వీటి ద్వారా ప్రత్యక్షంగా,పరోక్షంగా లక్షలాది మందికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రతి మంత్రి తమ శాఖల పరిధి ఒప్పందాలకు సంబంధించి బాధ్యతతో వ్యవహరిద్దామని చెప్పారు.మంగళవారం నిర్వహించే ఎంఎస్ఎంఇ పార్కుల కార్యక్రమంలో మంత్రులంతా విధిగా పాల్గొనాలని సూచించారు. తమ జిల్లాల పరిధిలో సంస్థలు గ్రౌండ్ అయ్యేలా మంత్రులు,ఇన్‌ఛార్జి మంత్రులు బాధ్యత >>2

# కల్తీనెయ్యిలో కీలకం గత టిటిడి బోర్డు పెద్దలే!

## మార్కెటింగ్, కొనుగోళ్లవిభాగం అధికారులనుండి సిట్ కీలక సమాచారం

**తిరుమల, నవంబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** దేవుని లడ్డూల తయారీలో 2020నుండి 2024వ సంవత్సరంవరకు కల్తీనెయ్యి సరఫరా జరిగిన కేసులో కీలకంగా గత టిటిడి బోర్డు పెద్దలే ఉన్నారనేది సిబిఐ సిట్ అధికారులు రాబట్టిన సమాచారం. ఈ కేసులో టిటిడి మార్కెటింగ్ విభాగం, కొనుగోళ్ల కమిటీలో అధికారుల నుండి సిట్ రాబట్టిన సమాచారంతో ఇప్పుడు ఇటీవల సిట్ అరెస్ట్‌చేసిన చిన్న అప్పన్న, అజయ్ కుమార్‌లను కస్టడీకి తీసుకునేందుకు ఎసిబి కోర్టులో పిటిషన్‌లు దాఖలు చేశారు. దీనిపై ఎసిబి న్యాయమూర్తి కస్టడీకి అప్పగిస్తే తదుపరి ఎవరి పేర్లు బయటకు రానున్నాయనేది తెలిసినా సిట్ అధికారికంగా స్పష్టతనీయలేదు. ఇప్పటికే కల్తీనెయ్యిలో గత బోర్డు ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డికి సంబంధించిన బ్యాంకు లావాదేవీల >>2


పేలుడు సంభవించిన ప్రాంతంలో పర్యటిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా


మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది


ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న భద్రతా దళాలు

# ఢిల్లీలో ఉగ్రరాక్షసం

>> మారింది. హర్యానాలో భారీ మొత్తంలో ఆర్డీఎక్స్ పట్టుబడటం దేశం మొత్తాన్ని వణికించింది. అయితే ఇది జరిగిన కొన్ని గంటల్లోనే దేశ రాజధానిలో భారీ పేలుడు చోటు చేసుకోవడం తీవ్ర అనుమానాలకు తావిస్తోంది. ఇందుకు సంబంధించి అనుమానితులు ఇద్దరిని అదుపులోకి తీసుకుని ఇంటరాగేషన్‌చేస్తున్నారు. సోమవారం సాయంత్రం ఢిల్లీలోని ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద కారులో ఈ పేలుడు సంభవించినట్లు స్థానికులు వెల్లడించారు. ఎర్రకోట గేట్ నంబర్ వన్ మెట్రో స్టేషన్ వద్ద ఆపి ఉంచిన కారులో ఈ భారీ పేలుడు జరిగినట్లు ఢిల్లీపోలీసులు వెల్లడించారు. సోమవారం సాయంత్రం 6.52 గంటలకు ఈ పేలుడు సంభవించింది. ఈ పేలుడు ధాటికి పక్కనే ఉన్న 8 కార్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. ఈ పేలుడుతో సమీపంలో ఉన్న షాపులు కూడా దెబ్బతిన్నాయి. ఈ ఘటనలో ఇప్పటిదాగా 13మంది మృతి చెందగా వారి మృతదేహాలు ఛిద్రమైపోయాయి.శరీరభాగాలన్నీ చెల్లాచెదురుగా పడిపోయాయి. పేలుడు సంభవించగానే ఒక్కసారిగా మంటలు చెలరేగి అక్కడే ఉన్న 24 మందికిపైగా సామాన్య జనం తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే దగ్గర్లో ఉన్న ఎల్ఎన్‌జేపీ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నాయి. ఇక గాయపడిన వారిని పేలుడు ప్రాంతం నుంచి బయటికి లాక్కొచ్చినట్లు స్థానికులు వెల్లడించారు. ప్రమాద సమాచారం అందుకున్న ఫైర్, పోలీస్, ఇతర శాఖల సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకుని సహాయక చర్యలు ముమ్మరం చేశారు మరోవైపు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ కూడా రంగంలోకి దిగి గాలింపుప్రారంభించింది. ఎన్ఐఏ, ఎన్ఎస్‌జీ బృందాలు కూడా ప్రవేశించి దర్యాప్తు ప్రారంభించాయి. 7 ఫైర్ ఇంజిన్లను రంగంలోకి దింపి మంటలను అదుపు చేస్తున్నారు. పేలుడు జరిగిన ప్రాంతానికి 15 క్యాట్ అంబులెన్స్‌లు, వైద్యబృందాలుకూడా చేరుకున్నాయి. పేలుడు జరగడానికి కారణం ఇప్పటివరకూ వెలుగులోకి రాలేదు. గౌరిశంకర్ మందిర్‌కు సమీపంలో సాయంత్రం 6.55 గంటలప్రాంతంలో ఈపేలుడు జరిగిందని ఢిల్లీ ఫైర్ సర్వీస్ అధికారులు తెలిపారు. పేలుడు సమాచారం తెలుసుకున్న ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు ఆ ప్రాంతం మొత్తం తమ అధీనంలోకి తీసుకుని పరిస్థితిని అంచనా వేస్తున్నారు. తీవ్రంగా గాయపడినవారిని, మృతదేహాలను ఢిల్లీలోని ఎల్ఎన్‌జె ఆసుపత్రికి తరలించారు. హర్యానాలోని ఫరీదాబాద్‌లో 2900 కిలోల పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్న రోజే ఢిల్లీలో ఈ భారీ పేలుడు సంభవించడం గమనార్హం. దీంతో ఈ రెండు సంఘటనలకు ఏదైనా లింక్ ఉందా అనే కోణంలో కేంద్ర దర్యాప్తు సంస్థలు, ఢిల్లీ పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జమ్ముకావ్మీర్‌లో పోలీసులు భద్రతా దళాలు మొత్తం ఏడుగురిని అరెస్టుచేసిన కొన్ని గంటలకే ఈ పేలుడు జరిగింది. జమ్ముకాశ్మీర్‌లో అరెస్టుచేసిన వారిలోజైషే మహ్మద్, అన్సర్ ఘూజ్‌వాట్ ఉల్ హింద్ ఉగ్రసంస్థలకు చెందినవారే ఉన్నారు. వీరిలో ఇద్దరు డాక్టర్లు కూడా ఉండటం గమనార్హం.వారినుంచి భారీ ఎత్తున ఆయుధాలు, ఆయుధసామగ్రిని కూడా రికవరీచేసారు. వాటిలో ఎకె56 రైఫిల్, ఎకె క్రిన్‌కోవ్‌రైఫిల్,బెరెట్టా పిస్టల్ వంటివికూడా ఉన్నాయి. కారులో ఉంచిన పేలుడు సామగ్రిని రిమోట్‌సాయంతో పేల్చారా అన్న సందేహాలున్నాయి. ప్రతిసోమవారం ఢిల్లీలో పర్యాటకప్రాంతాలు, మార్కెట్లకు సెలవు కావడంతో భారీ ప్రమాదం తప్పింది. కాగా ఢిల్లీలో జరిగిన ఈ భారీ పేలుడుతో దేశం మొత్తం ఉలిక్కిపడింది. దీంతో ఢిల్లీ సహా దేశంలోని పలు నగరాల్లో హైఅలర్ట్ విధించారు. హరియానాలోని ఫరీదాబాద్‌లో సోమవారం ఉదయమే భారీ ఎత్తున పేలుడుసామగ్రి పట్టుకున్నారు. ఢిల్లీ, హరియానా, ఉత్తరప్రదేశ్‌లను కలిపే అన్ని సరిహద్దు కకేంద్రాలవద్ద పోలీస్ నిఘా పెంచారు. రైల్వేస్టేషన్లు,మెట్రోస్టేషన్లవద్ద కూడా భద్రత పెరిగింది.సరిహద్దుల్లో వాహనాలు, లాడ్జీలు, హోటళ్లను కూడా తనిఖీచేయాలని ఆదేశించారు. ఢిల్లీ సరిహద్దులు టిక్రీ, సింఘూ, బదర్‌పూర్‌సరిహద్దుల్లో అదనపు చెక్‌పోస్టులు, పోలీస్ పికెట్లు ఏర్పాటుచేసారు. అదేవిధంగా ఉగ్రమూకల చొరబాట్లు అత్యధికంగా ఉండే జమ్ముకాశ్మీర్‌లో భద్రతా బలగాలు హై అలర్ట్‌ప్రకటించాయి.

**హార్యానా రిజిస్ట్రేషన్‌తో హుండై ఐ20కారు...**

కాగా పేలుడుకు కారణమైన కారు హర్యానా రాష్ట్రానిదని గుర్తించారు.రిజిస్ట్రేషన్ నంబరు హెచ్ఆర్ 26, 7674గా ఢిల్లీపోలీసులు తెలిపారు. కొందరు ఐ20 అని చెపుతుంటే మరికొందరు మారుతి స్విఫ్ట్ డిజైర్ అంటున్నారు. నదీమ్‌ఖాన్ అనే వ్యక్తిపేరిట ఈ కారు రిజిస్టరు అయిఉంది. పేలుడు సమయంలో కారులో ముగ్గురున్నారని పోలీసులు గుర్తించారు. కాగాపేలుడు సంఘటనకు సంబంధించి అనుమానితులు ఇద్దరిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. అయితే వీరు ఎక్కడివారన్నది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. ఇద్దరు అనుమానితులను ఎన్ఐఎ, ఢిల్లీపోలీసులు సంయుక్తంగా ఇంటరాగేషన్‌చేస్తున్నారు. అయితే ఉద్దేశ్యపూర్వకంగా జరిగిందా, ప్రమాదవశాత్తూ జరిగిందా అన్నది దర్యాప్తుజరుగుతున్నదని ఢిల్లీపోలీస్ కమిషనర్ సతీష్ గోల్చా అన్నారు.

**గతంలోనూ ఎర్రకోట, పలుచోట్ల పేలుళ్లు**

ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో గతంలోకూడా పేలుళ్లు జరిగాయి. 2021 జనవరి 29వ తేదీ ఢిల్లీ ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం సమీపంలో పేలుడు జరిగింది. అలాగే 2012 ఫిబ్రవరి 2వ తేదీ ఢిల్లీ హైసెక్యూరిటీప్రాంతంలో బాంబుదాడిలో ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం కారు ధ్వంసం అయి ఒక మహిళకూడా గాయపడ్డారు. 2011 సెప్టెంబరు ఏడో తేదీ ఢిల్లీ హైకోర్టుప్రవేశ ద్వారం వద్ద రిసెప్షన్‌ప్రాంతంలో బ్రీఫ్‌కేస్‌లో ఉంచిన శక్తివంతమైన బాంబు పేలింది. 15 మంది చనిపోగా 67 మందికిపైగా గాయపడ్డారు. 2011 మే 25వ తేదీ కూడా ఢిల్లీ హైకోర్టు వెలుపల కారుపార్కింగ్‌లో స్వల్పపేలుడు జరిగిందిప్రాణనష్టం అయితే జరగలేదు. అలాగే 2008 సెప్టెంబరు 27న కుతుబ్‌మీనార్‌సమీపంలోని మెహ్రౌలి పూలమార్కెట్‌లోపేలుడు జరిగి ముగ్గురుచనిపోగా 21 మంది గాయపడ్డారు. 2008 వరుసపేలుళ్లతో ఢిల్లీ దద్దరిల్లిపోయింది. కన్నాట్‌ప్లేస్, కరోల్‌బాగ్‌లోని గఫార్‌మార్కెట్,గ్రేటర్‌కైలాష్‌లోనిఎంబ్లాక్ మార్కెట్‌లలో 45నిమిషాల వ్యవధిలో ఐదు వరుసపేలుళ్ల జరిగాయి. 25 మంది చనిపోగా 100మందికిపైగా గాయపడ్డారు. 2006 ఏప్రిల్ 14వ తేదీ పాతఢిల్లీలోని జామా మసీదు ప్రాంగణంలో జరిగిన పేలుళ్లలో 14 మంది గాయపడ్డారు. 2005 అక్టోబరు 29న ఢిల్లీలోని సరోజిని నగర్ పహాడ్‌గంజ్‌మార్కెట్లు, గోవింద్‌పురి ప్రాంతంలో ఒక బస్సులో పేలుళ్లలో 59 మందికిపైగా మరణించారు. విదేశీయులు సహా 100 మందికిపైగా గాయపడ్డారు. అలాగే 2005 మే 22 వ తేదీ ఢిల్లీలోని రెండు సినిమాహాళ్లలో చోటుచేసుకున్న వరుసపేళ్లలో ఒకరు మరణించగా 60 మంది గాయపడ్డారు. 2000వ సంవత్సరంలో జూన్18న ఎర్రకోట సమీపంలోనే రెండు బాబులు పేలి బాలికసహా ఇద్దరు మృతిచెంది పది మంది గాయపడ్డారు. 1998 జులై26వ తేదీ అంతర్‌రాష్ట్ర బస్ టెర్మినల్‌లోనిక శ్మీరీ గేట్‌వద్ద ఆగి ఉన్న బస్సులో భారీ పేలుడు జరిగి ఇద్దరుచనిపోయారు. 1997 చివరినెలల్లో వరుపేలుళ్లతో ఢిల్లీ వణికిపోయింది. ముగ్గురు చనిపోగా 150 మంది గాయపడ్డారు. నవంబరు 30న ఎర్రకోట ప్రాంలోనే రెండు పేలుళ్లుజరిగాయి. ముగ్గురుచనిపోయి 70 మంది గాయపడ్డారు. డిసెంబరు 30న పంజాబీబాగ్ సమీపంలో బస్సులో బాంబుపేలుడు రిగి నలుగురుచనిపోగా 30మందికిపైగా గాయాలపాలయ్యారు.


ఘటనా స్థలంలో వాహనాలు బూడిదైన దృశ్యం

# కొత్త ఎమ్మెల్యేలకు పాఠాలు చెప్పండి

>> తీసుకోవాలని లోకేష్ సూచించారు. 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీని త్వరగా నెరవేరుద్దామన్నారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో 5వసారి 'భాగస్వామ్య సదస్సు'కు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. 'టెక్నాలజీ ట్రస్ట్ అండ్ ట్రేడ్ నావిగేటింగ్ ది న్యూ జియో ఎకనామిక్ ఆర్డర్' అనే థీమ్‌తో ఈ నెల 14, 15వ తేదీల్లో విశాఖలో సదస్సు జరగనుంది. పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పెట్టుబడి పెట్టడానికి ఏం కావాలో అన్నింటినీ సమకూర్చేలా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పరిశ్రమలకు అవసరమైన విద్యుత్, నీటి సౌకర్యాలను కల్పిస్తోంది. ఏపీఐఐసి ఆధ్వర్యంలో ల్యాండ్‌బ్యాంక్ ఏర్పాటు చేసి తక్కువ ధరకే పరిశ్రమలకు భూములను కేటాయిస్తున్నారు. ఆర్సెలార్ మిత్తల్, ఎన్టీపీసీ, టీసీఎస్, గూగుల్ సహా ఇతర ఐటీ కంపెనీలకు భూ కేటాయింపులు వేగంగా పూర్తిచేశారు. ప్రోత్సాహకాలు, రాయితీలు ప్రకటించడంతో పాటు, జీఎస్టీపైనా రాయితీని అందిస్తున్నారన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లలో రాష్ట్రం ముందంజలో ఉంది.

పరిశ్రమలకు అవసరమైన విద్యుత్ కోసం సోలార్, విండ్, పంప్డ్‌స్టోరేజ్, గ్రీన్ ఎనర్జీలో టాటా, నవయుగ వంటి పెద్ద కంపెనీలు ఇప్పటికే 3.50 లక్షల కోట్ల రూపా యల పెట్టుబడులు పెట్టాయి. పెట్టుబడుల భాగస్వామ్య సదస్సులో ఒప్పందాలు కుదుర్చుకునే పరిశ్రమలు గ్రౌండ్ అయ్యేలోగా పోలవరం ప్రాజెక్టుని పూర్తిచేసి నీటిని అందించనున్నారు. అదే విధంగా రాష్ట్రంలో ప్రస్తుతం విశాఖ, గంగవరం, కృష్ణపట్నం, కాకినాడ మేజర్ పోర్టులు ఉన్నాయి. నూతన పెట్టుబడులతో పరిశ్రమలు స్టార్ట్ అయ్యేసరికి మూలపట్నం, రామాయపట్నం, మచిలీపట్నం, కాకినాడ డీప్ వాటర్ యాంక రేజ్ పోర్టులు అందుబాటులోకి తెచ్చేలా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రహదారుల నిర్మాణం సైతం శరవేగంగా జరుగుతున్నాయి.ఇవన్ని ప్రజలకు వివరించాలన్నారు.

# తుఫాన్‌తో రూ. 6384 కోట్లు నష్టం

>> పంటలు నీట మునిగిపోయి కోలుకోలేని దెబ్బతీసిందన్నారు. 1.61 లక్షల ఎకరాల్లో వరి, పత్తి, మినుము, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నట్లు చెప్పారు. అలాగే 6,250 హెక్టార్లలో ఉద్యానవన పంటలు , 17.72 హెక్టార్లలో మల్బరీ తోటలకూ నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈ తుపాన్ కారణంగా మత్స్యకారులు కూడా బాగా దెబ్బతిన్నారన్నారు. 3063 హెక్టార్లలో చేపల చెరువులు ధ్వంసమయ్యాయని వివరించారు. తుపాను కారణంగా 4,566 ఇళ్లు దెబ్బతిన్నాయని, 1853 పాఠశాలలకు కూడా నష్టం వాటిల్లిందని వెల్లడించారు. ఆర్ అండ్ బీ శాఖకు సంబంధించి 4,794 కిలోమీటర్ల రోడ్లు, 311 వంతెనలు, కల్వర్టు దెబ్బతిన్నయన్నారు. జలవనరుల శాఖకు సంబంధించి 3437 మైనర్ ఇరిగేషన్ పనులు, 2417 మేజర్ మరియు మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులకు నష్టం వాటిల్లిందన్నారు. ఈ వర్షాల వల్ల 58 అర్బన్ లోకల్ బాడీస్‌కు కూడా నష్టం వాటిల్లిందని చెప్పారు. ఈ విపత్తు కలిగించిన విధ్వంసం నుంచి బాధితులు కోలుకోవడానికి కేంద్ర ఉదారంగా వ్యవహరించాలని కోరారు. తుపానుకు సర్వం కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న బాధితులు మళ్లీ కోలుకోవడానికి కేంద్రం అందించే సహాయం, సహకారం ఎంతో కీలకమని అన్నారు.

**680 డ్రోన్లు ఉపయోగించాం..**

రాష్ట్ర ప్రభుత్వం తుపాను ఎదుర్కోవడానికి ఎంతో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించడం వల్ల పెద్దగా ప్రాణ నష్టం జరగకుండా నివారించగలిగామని అధికారులు వివరించారు. సహాయక కార్యక్రమాలు కూడా యుద్ధప్రాతిపదికన చేపట్టామని తెలిపారు. బుడమేరు వరదల అనుభవంతో ఈ సారి వరద సహాయక చర్యల కోసం 680 డ్రోన్లు ఉపయోగించామని చెప్పారు. అక్టోబరు 2729 వ తేదీల మధ్య 82.3 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందని ఇది సాధారణ వర్షపాతం కంటే 9 రెట్లు ఎక్కువన్నారు. 443 మండలాల్లో ఈ తుపాన్ ప్రభావం చూపించిందని, ఈ విపత్తు కారణంగా 3 మృతి చెందారని, 9,960 ఇళ్లు నీట మునిగాయని, 1,11,402 మంది నిరాశ్రయులయ్యారని తెలిపారు. తుపాను సహాయక చర్యల్లో 12 ఎన్డీఆర్ ఎఫ్, 13 ఎస్డీఆర్ ఎఫ్ బృందాలను, 1,702 వాహనాలను, 110 మంది ఈతగాళ్లను వినియోగించామని వెల్లడించారు. 22 జిల్లాల్లో 2,471 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి1,92,441 మందికి పునరావాసం కల్పించామన్నారు.

# లక్ష కోట్ల పెట్టుబడులు

>> పార్టనర్‌షిప్ సమ్మిట్‌కు ఉపరాష్ట్రపతి వస్తున్నారని.. పుట్టపర్తిని ఆధ్యాత్మిక కేంద్రంగా చేయాలని సూచించారు. ఈ సమ్మిట్‌కు ప్రెసిడెంట్, ప్రధాని, వైస్ ప్రెసిడెంట్, గవర్నర్లు, ముఖ్యమంత్రులు, చాలామంది వస్తున్నారని చెప్పారు. కూటమి ఎమ్మెల్యేలు ఎవరైనా తప్పు చేస్తుంటే.. ఇన్‌చార్జి మంత్రులు జోక్యం చేసుకుని సరిచేయాలని దిశానిర్దేశం చేశారు క్వాంటమ్ కంప్యూటింగ్ పాలసీ 2025-30, ఆంధ్రప్రదేశ్ నైబర్ హుడ్ వర్క్ స్పేస్ పాలసీ 2025- 30కి, డ్రోన్ సిటికి భూ కేటాయింపు విధానాలకు రాష్ట్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. విశాఖలో ఈనెల 14, 15 తేదీల్లో జరిగే పెట్టుబడులు భాగస్వామ్య సదస్సు విజయవంతానికి చర్చ చేపట్టింది. వివిధ సంస్థలకు భూకేటాయింపులు, అభివృద్ధి పనులకు పాలనాపర అనుమతులు మంజూరు వంటి వాటిపై క్యాబినేట్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

ఐటీ శాఖ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖలకు సంబంధించి 10కి పైగా అంశాలను క్యాబినెట్ ఆమోదించింది.విశాఖ, తిరుపతి, కుప్పం, కర్నూలు తదితర ప్రాంతాల్లో ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూని కేషన్ పరిశ్రమల ఏర్పాటుకు భూములు కేటాయిస్తూ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. 12వ పెట్టుబడులు ప్రోత్సాహక మండలి సమావేశంలో ఆమోదం తెలిపిన దాదాపు రూ.లక్ష కోట్లకు పైగా పెట్టుబడులను ఆమోదించింది. ఎపిఎడిసిఎల్‌కు హడ్కో రుణాల చెల్లింపు విషయంలో ప్రభుత్వ గ్యారెంటీ ఇచ్చే అంశానికి మంత్రివర్గం అంగీకారం తెలిపింది.

సత్ప్రవర్తన కలిగిన ముగ్గురు జీవిత ఖైదీలను విడుదలచేసే అంశంపై క్యాబినెట్ చర్చించింది.విశాఖలో ఈ నెల 14, 15వ తేదీల్లో నిర్వహించే పెట్టుబడుల భాగస్వామ్య సదస్సుకు సంబంధించి ఒప్పందాల్లో ప్రభుత్వం తరఫున సంతకాలు చేసే అధికారాలు బాధ్యత సర్దుబాటు అంశానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యవస్థ ఏర్పాటు సహా వివిధ సంస్థల ఏర్పాటు కోసం భూ కేటాయింపులకు సంబంధించి సిఆర్‌డిఎ ఆథారిటీ నిర్ణయాలను ఆమోదించింది. సిఆర్‌డిఎ సహా పట్టణాభివృద్ధి, మున్సిపల్ శాఖల్లో వివిధ పనులకు పరిపాలన అనుమతులు మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకోనుంది. రాజధాని అమరావతిలో మౌలిక సదుపాయాల కల్పనకు ఎపిపిఎఫ్‌సిఎల్ నుంచి రూ.1500 కోట్ల రుణం సిఆర్‌డిఎ పొందేందుకు మంత్రివర్గం అనుమతి ఇచ్చినట్లు సమాచారం. వివిధ పరిశ్రమల ఏర్పాటులో భూ కేటాయింపునకు రాయితీలు కల్పించే అంశంపై చర్చించి మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. రెవెన్యూ శాఖలో ఆదనపు కమిషనర్, సంయుక్త కమిషనర్, డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ స్థాయిలో 19 కొత్త పోస్టుల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వివిధ సంస్థలకు కేటాయించిన భూమి లీజు గడువును పెంచే అంశంపై చర్చించింది అసైన్డ్ భూముల చట్టానికి ప్రతిపాదించిన పలు సవరణలకు చర్చించింది,కీలకనిర్ణయం తీసుకుంది.

**రాష్ట్ర మంత్రులకు సిఎం చంద్రబాబు అభినందనలు,కీలక సూచనలు**

క్యాబినెట్ సమావేశంలో మంత్రులను సిఎం చంద్రబాబు అభినందించారు. మొంథా తుఫాను సమయంలో క్షేత్ర స్థాయిలో బాగా పనిచేశారని మంత్రులను సిఎం ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఒక్కరూ క్షేత్ర స్థాయిలో ఉండి ప్రజలకు తక్షణ సాయం అందేలా చేశారన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అధికార యంత్రాంగం పూర్తి సమన్వయంతో పనిచేయడం వల్లనే తుఫాను సహాయక చర్యలు వేగంగా అందాయని తెలిపారు. ఆర్టీజీ సెంటర్ నుంచి నిరంతర పర్యవేక్షణ, టెక్నాలజీ సహాయంతో ప్రాణ, ఆస్థి నష్టాన్ని చాలా వరకు తగ్గించగలిగామని అన్నారు. మంత్రులు, అధికారులు, యంత్రాంగం టీం స్పిరిట్‌తో పనిచేస్తే ఇటువంటి మంచి ఫలితాలే వస్తాయని అభినందనలు తెలిపారు. అంతా ఎలా కష్టపడి పనిచేశారో స్వయంగా చూశానంటూ మంత్రులకు సిఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు.ఇక తాము ఇన్‌చార్జీలుగా ఉన్న జిల్లాపై మంత్రులు దృష్టిపెట్టాలని సిఎం చంద్రబాబు నాయుడు సూచించారు.

## వారం - వర్జ్యం

11-11-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
సప్తమి రా.11.14
పుష్యమి సా.6.24, విశాఖ కార్తె
వర్జ్యం : ఉ.7.21-8.58
దు.ఉ.8.27-9.13
2) రా.10.09 - 10.55
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** పోటీ ప్రపంచంలో ముక్కు సూటితనం కన్నా లౌక్యం అవసరమని ఋజువు చేస్తాయి. పెట్టుబడుల విషయంలో తొందరపాటు వద్దు.

**వృషభం:** ఆత్మ సాక్షికి విరుద్ధంగా ఏపని చేయరు. ఆహార నియమాలు పాటించండి. ఆరోగ్య, కుటుంబ సమస్యల నుండి బయటపడతారు.

**మిథునం:** నిలిపివేసినటువంటి విద్యా కళా సంబంధమైన వాటిని పునఃప్రారంభిస్తారు. విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం :** సున్నితమైన మనస్తత్వం ఇబ్బందికి గురి చేస్తుంది. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. వాహనాలు కొనుగోలు చేస్తారు.

**సింహం:** కుటుంబ సభ్యుల సహాయంతో నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**కన్య:** ఆరోగ్య, వాహనాల విషయాలలో మెలకువ పాటించండి. వివాదాలకు దూరంగా వుండండి. నూతన వ్యవహారాలు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు.

**తుల :** కొన్ని అవకాశాలు అనుకోకుండా లభిస్తాయి. వీటిని చేజార్చుకోకండి. ఆస్తి విషయాలలో నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**వృశ్చికం:** పాతమిత్రులను కలుసుకొని ఆనందంగా గడుపుతారు. ఉద్యోగులలో ఇంక్రిమెంట్లు, పదోన్నతులు పొందుతారు.

**ధనుస్సు:** దూరపు బంధువుల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఒడిదుడుకులు కొంతవరకు తీరుతాయి.

**మకరం:** కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. ఉద్యోగయత్నాలు సాగిస్తారు. ఆకస్మిక బదిలీలు ఉంటాయి.వస్తువులు కొనుగోలు చేస్తారు.

**కుంభం:** శత్రువులు సైతం మిత్రులుగా మారి సహాయం అందిస్తారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.శ్రమ అధికం.

**మీనం :** సంతానపరంగా సంతృప్తిని కలిగి వుంటారు. బంధువుల కలయిక. నూతన భాగస్వామ్య వ్యాపారాలు ప్రారంభిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సూఫూర్తిమంత్రం.. వందేమాతరం

>> బర్ 7 వరకు ఏడాది పాటు జరుగుతాయి. మొత్తం నాలుగు దశలుగా ఈ ఉత్సవాలు నిర్వహించుకుంటున్నాం. మొదటి దశ నవంబర్ 7 నుంచి 14 వరకు ప్రారంభ వారోత్సవంగా జరుపుతున్నాం. రెండో దశ - 2026 జనవరి 19 నుంచి 26 వరకు... మూడో దశ - 2026 ఆగస్టు 7 నుంచి 15 వరకు... నాలుగో దశ - 2026 నవంబర్ 1 నుంచి 7 వరకు జరుపుకుందాం. 150 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా స్వాతంత్ర్య ఉద్యమంలో ఈ గేయం ఇచ్చిన స్ఫూర్తిని అనునిత్యం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది." అని ముఖ్యమంత్రి చెప్పారు.

**దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేలా ప్రధాని ఆలోచనలు..**

ప్రతి భారతీయుడు గర్వించేలా ప్రధాని పాలన చేస్తున్నారు. మేకిన్ ఇండియా కార్యక్రమాలు ఓవైపు, యోగా వంటి కార్యక్రమాలు మరోవైపు చేపట్టి భారత దేశ కీర్తిని ప్రపంచం మొత్తం చాటారు. విశిష్టమైన ఈ గేయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కార్యక్రమం ప్రకటించిన ప్రధానికి ధన్యవాదాలు. మన సంస్కృతీ సాంప్రదాయాలను, మన పోరాటాలను, చరిత్రను ప్రపంచానికి తెలుపుతున్నారు. ప్రపంచ స్థాయి ఉత్పత్తులను మనం తయారు చేసుకోవాలి. 11వ స్థానంలో ఉన్న భారత దేశం.. ప్రస్తుతం నాలుగో అతిపెద్ద వ్యవస్థగా మారింది. మరికొన్ని రోజుల్లో 3వ వ్యవస్థగా మారుతుంది. 2047 నాటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మారుస్తాం. దేశం నాకేమి ఇచ్చిందని కాదు.. దేశానికి నేనేం చేశానని ఆలోచిస్తే సమస్యలు పరిష్కారమవుతాయి. ప్రతి ఒక్క పౌరుడూ బాధ్యతగా ఉండాలి." అని సీఎం అన్నారు.

# కల్తీనెయ్యిలో కీలకం గత టిటిడి బోర్డు పెద్దలే!

>> వివరాలను సమర్పించాలని సిట్ ఆదేశించింది.

మరీ న్యాయమూర్తి ఆదేశాలతో తదుపరి సిట్ చర్యలకు సిద్ధమవుతోంది. కల్తీనెయ్యి సరఫరా చేసిన బాగోతంలో రానున్న రోజుల్లో కీలకంగా వ్యవహరించిన కొందరు సూత్రధారులతోబాటు టిటిడి అధికారుల పాత్రను తేల్చేయనుంది. గతంలోనే టిటిడికి తిరుమల లడ్డూలకు అవసరమైన నెయ్యి సరఫరాకు టెండర్లు పిలవడం, టెండర్లలో పాల్గొన్న డెయిరీ సంస్థల యాజమాన్యం టిటిడి నిబంధనలు ఉల్లంఘించి నాణ్యతలేని నెయ్యిసరఫరాచేయడం వెనుక కీలక వ్యక్తులు పట్టుకోవడం సిట్‌కు సాహసంతో కూడిన విషయం. గత టిటిడి బోర్డు పెద్దలు,మాజీ అధికారుల అరెస్ట్ తప్పదనేది తెలుస్తోంది. ఈ వారంలో సిట్ దర్యాప్తు, ఎవరిని పిలిచి అరెస్ట్ చేయనుందనేది టిటిడిలో హాట్‌టాఫిక్‌గా మారింది. కల్తీనెయ్యి సరఫరాచేసిన పాపంలో అసలు సూత్రధారులైన గత టిటిడి పెద్దల అవినీతిగుట్టు రట్టయ్యే అవకాశం కూడా ఉండటంతో సిబిఐ సిట్ అధికారులు అన్ని కోణాల్లో కార్యాచరణ సిద్ధంచేసుకొంటున్నారు.

# అందెశ్రీ కన్నుమూత

>> గూడలోని తన నివాసంలో ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయారు. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అందెశ్రీ కలం నుంచి జాలువారిన జయ జయహే తెలంగాణ గీతాన్ని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర అధికారిక గీతంగా గుర్తించిన విషయం తెలిసిందే. తన పాటలు, రచనలతో ఆయన తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఉద్యమ సమయంలో ఆయన గీతాలు ప్రజల్లో స్ఫూర్తిని రగిలించాయి. 1961, జూలై 18న ఉమ్మడి వరంగల్ జిల్లా మద్దూరు మండలం రేబర్తిలో (ప్రస్తుతం సిద్దిపేట జిల్లా) అందెశ్రీ జన్మించారు. ఆయన అసలు పేరు అందె ఎల్లన్న. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేశారు. పాఠశాల చదువు లేకుండానే కవిగా రాణించారు. 'మాయమై పోతున్నడమ్మ మనిషన్నవాడు' అనే పాటతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆశుకవిత్వం చెప్పడంలో దిట్ట అయిన అందెశ్రీ.. ప్రజాకవి, ప్రకృతి కవిగా ప్రసిద్ధి చెందారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. తన పాటలతో ప్రజలను ఉత్తేజితులను చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణతోపాటు ఎన్నో పాటలు రాశారు. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్నారు. 2006లో గంగ సినిమాకు నంది పురస్కారం అందుకున్నారు. 2014లో అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్, 2015లో దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం, 2022లో జానకమ్మ జాతీయ పురస్కారం, 2024లో దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కరం, లోక్‌నాయక్ పురస్కారం అందుకున్నారు.ఇటీవల రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆయనకు రూ.కోటి పురస్కారం,ఇంటి స్థలం, తామ్రపత్రం అందజేసింది. మాయమైపోతున్న మనిషి తనాన్ని తట్టిలేపినవాడు.. ఒక అనాథగా పెరిగి.. పశువులను కాసి.. అక్షర జ్ఞానం లేకపోయినా.. తనకు ఎదురైన సమస్యలనే అక్షరంగా మార్చి.. తన కవితలతో, రచనలతో ఎంతో మందిని ప్రభావితం చేసిన వ్యక్తి అందెశ్రీ.. ఆయన మరణం అందరిని కలచివేసింది. 'అందె శ్రీ మరణం మన సాంస్కృతిక, మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటు. ఆయన ఆలోచనలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తాయి. ఒక గొప్ప కవి, మేధావి అయిన ఆయన, ప్రజల పోరాటాలకు , ఆకాంక్షలకు , అకుంఠిత స్ఫూర్తికి గొంతుకగా నిలిచారు. ఆయన పదాలకు హృదయాలను కదిలించే శక్తి, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను ఏకం చేసే శక్తి, ప్రజల సాంఘిక హృదయస్పందనకు రూపం ఇచ్చే శక్తి ఉన్నాయి. ఆయన సామాజిక స్పృహను, సాహితీ సౌందర్యంతో మిళితం చేసిన విధానం అద్వితీయం. వారి కుటుంబసభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. ఓం శాంతి అంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలుగులో ట్వీట్ చేశారు. అందెశ్రీ ఆకస్మిక మరణం పట్ల సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయజయహే తెలంగాణ రాసిన సమయంలో అందెశ్రీతో జరిపిన సంభాషణలను గుర్తుచేసుకున్నారు. తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలిందని చెప్పారు. స్వరాష్ట్ర సాధనలో అందెశ్రీ చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాగా, అందెశ్రీ అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

మంగళవారం ఘట్కేసర్ ఎన్ఎఫ్‌సి నగరంలో అందేశ్రీ అంత్యక్రియలు జరుగనున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలుగు సాహితీ లోకానికి అందెశ్రీ అందించిన సేవలు చిరస్మరణీయమని వారు కొనియాడారు. అందెశ్రీ ఆకస్మిక మృతిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణకు రాష్ట్ర గీతాన్ని అందించిన డాక్టర్ అందెశ్రీ మరణ వార్త దిగ్భ్రాంతిని కలిగించిందని తెలిపారు. తెలుగు సాహితీ లోకానికి ఇది తీరని లోటని చెప్పుకొచ్చారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. వారికుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని సీఎం చంద్రబాబు తెలిపారు.

# ప్రతి ధాన్యం గింజ కొంటాం: మంత్రి నాదెండ్ల

>> సూచించారు. డ్రైయర్ల సౌకర్యాలు ఉన్న రైస్ మిల్లులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి గోడౌన్ వద్ద నిరంతర నిఘా ఉండేలా తి। కెమెరాలు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. జిల్లాల వారీగా రైస్ మిల్లర్లు 1:2 బ్యాంక్ గ్యారంటీలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఇందుకు సుమారు 35 బ్యాంకులు సేవలు అందిస్తున్నాయని తెలిపారు. సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సివిల్ సప్లైస్ మేనేజింగ్ డైరెక్టర్ ఢిల్లీ రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లై సెక్రటరీ సౌరభ్ గౌర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, సెక్రటరీ సూరిబాబు, నాయకులు సత్యనారాయణరాజు, వీరయ్య, లలిత శ్రీనివాస్, పట్టాభి శ్రీనివాస్, సివిల్ సప్లై అధికారులు ఉన్నారు.

# చలికి వణుకుతున్న తెలంగాణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,నవంబర్10:** తెలంగాణ రాష్ట్రంలో శీతల గాలులు వీస్తున్నాయని, వాటి ప్రభావంతో చలి తీవ్రత పెరిగిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఉత్తర తెలంగాణ జిల్లాలపై చలి ప్రభావం అధికంగా ఉందని వాతావరణ శాఖ అధికారి ధర్మరాజు తెలిపారు. సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు తెలిపారు. నాలుగైదు రోజుల్లో చలి తీవ్రత మరింత పెరుగుతుందన్నారు. సోమవారం ఆదిలాబాద్‌లో కనిష్ఠ ఉష్ణోగ్రత 12.5 డిగ్రీలుగా నమోదైందని, రానున్న నాలుగు రోజుల్లో మరింతగా తగ్గుతాయని స్పష్టం చేశారు. ఆదిలాబాద్‌తో పాటు నిజామాబాద్,మెదక్ జిల్లాల్లో చలి తీవ్రత అధికంగా ఉంటుందని, పొగ మంచు, శీతల గాలుల కారణంగా రాత్రి పూట చలి ఎక్కువగా ఉంటుందన్నారు. బీవ్నిజి

# ముందు అవగాహన.. ఆ తర్వాతే చలానా



ఆర్టీజీఎస్‌పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**ట్రాఫిక్ నిబంధనల అమల్లో సరికొత్త మోడల్ అమలు**
**రోడ్డు ప్రమాదాలు, తొక్కిసలాటలు, అగ్నిప్రమాదాల నివారణపై ఫోకస్ పెట్టండి**
**ఆర్టీజీఎస్‌పై సమీక్షలో సిఎం చంద్రబాబు ఆదేశాలు**

**విజయవాడ నవంబర్ 10, ప్రభాతవార్తప్రతినిధి:** రోడ్డు ప్రమాదాల నివారణపై పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. నిబంధనల ఉల్లంఘనలపై అవగాహన కల్పించిన తర్వాతే చలానా విధించే అంశాన్ని పరిశీలించాలని స్పష్టం చేశారు. సచివాలయంలో సోమవారం ఆర్టీజీఎస్‌పై ముఖ్యమంత్రి సమీక్షి ంచారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వారికి దాని ఆవశ్యకతను వివరించాలని సూచించారు. భారీ ఎత్తున చలానాలు వేయాలన్న అధికారుల ప్రతిపాదనలను సీఎం సున్నితంగా తిరస్కరించారు. చలానాలు వేసి ప్రజలను భయ భ్రాంతులకు గురి చేయడం సరికాదన్నారు. ఈ క్రమంలో హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. ముందుగా హెల్మెట్లు, సీట్ బెల్ట్ లేకుండా వాహనాలు నడిపే వారికి అవగాహన కల్పించడంతోపాటు... వారు నిబంధనలను ఉల్లంఘిస్తున్నారనే విషయాన్ని వారి ఫోన్లకు మెసేజీలు పంపాలని సూచించారు. ఆ తర్వాత కూడా వారి నిబంధనలు ఉల్లంఘిస్తుంటే అప్పుడు చలానాలు వేయాలని స్పష్టం చేశారు. దీని వల్ల నిబంధనలు ఉల్లంఘించిన వారికి తాను తప్పు చేసినందు వల్లే చలానాలు వచ్చాయనే భావన కలుగుతుందని చెప్పారు. ఇందులో కేరళ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఇటీవల కాలంలో జరిగిన వరుస రోడ్డు ప్రమాదాలు, తొక్కిసలాట, అగ్ని ప్రమాదాలు వంటి అంశాలను సీఎం ప్రస్తావించారు. ఇలాంటివి జరగ్గకుండా ఉండేలా పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి... నిర్మాణత్మక ప్రణాళికను తయారు చేయాలని నిర్దేశించారు. దీనికి సంబంధించి ఎస్‌ఓపీలను సిద్ధం చేసి వారం రోజుల్లోగా అందివ్వాలని సీఎం అధికారులను ఆదేశించారు. జన సమూహాల్లో తొక్కిసలాటలు జరగకుండా క్రౌడ్ మేనేజ్మెంట్‌ను పటిష్టంగా అమలు చేయాలన్నారు. సీసీ కెమెరాల ద్వారా రోడ్డు ప్రమాదాలను ఏ మేరకు నియం త్రించగలమనే అంశాన్ని కూడా విశ్లేషించాలని చెప్పారు. రాష్ట్రంలో గుంతలు లేని రహదారులు, డ్రైనేజీలు, నీటి నిర్వహణ, ఉద్యోగ, ఉపాధి కల్పన, పంటలకు మద్దతు ధర... ఇవే తన ప్రాధాన్యతలని స్పష్టంగా చెప్పారు. అధికారులు ఈ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రాధాన్యతలకు అనుగుణంగా పని చేయాలని సూచించారు. ఇప్పటికీ రోడ్లు సరిగా లేవనే ఫీడ్ బ్యాక్ వస్తుందని అలా జరగకుండా చూసుకోవాలని చెప్పారు. గత పాలనలో రహదారుల నిర్వహణ కూడా పట్టించు కోలేదని... ఆ నిధులను వేరే కార్యక్రమాలకు మళ్లించారన్నారు. అందువల్లే రహదారులు దారుణంగా ఉన్నాయన్నారు. కారణలేమైనా.. రోడ్లపై గుంతల్లేకుండా చూడాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వం ఉందన్నారు. తక్షణం ఈ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇదే విధంగా డ్రైనేజీల నిర్వహణ కూడా సరిగ్గా చేపట్టాలన్నారు. నిర్వహణ సరిగా లేకపోవడం కారణంగా నీళ్లు నిలిచిపోయే పరిస్థితి రాకూడదని సీఎం స్పష్టం చేశారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా జాబ్ మేళాలు నిర్వ హించాలన్నారు. వాటి గురించి నిరుద్యోగ యువతకు తెలిసేలా విస్తృతంగా ప్రచారం చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇక రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని, రైతులకు సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు.

## వ్యక్తిగత హాజరు మినహాయింపు ఇవ్వాలన్న జగన్ అభ్యర్థనపై కౌంటరు దాఖలు చేయండి

### సిబిఐకి హైకోర్టు ఆదేశాలు

**విజయవాడ,నవంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యక్తిగత హాజరు మినహాయింపు ఇవ్వాలన్న వైఎస్ జగన్ అభ్యర్థనపై కౌంటరు దాఖలు చేయాలని సీబీఐని హైదరాబాద్ సీబీఐ కోర్టు ఆదేశించింది. గత నెలలో యూరప్ పర్యటనకు వెళ్లేందుకు జగన్‌కు సీబీఐ కోర్టు అనుమతి ఇచ్చింది. అయితే యూరప్ నుంచి వచ్చిన తర్వాత ఈనెల 14 వరకూ వ్యక్తిగతంగా వచ్చి పర్యటన వివరాలు తెలపాలని జగన్‌కు సీబీఐ కోర్టు షరతు విధించింది. యూరప్ వెళ్లి వచ్చిన జగన్ వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ సీబీఐ కోర్టులో పిటిషన్ వేశారు. తాను కోర్టుకు వస్తే భద్రత కోసం ప్రభుత్వం ఏర్పాట్లు చేయాల్సి వస్తుందని తెలిపారు. అందుకే హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని లేదా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరుకు అనుమతివ్వాలని కోరారు. జగన్ అభ్యర్థనపై స్పందించాలని సీబీఐని ఆదేశిస్తూ న్యాయస్థానం విచారణను రేపటికి వాయిదా వేసింది. యూరప్ పర్యటనకు వెళ్లి వచ్చాక కోర్టులో హాజరుకావాలన్న ఉత్తర్వును ఉపసంహరించుకోవాలని కోరుతూ అక్రమాస్తుల కేసులో ప్రధాన నిందితుడైన వైఎస్ జగన్ గత గురువారం హైదరాబాద్ సీబీఐ కోర్టులో మెమో దాఖలు చేశారు. అక్టోబరు 1 నుంచి 30లోగా 15 రోజులపాటు జగన్ యూరప్ పర్యటన నిమిత్తం సీబీఐ కోర్టు అనుమతి ఇస్తూ వెళ్లే ముందు పర్యటన వివరాలు, ఫోన్ నంబరు, ఈమెయిల్ వివరాలు సమర్పించాలన్నారు.

# తిరుమల సమాచారం

## కొండపై ఉన్న సిసికెమెరాలు ఐసిసిసితో అనుసంధానం

- క్యూలైన్ల నిర్వహణ మరింత పటిష్టం - అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,నవంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ హిందూ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి రోజూ లక్షమందివరకు భక్తులు వస్తుండటంతో భద్రతను మరింత కట్టుదిట్టంచేసే స్థాయిలో టిటిడి అధికారులు కఠిన చర్యలకు ఉపక్రమించారు. ఇందులో భాగంగా దర్శన క్యూలైన్లను పటిష్టంగా నిర్వహించడంతోబాటు వైకుంఠం క్యూకాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు, లోపల, బయట క్యూలైన్లలోని సిసికెమెరాలను ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధికారులను ఆదేశించారు. ఈ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను మరింతగా బలోపేతం చేసేందుకు అధునాతన సాంకేతిక అభివృద్ధిచేసేందుకు చర్యలుతీసుకోవడంపై అధికారులతో ఆయన చర్చించారు. భక్తుల కదలికలపై ,భక్తుల గణాంకాలను ఎప్పటికప్పుడు విశ్లేషించి నిర్ణయాలు తీసుకుని సదుపాయాలు కల్పించేలా చూడాలన్నారు. సోమవారం తిరుమలలోని వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లో ఉన్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, వింగ్ విఎస్ఒ ఎన్టీవిరామ్‌కుమార్, విఎస్ఒ అల్లంసురేంద్ర, ఐటి జిఎం ఫణికుమార్‌నాయుడు, డిప్యూటీ ఇఒ లోకనాథం, డిజిఎం ఐటి వెంకటేశ్వర్‌నాయుడు, కార్య ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు జయప్రసాద్, రవి తదితరులతో అదనపు ఇఒ వెంకయ్యచౌదరి సమీక్షించారు. విజిలెన్స్, వైకుంఠం, ఆలయ సిబ్బంది క్యూలైన్లలో భక్తుల సౌకర్యాలు, రద్దీ తదితరవాటిని నిరంతరం పర్యవేక్షించడం సులభమవుతుందన్నారు.

## స్వామివారి ఆశీస్సులందుకున్నా : జస్టిస్ రజని



**తిరుమల,నవంబర్ 10ప్రభాత వార్తప్రతినిధి:** కార్తీక మాసంలో సోమవారం రోజు శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం మన స్సు ఆనందంగా ఉందని రాష్ట్ర ఉప లోకాయుక్త జస్టిస్ పి.రజని తెలిపారు. విఐపి బ్రేక్‌లో ఆమె కుటుంబంతో కలసి ఆలయం లోనికి చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు.



## అలిపిరి మెట్లమార్గంలో కార్మికుల మాంసాహార భోజనం

**తిరుమల,నవంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రతను కాపాడి భక్తుల మనోభావాలు పరిరక్షించాల్సిన కార్మికులు నిబంధనలు ఉల్లంఘించి ఆదివారం రోజు మాంసాహార భోజనాన్ని ఏకంగా అలిపిరి మెట్లమార్గంలో తినడంతో భక్తులు ఆందోళన వ్యక్తం చేశారు. పవిత్రతకూ తూట్లుపొడిచిన ఈ ఘటన కలకలంరేపింది. అలిపిరి మెట్లమార్గంలో కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులు మాంసాహార భోజనం తింటుండగా కొందరు భక్తులు సెల్‌ఫోన్‌లలో వీడియోలు తీశారు. ఈ వీడియోలను టిటిడి వెబ్‌సైట్‌లో, వాట్సాప్‌కు పంపడంతో టిటిడి అధికారులు వెంటనే స్పందించారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు సరసమ్మ, రామస్వామిలుగా గుర్తించారు. వెంటనే వారిపై చర్యలు తీసుకుని విధుల్లోంచి తప్పించారు. దీనిపై తిరుమల 2టౌన్ పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. దీనిపై టిటిడి అధికారులు కూడా అధికారికంగా ప్రకటన వెలువడించారు. జరిగిన తప్పిదంపై వెంటనే వారిని తొలగించామని తెలిపింది.

## ప్రముఖకవి అందెశ్రీ మృతి పట్ల ఎపి సిఎం,డిప్యూటీ సిఎం, మంత్రులు నారా లోకేష్, కందుల దుర్గేష్, కొలుసు పార్థసారధి సంతాపాలు

**విజయవాడ,నవంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** కవి, రచయిత అందెశ్రీ కన్నుమూయడంపై పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. అందెశ్రీ మృతిపై సోషల్ మీడియా వేదికగా సంతాపం ప్రకటించారు .'ప్రముఖ కవి, రచయిత, తెలంగాణకు రాష్ట్ర గీతాన్ని అందించిన డాక్టర్ అందెశ్రీ మరణ వార్త దిగ్భ్రాంతిని కలిగించిందని ఏపీ సిఎం చంద్రబాబునాయుడు ట్వీట్ చేసారు. తెలుగు సాహితీ లోకానికి ఇది తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ...అందెశ్రీ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నాను. అంటూ సిఎం చంద్రబాబు ఎక్స్ సామాజిక మాధ్యమంలో పోస్టు చేశారు. 'ప్రముఖ తెలుగు సాహితీవేత్త, గేయ రచయిత అందెశ్రీ మరణం భాధాకరం అని పేర్కొన్నారు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్...అందెశ్రీ ఆత్మకు శాంతి చేయాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. ఆయన చచనా ప్రస్థానం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. గొర్రెల కాపరిగా, భవన నిర్మాణ కూలీగా జీవితం మొదలుపెట్టి అక్షర యాత్ర చేశారు. తెలంగాణ జానపదాలపై, మాండలికంపై పట్టు కలిగిన రచయిత ఆయన....పలు సినీగీతాలు రచించారు. 'మాయమై పోతున్నా డమా మ్మ మనిషన్నవాడు...' గీతం వింటే సమాజాన్ని అందెశ్రీ ఎంతగా చదివారో అర్థమవుతుంది. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెంగాణ జననీ జయకేతనం' రచించి తెలంగాణ చరిత్రలో ఆయన చిరస్మరణీయంగా నిలిచారు. అందెశ్రీ మృతి పట్ల తీవ్ర సంతాపం తెలియచేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను అంటూ ఓ ప్రకటన విడుదల చేశారు పవన్‌కళ్యాణ్. ఒక 'ప్రముఖ కవి, రచయిత, తెలంగాణకు రాష్ట్ర గీతాన్ని అందించిన డాక్టర్ అందెశ్రీ మరణవార్త దిగ్భ్రాంతిని కలిగించింది. తెలుగు సాహితీ లోకానికి ఇది తీరని లోటు...ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ... అందెశ్రీ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నాను' అంటూ ట్విట్టర్‌లోఏపీ మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. ఉత్తమోత్తమ సాహిత్య ద్రష్టగా అందెశ్రీని ఏపీ సాంస్కృతిక శాఖా మంత్రి కందుల దుర్గేష్ వ్యాఖ్యానించారు. పెద్దగా విద్యలేకున్నా సామాజిక అవగాహనతో ఆయన జాగృతన సాహిత్యం మరువలేనిదన్నారు. అందెశ్రీ తెలుగు భాషకు గుర్తింపు తెచ్చిన ప్రజా కవి అని మంత్రి కొలసు పార్థసారధి అన్నారు.

## తిరుమల, తిరుపతిలో భద్రత దళాలు నిఘా

**తిరుమల,నవంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** దేశరాజధాని ఢిల్లీనగరంలో సోమవారం సాయంత్రం ఎర్రకోటవద్ద భారీ బాంబులు పేలడంతో పుణ్యక్షేత్రాల్లో హై అలర్ట్ ప్రకటించింది. కేంద్ర హోంశాఖ ఆదేశాలతో రాష్ట్ర హోంశాఖ ఉన్నతాధికారులు తిరుపతి జిల్లా పోలీసులను అప్రమత్తం చేసింది. తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆగమేఘాలపై తిరుమల, తిరుపతితోబాటు శ్రీకాళహస్తి క్షేత్రాల్లో పోలీస్ అధికారులను, ఏఆర్ బలగాలను, ఆక్టోపస్ దళాలను రంగంలోకి దించారు. తిరుమల ఆలయం పరిసరాల్లో మరింతగా నిఘా పెంచారు. తిరుమలకు వచ్చే అలిపిరి టోల్‌గేట్‌లో, కొండపై జిఎన్‌సి టోల్‌గేట్‌లో ఆక్టోపస్ దళాలు పహరాకాస్తూ వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పటికే ఆధ్యాత్మిక నగరం, యాత్రాస్థలం తిరుపతినగరంలో గతంలో కొద్దిరోజులుగా నకిలీ మెయిల్స్ బాంబు బెదిరింపులు భయపెట్టాయి. వెంటనే పోలీసు అధికారులు, బాంబుడిస్పోజల్ టీమ్ పోలీసులు, పోలీసు జాగిలాలు అణువణువూ నిశితంగా తనిఖీలు చేశారు. ఎక్కడా ఎలాంటి బాంబులు లేవని తేలడంతో అంతా ఊపిరిపీల్చుకుంటున్నారు. తిరుమల తిరుపతి నగరం ప్రాముఖ్యతతో 24గంటలూ పోలీసు విభాగంఅప్రమత్తంగా వ్యవహరిస్తూ ఉంది. నగరం శివార్లలో, ప్రధాన వాణిజ్యసంస్థలు, హోటళ్ళు, లాడ్జీలు, స్టార్‌హోటళ్ళు, నగరానికి ప్రధాన ప్రవేశ కూడళ్ళు, నగరం అంతా అత్యాధునిక నిఘానేత్రాలు డేగకళ్ళతో పహరాకాస్తున్నాయి. ఈ నేపథ్యంలో సాంకేతిక పరిజ్ఞానం పోలీసులు మరింతగా వినియోగించుకుని ప్రజలకు భద్రత కల్పిస్తున్నారు. నగరంలో డ్రోన్ కెమెరాలతో కూడా పోలీసు యంత్రాంగం 24గంటలూ పహరాకాస్తోంది. ఇప్పుడు కేంద్రహోంశాఖ హెచ్చరికలతో మరింతగా అలర్ట్ అయ్యారు.



## పుట్టపర్తికి ప్రధాని రాక నేపథ్యంలో భారీ భద్రతా ఏర్పాట్లు

### శతజయంతి వేడుకల ఏర్పాట్లపై సిఎం చంద్రబాబు సమీక్ష



**విజయవాడ,నవంబర్ 10. ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీసత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 19న పుట్టపర్తికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, 22వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రానున్న నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రాష్ట్రపతి సహా వివిధ ప్రముఖులు హాజరుకానున్న దృష్ట్యా ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సత్యసాయిబాబా జయంతి వేడుకల నిర్వహణపై సచివాలయంలో మంత్రులు, సీఎస్ విజయానంద్, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. పుట్టపర్తికి ప్రముఖులు రానున్న నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని, పట్టణాన్ని సుందరంగా అలంకరించాలని సీఎం సూచించారు. ఏర్పాట్ల పర్యవేక్షి ంచేందుకు మంత్రుల కమిటీ పుట్టపర్తిలో పర్యటించాలని ఆదేశించారు. శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు. సత్యసాయిబాబా మహాసమాధి దర్శన నిమిత్తం పుట్టపర్తి నిలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. వచ్చే వాహనాలకు పార్కింగ్‌తో పాటు పట్టణంలో రాకపోకల ఇబ్బంది లేకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు. బాబా మహాసమాధి దర్శనానికి ఎంత మంది భక్తులు రావచ్చనేదానిపై అంచనా వేసి అందుకు తగ్గట్లుగానే ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తుల కోసం అవసరమైన మేరకు ఆర్టీసీ బస్సులను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ముందుస్తు జాగ్రత్తగా మెడికల్ క్యాంపులు సైతం ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించారు. పుట్టపర్తిలోని వేర్వేరు ప్రాంతాల్లో 10 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్టు అధికారులు సీఎంకు తెలియజేశారు. పారిశుద్ధం విషయంలో ఎలాంటి నిరక్ష ్యం ఉండకూడదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పుట్టపర్తికి వచ్చే భక్తులకు చిన్నపాటి ఇబ్బందులూ తలెత్తకుండా చర్యలు చేపట్టినట్లు అధికారులు సీఎంకు వివరించారు. పారిశుద్ధం నిర్వహణకు 250 మంది సిబ్బంది, వచ్చే భక్తులకు తాగునీరు, ఆహారం, మరుగుదొడ్లు వంటి సదుపాయాలను కల్పిస్తున్నట్లు అధికారులు సీఎంకు తెలిపారు.

## నిందితుడి పట్ల ఉదాసీనత ఎందుకు చూపారు?

- ఎఫ్ఐఆర్ తరువాత అరెస్ట్ చేయలేదెందుకు?
- పోలీసు అధికారులను విచారణ చేసిన సిఐడి



**తిరుపతి,నవంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పరకామణిలో 2023 ఏప్రిల్‌నెలలో అమెరికన్ డాలర్లు చోరీ కేసుపై ఎఫ్ఐఆర్ చేసినా నిందితుడైన సివి రవికుమార్‌ను ఎందుకు అరెస్ట్ చేయలేక పోయారని, ఈ కేసులో నిందితుడిపట్ల ఉదాసీనత చూపాల్సిన అవసరం ఏ ముందని సిఐడి అధికారులు పూర్వ తిరుమలలో పనిచేసిన ప్రస్తుత విఆర్‌లో ఉన్న సిఐ జగన్మోహన్‌రెడ్డిని, ఎస్ఐ లక్ష్మీరెడ్డిని ప్రశ్నించినట్లు సమాచారం. ఈ కేసులో మీపై ఎవరైనా ఒత్తిడి చేశారా, టిటిడి అధికారులు ,అప్పటి బోర్డు కలుగజేసుకుందా అనే ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టినట్లు తెలిసింది. చట్టపరంగా మీకున్న అధికారాలను ఎందుకు ఉపయోగించుకోలేకపోయారని అడిగిన దానికి సమాధానం తీసుకున్నట్లు, ఈ వ్యవహారం మొత్తం పరకామణి కేసు దర్యాప్తు చేపట్టిన సిఐడి బృందం వీడియో రికార్డు చేసినట్లు తెలుస్తోంది. 2023 ఏప్రిల్‌లో పరకామణిలో గుమస్తాగా ఉన్న సివి రవికుమార్ ఏకంగా 920 విదేశీ డాలర్లు, 11నోట్లు చోరీ చేసిన తరువాత అప్పటి ఏవిఎస్ఒ సతీశ్‌కుమార్ ఫిర్యాదుపై ఎలా స్పందించారని వివరాలు సేకరించారు. తదనంతరం ఆధారాలు సేకరించి ఎఫ్ఐఆర్ చేసిన తరువాత చట్టప్రకారం నిందితుడ్ని ఎందుకు అరెస్ట్ చేయలేదనేది కీలకంగా వివరాలు రాబట్టడం విశేషం. పూర్తిస్థాయిలో ఆధారాలు ఎందుకు సేకరించలేకపోయారని, నిందితుడి నుండి సమగ్ర కేసు వివరాలు రాబట్టలేకపోవడం వెనుక ఆంతర్యమేమని ప్రశ్నించడం తెలుస్తోంది. అయితే ఏవిఎస్ఒ ఈ కేసులో ఫిర్యాదిదారుడు కావడంతో టిటిడి నిబంధనల మేరకు కేసులో మధ్యవర్తిత్వం జరిపి రాజీచేసుకునే పరిస్థితులు వివరించారని వెల్లడించినట్లు సమాచారం. చివరకు మూడునెలల్లోనే లోక్అదాలత్‌లో కేసు రాజీ చేసుకున్నారని ఈ తతంగం మొత్తం టిటిడి అధికారుల నుండి ఏవిఎస్ఒ వివరణమేరకు జరిగిందని పోలీస్ అధికారులు వివరించినట్లు తెలిసింది. పూర్వ టిటిడి విజిఒగా పనిచేసిన ప్రస్తుత డిఎస్పీ గిరిధర్ కూడా ఈ కేసులో కేవలం నిమిత్తమాత్రులమేనని, టిటిడిలో ఉన్నతాధికారులు, బోర్డు కీలకమని సిఐడి దృష్టికి తీసుకొచ్చినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో ఎవరికీ దురు ద్దేశ్యం లేదని, టిటిడి అధికారుల సూచనల మేరకు అన్ని జరిగాయని పోలీస్ అధికారులు వివ రించినట్లు తెలుస్తోంది. ఇప్పుడు టిటిడి పూర్వ అధికారులను విచారణకు పిలుస్తారా లేక మళ్ళీ నిందితుడు రవికుమార్‌కు సంబంధించి పూర్తి వివరాలు సిఐడి బృందం దర్యాప్తు చేసి హైకోర్టుకు నివేదిక సమర్పించేందుకు త్వరత్వరగా ముందుకు కదులుతోంది. ఈ కేసులో గత పోలీస్ అధికారులను సిఐడి విచారణ చేయడంతో టిటిడిలో ఉలిక్కిపడుతున్నారు. రవికుమార్ ఆస్తుల వివరాలను సిఐడి సేకరించే పనిలో నిమగ్నమైంది. గత టిటిడి బోర్డు సభ్యులు, గత టిటిడి అధికారుల గుండెల్లో భయం పట్టుకుందని తెలుస్తోంది. రవికుమార్ పరకామణిలో ఎంతకాలంగా ఇలా విదేశీ కరెన్సీ దొంగతనం చేశాడనేది పోలీసులు సమగ్రంగా విచారణ చేయలేదనేది సిఐడి బృందం తేల్చిన ప్రధాన అంశం.

## కెఎ పాల్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం

**విజయవాడ,నవంబరు 10,పభాతవార్త ప్రతినిధి:** ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఎ పాల్‌పై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏపీలో మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో నిర్వహించాలనే ఏపీ ప్రభుత్వం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఆయన సుప్రీం కోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. మీడియాలో ప్రచారం కోసం పిటీషన్లు దాఖలు చేస్తున్నారని జస్టిస్ సూర ్యకాంత్ ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది. దీనిపై హైకోర్టును ఆశ్రయించాలని కేఏ పాల్‌కు సూచించింది.

## రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలకు సాంకేతిక అత్యాధునిక యంత్రాలు

### కామన్ ఫెసిలిటీ సెంటర్ల ద్వారా సౌకర్యాల కల్పన

**విజయవాడ,నవంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం లోని సూక్ష్మ, చిన్న మధ్య తరహా(ఎంఎస్ఎంఈ) పరిశ్రమలకు సాంకేతిక అత్యాధునిక యంత్రాలను అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒకే తరహా ఉత్పత్తులు చేసే పరిశ్రమలు ఉన్న క్లస్టర్లలో ప్రభుత్వ నిధులతో కామన్ పెసిలిటీ సెంటర్ల(సీఎఫ్‌సీ) ఏర్పాటుకు నిర్ణయించింది. ఒక్కో దానికి రూ.10 కోట్ల వరకు ప్రభుత్వం భరిస్తుంది. రూ.200 కోట్లతో ప్రాజెక్టును సిద్ధం చేసింది. రాష్ట్రంలో కనీసం 100 సీఎఫ్‌సీల ఏర్పాటును లక్ష్యంగా నిర్థేశించింది. చిన్న పరిశ్రమల నిర్వాహకులపై మూలధన పెట్టుబడి భారాన్ని తగ్గించడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీపడేలా తీర్చిదిద్దాలనేది ప్రభుత్వ ఆలోచనచేస్తుంది. ఒక్కో సిఎఫ్‌సీకి రూ.10 కోట్ల వరకు ప్రభుత్వం ఇస్తుంది. దీని కోసం 10 మంది సూక్ష్మ చిన్న పరిశ్రమల నిర్వాహకులు ప్రత్యేక వాహన నౌక (ఎస్‌పీవీ)ని ఏర్పాటు చేయాలి. సీఎఫ్‌సీ నిర్వహణను ఎస్‌పీబీ పర్యవేక్షిస్తుంది. యంత్రాల కొనుగోలుకు చేసే ఖర్చులో 80 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. సిఎఫ్‌సీ లోని యంత్రాలు, సాంకేతికత వినియోగించుకున్న యూనిట్ల నుంచి నామమంత్రంగా సర్వీసు ఛార్జీలు వసూలు చేసి, ఆ మొత్తాన్ని నిర్వహణను ఎస్‌పీవీ వినియోగిస్తుంది. సీఎఫ్‌సీ ఏర్పాటకుకు తక్కువ వ్యవధిలో అవసరైన అనుమతులను ప్రభుత్వం ఇస్తుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. చిన్న పరిశ్రమలు ఏర్పాటైన తర్వాత యంత్రాలు ,సాంకేతికతలో వస్తున్న మార్పులను అందిపుచ్చుకునేందుకు ఆర్థిక పరిస్థితి వారికి సహకించడం లేదు.

వాటిలోనే ఉత్పత్తి చేస్తండటం పట్ల నిర్వహణ వ్యయం పెరుగుతోంది. నాణ్యమైన ఉత్పత్తులు సాధ్యం కావడం లేదు.

ఇదే సమయంలో అదే ఉత్పత్తులను కార్పొరేట్ సంస్థలు తక్కువ ధరకు మార్కెట్‌లో అందుబాటులోకి తెస్తున్నాయి. అవి ఆధునాతన యంత్రాలను (ఆటోమేషన్)వినియోగించడం వల్ల తక్కువ సమయంలో ఎక్కువ వస్తు ఉత్పత్తి జరుగుతోంది. దీంతో కార్పొరేట్ సంస్థలతో ధరల్లో పోటీ పడే స్థాయి ఎంఎస్ఎంఈలకు ఉండటం లేదు. ఆ సమస్యలను సీఎఫ్‌సీల ద్వారా పరిష్కారం లభించనుంది. డిజైన్లు, పరిశోధన,

అభివృద్ధిఅత్యాధునిక సదుపాయాలు క్వాలిటీ కంట్రోల్ సెంటర్లునైపుణ్య శిక్షణముడిసరకు డిపోలు, ఉత్పత్తుల విక్రయాలు..మార్కెటింగ్ డిస్‌ప్లే సెంటర్లు పరిశ్రమలకు వచ్చే మరికొన్ని ప్రయోజనాలుడిజైన్లలో వచ్చే మార్పులు, టెస్టింగ్, శిక్షణ సహా విస్తృత శ్రేణి సేవలు అందుబాటులో ఉంటాయి. కామన్

నీటి శుద్ధి ప్లాంటు వ్యవస్థ ఉంటుంది. అంతర్జాతీయ మార్కెట్‌తో

పోటీ పడేలా ఉత్పత్తుల తయారీ వంటి సీఎఫ్‌సీల్లో ఉండే సౌకర్యాలుగా అధికారులు చెబుతున్నారు.

## విశాఖ ఆర్థిక ప్రాంత అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

- క్లస్టర్లుగా ఈ ప్రాంతంలో ప్రాజెక్టుల అభివృద్ధికి బ్లూ ప్రింట్..
- విఇఆర్‌కు అవసరమైన పాలసీల రూపకల్పన - విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు..

**విజయవాడ నవంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకూ ఉన్న విశాఖ ఆర్థిక ప్రాంత అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో వచ్చే పెట్టుబడులు, పరిశ్రమలు, ప్రాజెక్టుల కోసం అవసరమైన పాలసీలను రూపొందించాలని సూచనలు జారీ చేశారు. సోమవారం సచివాలయంలో జరిగిన విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి సీఎస్ కే.విజయానంద్, ఆర్థిక, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పన, పర్యాటక, ఐటీ , మున్సిపల్, పరిశ్రమలు, వ్యవసాయ, ప్రణాళికా శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. వీఈఆర్ ప్రాంతం రాష్ట్రానికి గ్రోత్ హబ్ గా తీర్చిదిద్దే అంశంపై ముఖ్యమంత్రి వివిధ శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకూ ఉన్న వివిధ జిల్లాలను విశాఖ ఎకనామిక్ రీజియన్ గా అభివృద్ధి చేసే విషయంలో స్థానికంగా ఉన్న ఆర్థిక వ్యవస్థ, పెట్టుబడులు, ప్రజల జీవన ప్రమాణాలు, సుస్థిరాభివృద్ధి తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. దీనికి సంబంధించిన ఎకనామిక్ మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని సీఎం స్పష్టం చేశారు. మొత్తం ఏడు అంశాల ఆధారంగా వీఈఆర్ గ్లోబల్ ఎకనామిక్ హబ్ గా మారుతుందని సీఎం వ్యాఖ్యానించారు. పోర్టుల ద్వారా కార్గో హ్యాండ్లింగ్ తో పెద్ద ఎత్తున లావాదేవీలు జరగాల్సి ఉందని అన్నారు. శ్రీకాకుళం మూలపేట పోర్టు నుంచి రీజియన్ లోని కాకినాడ పోర్టు వరకూ హింటర్ ల్యాండ్ లోని చత్తీస్ ఘడ్, మహారాష్ట్ర, ఒడిశా, మధ్య ప్రదేశ్ లాంటి ప్రాంతాలకు చెందిన కార్గోను కూడా రవాణా జరిగేలా చూడాలని సూచించారు. మూలపేట పోర్టు నుంచి దుగరాజపట్నం పోర్టు వరకూ షిప్ బిల్డింగ్ కేంద్రాలు ఏర్పాటయ్యేలా చర్యలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. ప్రస్తుతం ఉత్తర దక్షి ణాది రాష్ట్రాలను కలుపుతున్న ఏపీ ఇక ఈస్ట్ వెస్ట్ కారిడార్ గానూ మారాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 1215 మాన్యుఫాక్చరింగ్ నోడ్స్ కలిగిన ప్రాంతంగా విశాఖ ఎకనామిక్ రీజియన్ మారుతుందని అన్నారు. ప్రత్యేకించి ఈ రీజియన్ లో క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి ప్రాజెక్టులపై దృష్టి సారించాలని సీఎం సూచించారు. విశాఖ లాంటి ప్రాంతాలు నెక్స్ జెన్ ఐటీ డేటా సెంటర్ , ఏఐ ఇన్నోవేషన్ మారుతున్నాయన్నారు. ఈ రీజియన్ లోని ఇతర ప్రాంతాలు జాతీయ, అంతర్జాతీయ హెల్త్ కేర్ హబ్ గా మార్చాల్సి ఉందన్నారు. అలాగే ప్రణాళికా బద్ధంగా పట్టణీకరణ హౌసింగ్ ప్రాజెక్టులు రావాల్సి ఉందన్నారు. పట్టణ ప్రాంతాల్లో స్లమ్ క్లస్టర్ రీడెవలప్మెంట్ కోసం ప్రత్యేకంగా విధానాన్ని తీసుకురావాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నిట్ నెం. 103 & 104/2025-26 తేది: 31.10.2025
అనకాపల్లి (R&B) డివిజన్‌లో మొత్తం రూ.17.64 లక్షలకు 2 పనుల కొరకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. ఆన్‌లైన్ బిడ్స్ జారీకి తేది: 10.11.2025 మ.3.00గం. నుండి 25.11.2025 మ.3.30గం. వరకు. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా http://www.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R&B), అనకాపల్లి.
DIPR.NO. 17992/CL/ADVT/1/1/2022-23 తేది: 10.11.2025

11-11pg10.qxd:11-11pg10.qxd 1/1/02 6:30 AM Page 1



# జపాన్ బ్యాడ్మింటన్‌లో ప్రమోద్‌కు ట్రిపుల్ స్వర్ణం

## డబుల్ గోల్డ్‌తో కృష్ణ, సుకాంత్ స్వర్ణం, రజతం



**న్యూఢిల్లీ:** జపాన్ పారా బ్యాడ్మింటన్ ఇంటర్నేషనల్ 2025లో భారత పారా బ్యాడ్మింటన్ స్టార్లు అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు. ప్రమోద్ భగత్ సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్‌లో 3 స్వర్ణ లను సాధించి అగ్రస్థానంలో నిలిచాడు. కృష్ణ నాగర్ సింగిల్స్, మిక్స్‌డ్ డబుల్స్‌లో 2 స్వర్ణాలను గెలుచుకున్నాడు. సుకాంత్ కదమ్ పురుషుల డబుల్స్‌లో 1 స్వర్ణం, సింగిల్స్‌లో 1 రజతం సాధించాడు. ఈ ఛాంపియన్‌షిప్ ఎస్ఎల్3 సింగిల్స్ ఫైనల్లో భగత్ డైసుకే ఫుజిహారా (జపాన్) చేతిలో తొలి సెట్ కోల్పోయిన తర్వాత అద్భుతమైన పునరాగమనం చేశాడు. మొదటి మ్యాచ్‌లో 17-21తో, రెండవ మ్యాచ్‌లో 16-19తో వెనుకబడినప్పటికీ, ప్రమోద్ ధైర్యాన్ని ప్రదర్శించి మ్యాచ్‌ను సమం చేశాడు. తర్వాత 1 గంట 33 నిమిషాల పాటు జరిగిన పోరులో 17-21, 21-19, 21-10 తేడాతో ఆధిపత్యం చెలాయించాడు. అలాగే పురుషుల డబుల్స్‌లో భగత్, సుకాంత్ కదమ్‌తో కలిసి జగదీష్ ఢిల్లీ, నవీన్ శివకుమార్‌లను మూడు సెట్లలో (21-17, 18-21, 21-16) ఓడించాడు. మనీషా రామదాస్‌తో కలిసి మిక్స్‌డ్ డబుల్స్ ఎస్ఎల్4-ఎస్‌యు5 టైటిల్‌ను గెలుచుకోవడం ద్వారా అతను తన బంగారు హ్యాట్రిక్‌ను పూర్తి చేశాడు. 29 నిమిషాల పోటీలో నితేష్ కుమార్, తులసిమతి మురుగేషన్‌లను 21-19, 21-19 తేడాతో ఓడించాడు. ఇక టోక్యో పారాలింపిక్ బంగారు పతక విజేత కృష్ణ నాగర్ మరోసారి రెండు బంగారు పతకాలు గెలుచుకున్నాడు. సింగిల్స్, మిక్స్‌డ్ డబుల్స్‌లో యుఎస్‌కు చెందిన మైల్స్ క్రజెవ్స్కీని వరుస సెట్లలో ఓడించాడు. మొదటి సెట్‌లో 11-17తో వెనుకబడిన తర్వాత, తిరిగి 22-20తో సెట్‌ను కైవసం చేసుకున్నాడు. తదుపరి రెండవ సెట్‌ను 21-13తో సునాయాసంగా ముగించాడు.



# ఏథెన్స్ ఓపెన్ టోర్నీ విజేత జోకోవిచ్

**న్యూఢిల్లీ:** ఏథెన్స్ ఓపెన్ టోర్నీ 2025 విజేతగా ప్రపంచ మాజీ నంబర్ వన్, సెర్బియా దిగ్గజం నోవాక్ జోకోవిచ్ నిలిచాడు. ఈ ఏడాది రికార్డు స్థాయిలో 25వ గ్రాండ్ స్లామ్ టైటిల్‌ను సొంతం చేసుకోవడంలో జనోకోవిచ్ విఫలమైనా సీజన్‌ను మాత్రం సింగిల్స్ టైటిల్‌తో ముగించాడు. ఏథెన్స్ ఓపెన్ ఏటీపీ-250 టోర్నీలో ప్రపంచ ఐదో ర్యాంకర్ జోకోవిచ్ ఛాంపియన్‌గా అవతరించాడు. 2 గంటల 59 నిముషాల పాటు జరిగిన ఫైనల్లో జోకోవిచ్ 4-6, 6-3, 7-5తో ప్రపంచ తొమ్మిదో ర్యాంకర్ లొరెంజో ముసెట్టి (ఇటలీ)పై చిరస్మరణీయ విజయం సాధించాడు.

తద్వారా తన కెరీర్‌లో 101వ సింగిల్స్ టైటిల్‌ను దక్కించుకున్నాడు. ముసెట్టిపై జోకోవిచ్ కు ఇది తొమ్మిదో విజయం కావడం విశేషం. నువ్వా నేనా అన్నట్లు సాగిన ఈ మ్యాచ్‌లో జోకోవిచ్ ఆరు ఏస్‌లు సంధించి, మూడు డబుల్ ఫాల్ట్‌లు చేశాడు. తన ర్వీస్‌ను మూడుసార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను నాలుగు సార్లు బ్రేక్ చేశాడు. తొలి సర్వీస్‌లో 61 పాయింట్లకు గాను 43 పాయింట్లు, రెండో సర్వీస్‌లో 36 పాయింట్లకు గాను 21 పాయింట్లు గెలిచాడు. టైటిల్ ఖాయమైన వెంటనే ఈ సెర్బియా స్టార్ తన జెర్సీని చించివేసి విజయ గర్జన చేశాడు.

# ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్స్‌కు భారత్

## కొరియాతో మెన్, ఉమెన్ టీంల తుది పోరు

**న్యూఢిల్లీ:** ఆసియా ఆర్చరీ ఛాంపియన్‌షిప్-2025లో భారత రికర్వ్ పురుషులు, కాంపౌండ్ మహిళల జట్లు ఫైనల్‌కు చేరుకున్నాయి. భారత పురుషుల రికర్వ్, మహిళల కాంపౌండ్ జట్లు రెండూ ఫైనల్‌లో దక్షిణ కొరియాతో తలపడనున్నాయి. బంగ్లాదేశ్‌లోని ఢాకాలో సోమవారం జరిగిన ఛాంపియన్‌షిప్‌లో అనుభవజ్ఞులైన అతాను దాస్, రాహుల్, యశ్‌దీప్ భోగేలతో కూడిన భారత పురుషుల రికర్వ్ ఆర్చరీ జట్టు సెమీఫైనల్లో కజకిస్తాన్‌ను 5-3 తేడాతో ఓడించింది. ఫైనల్‌కు చేరుకునే అవకాశం కోసం హోరాహోరీగా జరిగిన ఈ పోరులో, తొలి సెట్‌ను గెలుచుకుని భారత్ మంచి ఆరంభం ఇచ్చింది. రెండో సెట్ టైగా ముగిసిన తర్వాత కజకిస్తాన్ మూడో సెట్‌ను గెలుచుకుని స్కోరును సమం చేసింది. తదుపరి కజకిస్తాన్ క్రమేపీ బలహీనం కావడంతో భారత్ తన సత్తా చాటుతూ నాల్గవ సెట్‌ను 57-52 తేడాతో మ్యాచ్‌ను గెలుచుకుంది. ఫలితంగా దక్షిణ కొరియాతో టైటిల్ పోరుకు సిద్ధమైంది. ఇదిలా ఉండగా, దీప్షిక, ప్రితిక ప్రదీప్, వెన్నం జ్యోతి సురేఖల తో కూడిన భారత మహిళల



కాంపౌండ్ జట్టు సెమీఫైనల్లో ఆతిథ్య బంగ్లాదేశ్‌ను 234-227 తేడాతో ఓడించింది. తొలి సెట్ ముగిసే సమయానికి భారత జట్టు నాలుగు పాయింట్ల ఆధిక్యాన్ని సాధించి, ఆ జోరును కొనసాగించి ఫైనల్‌కు చేరుకుంది. గురువారం జరిగే ఫైనల్‌లో దక్షిణ కొరియా జట్టుతో కూడా వారు తలపడనున్నారు. కాగా అంతకు ముందు భారత్ నంబర్ 1 రికర్వ్ ఆర్చర్లు బూమదేవర ధీరజ్, దీపికా కుమారి తమ తమ టీమ్ ఈవెంట్లలోకి అర్హత సాధించలేకపోయారు. ఈ ఇద్దరు ఆటగాళ్ళు ర్యాంకింగ్ రౌండ్‌లో నాల్గవ అత్యుత్తమ భారతీయులుగా నిలిచినా, ముగ్గురు సభ్యుల పురుషులు, మహిళల వేర్వేరు టీముల్లో స్థానం కోల్పోయారు.

ఆట



# సిఎస్‌కె కెప్టెన్‌గా సంజూ

## జడేజా, కరణ్ ఛేంజింగ్

## సిఎస్‌కె, ఆర్ఆర్ మధ్య ఫిక్సింగ్



**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) ను వెటరన్ వికెట్ కీపర్ సంజూ శాంసన్ నడిపించబోతున్నాడు. ఈ మేరకు రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్)తో చెన్నై సూపర్ కింగ్స్ ట్రేడ్ డీల్ జరుగుతున్నట్లు తెలుస్తోంది. త్వరలో జరగనున్న ఐపీఎల్ మినీ వేలానికి ముందే ఈ రెంటి ఫ్రాంచైజీల మధ్య ట్రేడింగ్ డీల్ జరుగుతోంది. తద్వారా రాజస్థాన్ రాయల్స్ నుంచి సంజూ శాంసన్‌ను సీఎస్‌కే తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇందుకు గానసంజూ శాంసన్‌ను ఇవ్వాలంటే ఇద్దరు ఆటగాళ్లను ఇవ్వాలని రాజస్థాన్ రాయల్స్ చేసిన ప్రతిపాదనకు సీఎస్‌కే గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. సంజూ శాంసన్ కోసం స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాతో, పాటు సామ్ కరణ్‌ను వదులుకునేందుకు సీఎస్‌కే సిద్ధంకావడం విశేషం. ఈ ఇద్దరిని తీసుకునేందుకు రాజస్థాన్ రాయల్స్ అంగీకరిస్తే, ఆటగాళ్ల మార్పిడి ప్రక్రియ పూర్తవుతుంది. ఇక సంజూ శాంసన్ తన ఐపీఎల్ కెరీర్‌లో ఎక్కువ కాలం రాజస్థాన్ రాయల్స్‌కే ఆడాడు. ఐపీఎల్ 2021 సీజన్ నుంచి కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. మరోవైపు జడేజా తన కెరీర్‌ను రాజస్థాన్ రాయల్స్‌తో ప్రారంభించాడు. ఆ తర్వాత చెన్నైకే ఎక్కువ ప్రాతినిధ్యం వహించాడు. ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ సామ్ కరణ్ సీఎస్‌కేతో పాటు పంజాబ్ కింగ్స్‌కు ఆడాడు. సంజూ శాంసన్, రవీంద్ర జడేజా ఐపీఎల్ వేతనం రూ.18 కోట్లు. కాబట్టి ఇది స్వాప్ డీల్. కానీ సామ్ కరణ్ ధర రూ. 2.40 కోట్లు. ఈ డబ్బును రాజస్థాన్ రాయల్స్ చెల్లించాల్సి ఉంటుంది. ఈ ట్రేడింగ్ డీల్ విషయమై త్వరలోనే అధికార ప్రకటన రానుం దని ఇరుజట్ల వర్గాలు పేర్కొన్నాయి.



సంజూ శాంసన్‌ను జట్టులోకి తీసుకొని సారథ్య బాధ్యతలు అప్పగించాలనే యోచనలో సీఎస్‌కే ఉంది. కాగా మహేంద్ర సింగ్ ధోనీ కెరీర్ చివరి దశలో ఉండటం, కెప్టెన్‌గా రుతురాజ్ గైక్వాడ్ ఆశించిన ఫలితాలు అందించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.



# మహిళల ఆసియా కప్‌కు భారత్ అర్హత

## గ్రూప్ ఆఫ్ డెత్‌లో జపాన్, ఆస్ట్రేలియాతో ఢీ

**న్యూఢిల్లీ:** మహిళల ఆసియా కప్ 2026కు భారత్ అర్హత సంపాదించింది. జపాన్, ఆస్ట్రేలియా మరియు చైనీస్ తైపీతో భారత్ డ్రా చేసుకుంది. దీంతో గ్రూప్ ఆఫ్ డెత్‌లో స్థానం దక్కింది. ఇది టోర్నమెంట్‌లో అత్యంత కఠినమైన గ్రూప్ గా పరిగణించబడుతుంది. సోమవారం బ్యాంకాక్‌లో జరిగిన అధికారిక డ్రా తర్వాత మహిళల ఆసియా కప్ కోసం జపాన్, ఆస్ట్రేలియా, చైనీస్ తైపీలతో పాటు, భారతదేశం సవాలుతో కూడిన గ్రూప్ సి లోకి ప్రవేశించింది. సీడెడ్ ఆతిథ్య థాయిలాండ్ ఎ 1 స్థానాన్ని ఆక్రమించగా, పాట్ 4 నుండి డ్రా అయిన భారత్, చారిత్రాత్మక నాకౌట్‌దశ బెర్తును సాధించడంలో ఆసియాలోని అత్యుత్తమ జట్లతో ఢీ కొట్టనుంది. 2026 ఏప్రిల్ 1 నుండి 18 వరకు జరగనున్న 12 జట్ల ఖండాంతర పోటీల్లో భారత్ 2006 తర్వాత తొలిసారి పాల్గొంటుంది. ఆరుసార్లు ఛాంపియన్లుగా నిలిచి, యూత్ ఫుట్‌బాల్‌లో ఖండంలోని అత్యంత ఆధిపత్య శక్తులలో ఒకటైన టాప్‌సీడ్ జపాన్ ఈ గ్రూప్‌కు నాయకత్వం వహిస్తుంది. వీరితో పాటు శారీరక దృఢత్వం, వ్యూహాత్మక క్రమశిక్షణకు పేరుగాంచిన ఆస్ట్రేలియా, సాంకేతికంగా బలమైన, వేగవంతమైన జట్టును కలిగి ఉన్న చైనీస్ తైపీ కూడా ఉన్నాయి. పాట్ 4 నుండి తీసుకోబడిన భారత్ గ్రూప్ దశ దాటి ముందుకు సాగడానికి బలీయమైన జట్లను ఎదుర్కోవాల్సి ఉంటుంది. మొత్తం 12 జట్లను 4 గ్రూపులుగా విభజించగా, ఎ లో ఆతిథ్య థాయిలాండ్, చైనా, వియత్నాం, బంగ్లాదేశ్ ఉండగా, బి లో కొరియా, కొరియా రిపబ్లిక్, ఉజ్బెకిస్తాన్, జోర్డాన్ ఉన్నాయి. ప్రతి గ్రూప్ నుండి మొదటి రెండు జట్లు, మూడవ స్థానంలో నిలిచిన రెండు ఉత్తమ జట్లు క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి.

# మూడు రోజుల నష్టాలకు బ్రేక్!

## లాభాల్లో ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబయి, నవంబరు 10:** మూడు రోజుల నష్టాలకు బ్రేకులు వేస్తూ దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. ఐటీ, ఆటో, ఎంపిక చేసిన బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్ల మద్దతు, అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ సమస్య త్వరలో పరిష్కారం కావచ్చన్న సానుకూల అంచనాలు సూచీలకు కలిసొచ్చాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి, బీఎస్ఇ సెన్సెక్స్ 319 పాయింట్లు లాభపడి 83,535.35 వద్ద స్థిరపడింది. మరోవైపు, ఎన్ఎస్ఇ నిఫ్టీ 82 పాయింట్లు వృద్ధితో 25,574.35 వద్ద ముగిసింది.

ఉదయం మందగమనంతో ప్రారంభమైన సెన్సెక్స్, ట్రేడింగ్ మధ్యలో టెక్, ఆటో షేర్లలో భారీ కొనుగోళ్ల కారణంగా దాదాపు 500 పాయింట్లు ఎగబాకి, ఇంట్రాడేలో 83,754.49 గరిష్ఠాన్ని తాకింది. అమెరికా షట్‌డౌన్ పరిష్కారంపై సానుకూల సంకేతాలు, మెరుగైన రెండో త్రైమాసిక ఫలితాల అంచనాలతో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు తిరిగి కొనుగోళ్లు చేపట్టడం మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరిచింది. దేశీయంగా స్థూల ఆర్థిక సూచికలు బలంగా ఉండటం కూడా కలిసొచ్చిందని జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ అంచనావేసారు. సెన్సెక్స్ సూచీలో ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్, ఏషియన్ పెయింట్స్, టాటా మోటార్స్, టిసిఎస్, భారతీ ఎయిర్‌టెల్, టైటాన్, ఎల్‌అండ్‌టీ భారీగా లాభపడ్డాయి. మరోవైపు, పవర్‌గ్రిడ్, అల్ట్రాటెక్ సిమెంట్, మహీంద్రా అండ్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్ నష్టపోయిన వాటిలో ఉన్నాయి. రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ ఐటీ సూచీ 1.62శాతం, నిఫ్టీ ఆటో 0.30శాతం చొప్పున పెరిగాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ సూచీలు కూడా



లాభాల్లోనే ముగిశాయి. అయితే, ఎఫ్ఎంసీజీ రంగం నష్టాల్లో ముగిసింది. బ్రాడర్ మార్కెట్లలోనూ కొనుగోళ్ల ఆసక్తి కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 0.47శాతం, స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.35శాతం లాభపడ్డాయి. ఇక రూపాయి మారకం విలువ విషయానికొస్తే, డాలర్ ఇండెక్స్ బలహీనపడినప్పటికీ, ఎఫ్ఐఐల అమ్మకాల ఒత్తిడి కొనసాగడంతో రూపాయి ఫ్లాట్‌గా 88.66 వద్ద ట్రేడ్ అయింది. ఈ వారం విడుదల కానున్న భారత్, అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు రూపాయి కదలికలపై ప్రభావం చూపుతాయని ఎల్‌కేపీ సెక్యూరిటీస్‌కు చెందిన జతిన్ త్రివేది అంచనా వేశారు. సమీప భవిష్యత్తులో రూపాయి 88.45 88.90 మధ్య కదలాడవచ్చని ఆయన పేర్కొన్నారు.

వాణిజ్యం

# ఐదు కంపెనీల ఐపిఒలు

# రూ.10వేల కోట్లు టార్గెట్!

**న్యూఢిల్లీ, నవంబరు 10:** స్టాక్ మార్కెట్‌లో పబ్లిక్ ఇష్యూల సందడి పెరుగుతోంది. ఈ వారం మొత్తం 5 ఐపిఒలు ఉండగా వాటిలో మూడు మెయిన్ బోర్డు కేటగిరీ నుంచి రెండు ఎస్ఎంఈ సెగ్మెంట్ ఉన్నాయి. ఆయా కంపెనీల సబ్‌స్క్రిప్షన్లు నవంబరు 11 నుంచి 14వ తేదీ మధ్య జరగనున్నాయి. ఈ ఐదు కంపెనీలు మొత్తం కలిపి రూ.10,000 కోట్లక ుపైగా సమీకరించే లక్ష్యంతో ఉన్నాయి. ఎడ్యుకేషన్, హరిత ఇంధనం నుంచి ఆటోమోటివ్ టెక్నాలజీ, ఫార్మా రంగాల వరకు ఈ కంపెనీలు విస్తరించి ఉన్నాయి. మరి ఆయా కంపెనీల పబ్లిక్ ఇష్యూల గురించి తెలుసుకుందాం. మెయిన్ బోర్డు నుంచి వస్తున్న ఎడ్‌టెక్ కంపెనీ ఫిజిక్స్ వాలా పబ్లిక్ ఇష్యూ సబ్‌స్క్రిప్షన్ 11న మొదలై 13వ తేదీ వరకు కొనసాగుతుంది. షేర్ల ప్రైస్ బ్యాండ్ రూ.103-109గా నిర్ణయించారు. ఐపిఒద్వారా రూ.3480 కోట్లు సమీకరించనుంది. బీఎస్ఇ, ఎన్ఎస్ఇ రెండింటిలోనూ లిస్టింగ్ కానుంది. టెన్నెకో క్లీన్ ఎయిర్ ఇండియా పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.3,600 కోట్లు సమీకరించే లక్ష్యంతో ఉంది. మొత్తంగా ఆఫర్ ఫర్ సేల్ ద్వారానే షేర్లు విక్రయిస్తోంది. ఈ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ 12న మొదలై 14వ తేదీ వరకు కొనసాగనుంది. ఒక్కో షేరుకు రూ.378-397గా నిర్ణయించారు. ఎమ్వీ ఫోటోవోల్టాయిక్ పవర్ కంపెనీ పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.2900 కోట్లు సమీక రించనుంది. ఈ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ ఈనెల 11న మొదలయి 13వ తేదీ వరకు కొనసాగుతుంది. ఒక్కో షేరుకు రూ.206-217గా నిర్ణయించారు. ఎస్ఎంఇ విభాగం నుంచి వస్తున్న ప్రముఖ కంపెనీల్లో మహామాయ లైఫ్ సైన్సెస్ ఐపిఒ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ ఈనెల 11న ఓపెన్ అయి 13వ తేదీ వరకు అందుబాటులో ఉంది. ఈ పబ్లిక్ ఇష్యూ ప్రైస్ బ్యాండ్ రూ.108-114గా నిర్ణయించారు. ఈ ఐపిఒ ద్వారా రూ.70.44 కోట్లు సమీకరించనుంది.




టెక్ సొల్యూషన్స్ సేవల సంస్థ వర్క్ మేట్స్ కోర్ 2 క్లౌడ్ సొల్యూషన్ సంస్థ ఈ వారం ఎస్ఎంఈ నుంచి వస్తున్న మరో ఐపీఓ. పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.69.84 కోట్లు సమీకరించనుంది. ఇక సబ్‌స్క్రిప్షన్ ఈనెల 11వ తేదీనుంచి మొదలయి 13వ తేదీ వరకు కొనసాగుతుంది. ఒక్కో షేరు ధర రూ.200-204గా నిర్ణయించింది.

# బ్రిటానియాకు కొత్త ఎండి సిఇఒ



**ముంబయి, నవంబరు 10:** బ్రిటానియా కంపెనీ ఎండి సిఇఒ వరుణ్ బెర్రీ తన పదవికి రాజీనామాచేసారు. ఇటీవలే నియమితులయిన చీఫ్ రక్షిత్ హర్గావే ఆయన స్థానంలో కొత్త ఎండి సిఇఒగా బాధ్యతలు స్వీకరిస్తారని కంపెనీ ప్రకటించింది. కంపెనీకి ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ ఎండిగా బ్రిటానియాలో బెర్రీ పనిచేసారు. గత మేనెలలోనే రాజ్‌నీత్‌మోహ్లి రాజీనామాతో ఆయన సిఇఒగా పదోన్నతి పొందరు.

గడచిన 13 ఏళ్లుగా బ్రిటానియాలో పనిచేసారు. వినియోగరంగ ఉత్పత్తుల విభాగంలోపనిచేసిన ఆయన ఉపాధ్యక్షుడు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా 2013లో పనిచేసారు. అంతకుముందు బెర్రి పెప్సికో ఇండియా యూనిట్‌లోను, హిందూస్థాన్ యూనిలీవర్‌లోను పని చేసారు. గతవారంలోనే బ్రిటానియా బిర్లా ఒపస్‌కు హర్గావే తన కొత్త సిఇఒ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉంటారని ప్రకటించింది. వచ్చే డిసెంబరు 15 నుంచి హర్గావే తన సిఇఒ ఎండి కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. ఐదేళ్లపాటు ఎండిసిఇఒగా కొనసాగుతారు. ఈలోపు నటరాజన్ వెంకట రామన్ అనే సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ను తాత్కాలిక సిఇఒగా నియమించింది.

# భారత్-బహ్రెయిన్‌ల మధ్య యుపిఐ సేవలు




**న్యూఢిల్లీ, నవంబరు 10:** భారత్, బహ్రెయిన్ మధ్య రియల్ టైమ్ క్రాస్ బోర్డర్ లావాదేవీలను సులభతరం చేయ డానికి ఆ దేశానికి చెందిన ప్రముఖ ఫిన్‌టెక్ కంపెనీ వెనెఫిట్‌తో భాగస్వామ్య ఒప్పందం చేసుకున్నట్లుగా నేషనల్ పేమెంట్ లిమిటెడ్ (ఎన్పీసిఐ) సోమవారం ప్రకటించింది. దీనితో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) సేవలు బహ్రెయిన్ ఎలక్ట్రానిక్ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ సిస్టమ్ ఫారిప్లస్ సేవతో అనుసంధానించనున్నట్లు తెలిపింది. ఇది రెండు దేశాల్లోని వినియోగదారులు తక్షణం డబ్బు పంపించడంతో పాటు స్వీకరించడం వీలవుతుంది. ఫారిప్లస్ అనేది బహ్రెయిన్‌లో దాదాపు రియల్ టైమ్ బ్యాంక్ టు బ్యాంక్ ఫండ్ ట్రాన్స్‌ఫర్ సేవలు అందిస్తుంది. ఇది దేశంలోని ఎలక్ట్రానిక్ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ సిస్టమ్‌లో భాగం. ఈ భాగస్వామ్యం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ బహ్రెయిన్ మార్గదర్శకత్వంలో జరిగింది. రెండు దేశాల మధ్య క్రాస్‌బోర్డర్ చెల్లింపు కనెక్టివిటీని బలోపేతం చేయడంలో ఈ సహకారం ఓ కీలకమైన అడుగుగా పరిగణిస్తున్నారు. రెండు దేశాల నివాసితులకు వేగవంతమైన, సమర్థవంతమైన, సరసమైన చెల్లింపులను సులభతరం చేస్తుందని సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. డిజిటల్ ఆర్థిక సేవలు ప్రోత్సహించేందుకు, అంతర్జాతీయ లావాదేవీ వ్యవస్థలను ఆధునీకరించడానికి ఈ చర్య ఒక ఉమ్మడి దృష్టిని ప్రతిబింబిస్తుంది. యూపిఐ, ఫారిప్లస్ సర్వీస్ ఏకీకరణ భారతదేశం, బహ్రెయిన్ మధ్య వ్యూహాత్మక చెల్లింపుల కారిడార్‌ను ఏర్పాటు చేస్తుందని ఇది దేశ మొత్తం జనాభాలో దాదాపు 30 శాతం ఉన్న బహ్రెయిన్‌లో నివసిస్తున్న భారతీయులకు డబ్బు పంపడం, ఆపై జమలను సులువుగాను సురక్షితంగాను చేస్తుందని పేర్కొన్నాయి.





# స్వదేశీ, విదేశీ రూట్లలో మరిన్ని ఆకాశ ఎయిర్ సర్వీసులు!

**ముంబయి, నవంబరు 10:** ఆకాశ ఎయిర్ త్వరలో మరికొన్ని దేశీయ, అంతర్జాతీయ రూట్‌లో విమానసర్వీసులు ప్రారంభిస్తోంది. బోయింగ్ నుంచి విమానాలను త్వరగా తీసుకురావాలనుకుంటున్నట్లు ఎయిర్‌లైన్ అధికారి సోమవారం తెలిపారు. ఆకాసా ఎయిర్‌లైన్స్ 2022 ఆగస్టులో తొలిసారిగా కార్యకలాపాలు ప్రారంభించింది. ప్రస్తుతం ఆ కంపెనీకి 30 విమానాలు ఉన్నాయి. 24 దేశీయ, మరో ఆరు అంతర్జాతీయ గమ్యస్థానాలకు విమానాలను నడుపుతుంది.

త్వరలోనే ఢిల్లీ నుంచి మరికొన్ని అంతర్జాతీయ విమానాలను ప్రారంభించనున్నట్లు ఆకాశ ఎయిర్ సహ వ్యవస్థాపకుడు, చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ ప్రవీణ్ అయ్యర్ పేర్కొన్నారు. ఎయిర్‌లైన్ ప్రస్తుతం ఢిల్లీ నుంచి ప్రతిరోజూ 24 విమానాలను నడుపుతోంది. సింగపూర్, ఉజ్బెకిస్తాన్, ఇండోనేషియా, వియత్నాం, తాష్కెంట్‌తో సహా వివిధ విదేశీ గమ్యస్థానాలకు విమానాలను నడపాలని ఎయిర్‌లైన్ యోచిస్తుందని అయ్యర్ ఓ బ్రీఫింగ్‌లో చెప్పారు. ఆకాశ ఎయిర్ ప్రస్తుతం ఆరు అంతర్జాతీయ నగరాలకు విమానాలను నడుపుతోంది. ఇందులో దోహా (ఖతార్), జెడ్డా, రియాద్ (సౌదీ అరేబియా), అబుదాబి (యూఎఇ), కువైట్ సిటీ, ఫుకెట్ (థాయిలాండ్) ఉన్నాయి. ఎయిర్‌లైన్ మొత్తం 226 బోయింగ్ 737 మాక్స్ విమానాలను ఆర్డర్ చేసింది. అయితే, డెలివరీలో జాప్యం జరుగుతున్నది.

# సిగ్నల్ లేని చోట్ల జియో, బిఎస్ఎన్ఎల్ టైఅప్

## ఐసిఆర్‌పరిధిలో రెండు ప్రత్యేక జియో ప్లాన్లు




**ముంబయి, నవంబరు 10:** ఇంట్రా సర్కిల్ రోమింగ్ రీఛార్జి ప్లాన్ల కోసం రిలయన్స్ జియో ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ బిఎస్ఎన్ఎల్‌తో ఒప్పందంచేసుకుంది. జియో సిగ్నల్స్ లేని మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ ఉపయోగించుకోవచ్చు. జియో యూజర్లకు బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ అందించడమే ఇంట్రా సర్కిల్ రోమింగ్ లక్ష్యమని ,చెపుతూ బిఎస్ఎన్ఎల్‌తో టైఅప్ చేసుకున్నట్లు ప్రకటించింది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ యూజర్లకు మాత్రమే ఈ సరికొత్త ప్లాన్లను జియో అందుబాటులోకి తీసుకొచ్చింది.

రెండు ఇంట్రా సర్కిల్ రోమింగ్ రీఛార్జ్ ప్లాన్లను తెచ్చినట్లు తెలిపింది. 28 రోజుల వ్యాలిడిటీతో ఈ రెండు రీఛార్జ్ ప్లాన్స్ అందిస్తున్నట్లు తెలిపింది. అవి రూ. 396, రూ. 196 ప్లాన్ల ధరలు నిర్ణయించినట్లు జియో తెలిపింది. ఇక రూ. 396 రీఛార్జ్ ప్లాన్‌తో 10 జీబీ డేటాతో పాటుగా 1000 నిమిషాల టాక్ టైమ్, 1000 ఎస్ఎంఎస్‌లు లభిస్తాయి. ఇక రూ. 196 ఐసీఆర్ రీఛార్జ్ ప్లాన్‌తో 2 జీబీ డేటాతో పాటుగా వెయ్యి నిమిషాల మేర టాక్ టైమ్, 1000ఎస్ఎంఎస్‌లు ఇస్తోంది. అయితే, ఈ ప్లాన్స్‌ద్వారా కేవలం బిఎస్ ఎన్ఎల్ నెట్వర్క్‌మాత్రమే ఉపయోగించకోవచ్చు. అంటే జియో సిగ్నల్ లేని సందర్భంలో బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ సిగ్నల్ ఎంచుకున్నప్పుడు మాత్రమే ఈ ప్లాన్స్ పని చేస్తాయి. ఈఏడాది జనవరిలోనే టెలికాం నియంత్రణ సంస్థ డాట్ ప్రకటించింది. ఈ ప్లాన్ ద్వారా జియో, ఎయిర్‌టెల్, బిఎస్ఎన్ఎల్ యూజర్లు తమ సొంత సెల్యులార్ టవర్ల రేంజ్‌లో లేని సందర్భంలో ఇతర టెలికాం నెట్‌వర్క్ ఉపయోగించుకుని సేవలు పొందవచ్చు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.

## భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో మూడవ సోమవారం పూజలు



మాధవధార, నవంబర్ 10, ప్రభాతవార్త:
కార్తీక మాసం మూడవ సోమవారం పురస్కరించుకొని మాధవధార లో గల భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయంలో కార్తీక మాసపు మూడవ సోమవారం పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ చేతుల మీదుగా పంచామృతాభిషేకాలు నిర్వహించారు. కార్తీక సోమవారం కావడంతో వేకువజాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగా చేసిన ఏకవర అభిషేకాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## జాతీయ స్థాయి మల్లకంభ పోటీలకు గుడిలోవ విద్యార్థిని




ఆనందపురం, నవంబర్ 10, ప్రభాతవార్త
ఆనందపురం మండలంలోని గుడిలోవ సరస్వతీ విద్యా విహార్ విద్యార్థిని జాతీయస్థాయి మల్లకంబ పోటీలకు ఎంపికైంది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఇటీవల గుంటూరులోని వెనిగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి మల్లకంబ పోటీలు నిర్వహించారు. గుడిలోవ సరస్వతి విద్యావిహార్ ఏడో తరగతి విద్యార్థిని కె.హరిణి సాయి అండర్17 మల్లకంబ క్రీడా పోటీలలో పాల్గొని కాంస్య పతకం సాధించింది. ఈ మేరకు ఈనెల 24 నుంచి 27 వరకు మధ్యప్రదేశ్ లోని ఉజ్జయిని పాఠశాలలో జరగనున్న జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ మల్లకంబ పోటీల్లో పాల్గొననుంది. ఈ మేరకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

## వైభవంగా కార్తీక మాసం మూడోవ సోమవారం పూజలు
### భక్తిశ్రద్ధలతో కాశీ విశ్వేశ్వర స్వామికి విశేష పూజలు



ఆరిలోవ, నవంబర్ 10, ప్రభాతవార్త
తూర్పు నియోజకవర్గం స్థానిక 12వ వార్డు పెదగదిలి శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం మూడవ సోమవారం పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి. శివుడికి అత్యంత ప్రీతికరమైన మాసం కార్తీక మాసం కావడంతో పరమేశ్వరుని అనుగ్రహం కోసం భక్తులు అధిక సంఖ్యలో శివాలయంకు చేరుకొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో విజయ గణపతి అయ్యప్ప అన్నదానంట్రస్ట్ వారు భక్తులు కొరకు ప్రతి సోమవారం సుమారు 500 మంది భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. స్వామి వారి ప్రసాదం స్వీకరించేందుకు చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ఒమ్మి వెంకట అప్పారావు, కార్యదర్శి బొట్ట రమణ, దూళి రఘు తో పాటు కమిటీ సభ్యులు పాల్గొని సహాయ సహకారాలు అందజేశారు.

## పద్మనాభం మండలంలో భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



పద్మనాభం, నవంబరు 10, ప్రభాతవార్త
మండలంలో పలు గ్రామాలలో ఉన్న శివాలయాలు సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. కార్తీకమాసంలో మూడవ సోమవారానికి ఒక ప్రత్యేకత ఉండడంతో అధిక సంఖ్యలో భక్తులు శివాలయాలకు తరలివచ్చారు. దీంతో పద్మనాభం, గందవరం, మద్దిగ్రామం, అనంతవరం, పెంట, కుర్రపల్లి, తాళ్లవలస, పొట్నూరు, తునివలస, రెడ్డిపల్లిలలో ఉన్న ఆలయాలు శివనామంతో మారుమ్రోగాయి. వేకువ జామునుండి ఉదయం పదకొండు గంటల వరకు ఆలయాలలో భక్తులు బారులు తీరారు. శివునికి అభిషేకాలు, పూజలు చేసారు. అలాగే ధ్వజస్థంబాలు వద్ద మహిళలు దీపారాధన చేసారు.

## సైబర్ మోసాలు, మత్తు పదార్థాల ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం



(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)
పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ సూచనల మేరకు సబ్ ఇన్స్పెక్టర్ భాస్కర్‌రావు ఎస్.ఆర్.పురం గ్రామస్తులతో సమావేశమై సైబర్ మోసాలు, మత్తు పదార్థాల ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు సైబర్ ఫ్రాడ్ (మోసాలు) విషయంలో ఎటువంటి లింకులు క్లిక్ చేయకూడదు, తెలియని వ్యక్తులకు ఓటీపీ, బ్యాంక్ వివరాలు ఇవ్వకూడదు, సోషల్ మీడియా మోసాలకు లోనుకాకూడదని ఉదాహరణలతో వివరించారు.అలాగే మత్తు పదార్థాల, ముఖ్యంగా గంజాయి వంటి డ్రగ్స్ కలిగి ఉండటం, వాడటం, రవాణా చేయటం చట్టపరంగా తీవ్రమైన నేరమని, అలాంటి నేరాలకు కఠిన శిక్షలు విధించబడతాయని తెలియజేశారు. మత్తు పదార్థాల వలన కుటుంబాలు ఆర్థిక, సామాజిక, ఆరోగ్య పరమైన నష్టాలను ఎదుర్కొంటాయని, యువత భవిష్యత్తు చీకట్లోకి నెట్టబడుతుందని వివరించారు.గ్రామంలో ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి కార్యకలాపాలు గమనించిన పక్షంలో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలు పోలీసు విభాగం పట్ల సానుకూలంగా స్పందించి, మత్తు రహిత సమాజం నిర్మాణంలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.

## పెండింగ్ పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ మేయర్‌కు కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్ వినతి



గాజువాక,నవంబర్ 10,ప్రభాతవార్త :
జీవీఎంసీ 68వ వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్ లు నగర మేయర్ పీలా శ్రీనివాస్ రావును మర్యాదపూర్వకంగా కలిసారు. సోమవారం మేయర్ కార్యాలయంలో కలిసి 68వ వార్డుకు సంబంధించి ఇంకా పెండింగ్‌లో ఉన్న ముఖ్య అభివృద్ధి అంశాలను వివరించి, త్వరితగతిన నిధుల మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం అందజేశారు. అక్కిరెడ్డి పాలెం,నాతయ్యపాలెం రోడ్ ట్రాన్సిట్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ అండర్ పాస్ ఏర్పాటు,వార్డులో కొన్ని ముఖ్య ప్రాంతాలలో బాక్స్ క్రికెట్ గ్రౌండ్స్ ఏర్పాటు, ధోబీ ఖానా పునర్నిర్మాణం,వార్డులో పెండింగ్‌లో ఉన్న రోడ్లు, డ్రైనేజ్ పనులు త్వరితగతిన పూర్తి చేయడం,అక్కిరెడ్డి పాలెం మెయిన్ రోడ్ రోడ్ విస్తరణ,కలిగా నగర్ నుండి రాజీవ్ నగర్ వరకు రోడ్ విస్తరణ,ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మొత్తం వార్డు అంతటా ప్లాంటేషన్ కార్యక్రమాలు చేపట్టడం తదితర అంశాలు పై వినతిపత్రం అందజేసినట్లు కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్ తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలన్నీ వార్డు ప్రజల భద్రత, ప్రయాణ సౌకర్యం మరియు కాలుష్య నివారణ దిశగా ఎంతో అవసరమని,వీటికి సంబంధించి అవసరమైన నిధులను తక్షణం మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. మేయర్ సానుకూలంగా స్పందించారని సంబంధిత శాఖలతో చర్చించి వీలైనంత త్వరగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

## అనంతుని కొండమెట్ల కోటి దీపోత్సవాలకు చురుగ్గా ఏర్పాట్లు



పద్మనాభం, నవంబరు 10, ప్రభాతవార్త
పద్మనాభం పుణ్యక్షేత్రంలో ఈ నెల 19న జరగనున్న అనంతపద్మనాభస్వామి కొండమెట్ల కోటి దీపోత్సవానికి చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయని ఎంపీపీ కె.రాంబాబు అన్నారు.ఈ మేరకు కొండపైన ఏర్పాట్లను ఆయన సోమవారం పరిశీలించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. భక్తులలో ఆధ్యాత్మిక చింతన నెలకొనాలని సేవప్యలో ఘాట్ రోడ్డు మలుపుల వద్ద స్వామివారి చిత్రాలను వేస్తున్నారని అన్నారు. అలాగే మెట్ల మార్గంలో విద్యుత్ కాంతులను ఏర్పాటు చేయడానికి పలువురు దాతలు సోలార్ లైట్లను ఇచ్చారని, వీటిని త్వరలో వేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాలాడ పద్మనాభం పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో కార్తీక మాసం మూడవ సోమవారం ప్రత్యేక పూజలు



గాజువాక,నవంబర్ 10,ప్రభాతవార్త:
జీవీఎంసీ 87వ వార్డు పరిధి కణితి గాంధీ బొమ్మ దగ్గర కళింగ వీధిలో కార్తీకమాసం 3వ సోమవారం సందర్భంగా నూతనంగా నిర్మించిన శివాలయంలో శ్రీ హరిహర క్షేత్రంలో శ్రీ భువనేశ్వరి దేవి సహిత పంచముఖేశ్వర స్వామివారికి తెల్లవారుజాము నుంచి పంచామృతాలతో అభిషేకములు జరిగాయి. కళింగ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పెంట వెంకట వర్షవేద్యంలో జరిగిన ప్రత్యేక పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ ఇంటింటా ప్రచారం

గాజువాక,నవంబర్ 10 ప్రభాతవార్త
రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆ సంస్థ ఆంధ్ర ప్రాంత కార్యదర్శి జనార్ధన్ గురూజీ నేతృత్వంలో సోమవారం బిజెపి గాజువాక ఇంచార్జ్, స్టేట్ మీడియా పేనలిస్ట్ కర్ణంరెడ్డి నరసింగరావు, ఎన్ వెంకటరమణ, డాక్టర్ శేషుప్రసాద్ కలసి ఇంటింటికి వెల్లి సంఘం ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ కరపత్రాలను స్టిక్కర్లను సావనీర్ పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ ఆర్.ఎస్.ఎస్ జాతీయ పెద్దల సూచనల మేరకు దేశ వ్యాప్తంగా నెల రోజుల పాటు ఇంటింటా ఆర్ఎస్ఎస్ ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా గాజువాక అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రముఖులు మాజీ మంత్రి గుడివాడ అమర్, మాజీ ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, చింతలపూడి వెంకట రామయ్య,కరణం దర్మశ్రీ, జనసేన నాయకులు డిసిసిబి చైర్మన్ కోన తాతారావు, వైసీపి గాజువాక ఇన్చార్జి తిప్పల దేవన్ రెడ్డి, డాక్టర్ గొర్లె సత్యనారాయణ, మాజీ సైనికులు కార్గిల్ యుద్ధ వీరుడు సత్యనారాయణ, బిసి రోడ్డు సాయిబాబా ఆలయం పూజారి నాగబాబుశర్మ,విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి మద్ది కృష్ణారెడ్డి వంటి పలువురు రాజకీయ వేత్తలను, డాక్టర్లను ప్రముఖులను కలిసామని అన్నారు. డిసెంబర్ నెలలో ప్రతి వార్డులో హిందూ మహా సమ్మేళనం నిర్వహిస్తామని అన్నారు. దేశం కోసం ధర్మం కోసం పార్టీలకు ప్రాంతాలకు కులమతాలకు అతీతంగా, అందరూ కలసికట్టుగా ఉండి భారతదేశాన్ని హిందూ దేశంగా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఇంటింటా ప్రచారం కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మురళీకృష్ణ యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక



ఆరిలోవ, నవంబర్ 10, ప్రభాతవార్త
తోటగరువు గ్రామంలో గ్రామ పెద్దలు సూచన సలహాలు మేరకు శ్రీ మురళీకృష్ణ యాదవ్ సంఘం నూతన కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. గౌరవ అధ్యక్షులుగా చిన్నారావు, అధ్యక్షులుగా మొల్లి అప్పలరాజు, ఉపాధ్యక్షులుగా ఒమ్మి రామారావు, ఒమ్మి వెంకటకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఒమ్మి సన్యాసిరావు, సహాయ కార్యదర్శిలుగా ఒమ్మి రాంబాబు, మన్యాల వెంకటరమణ, కోశాధికారి మొల్లి జగ్గారావు, సహాయ ఆర్గనైజింగ్ కార్యదర్శి పీతల వెంకటేష్‌తో పాటు వివిధ పదవులను ఎన్నుకున్నట్లు నూతన కమిటీ వెల్లడించారు.

## ఏపీ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డ్ డైరెక్టర్‌గా ముగడ రాజారావు



ఆరిలోవ, నవంబర్ 10, ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, చిమ్నరియు మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డ్ డైరెక్టర్ గా తూర్పు నియోజకవర్గం నుండి పార్టీ సీనియర్ నాయకులు, 11వ వార్డు అధ్యక్షులు ముగడ రాజారావుని నియమిం చారు. ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇంతటి పదవి అప్పగించేందుకు పార్టీ అధిష్టానానికి రుణపడి ఉంటానని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబుకు ప్రత్యేక ధన్యవాదాములు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## నాగవంశం కార్పోరేషన్ డైరెక్టర్‌గా సూరాల!!



ఆనందపురం, నవంబర్ 10, ప్రభాతవార్త:
రాష్ట్ర నాగవంశం వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్‌గా ఆనందపురం మండలంలోని బోని మాజీ సర్పంచ్ సూరాల సత్య వరప్రసాద్ నియమితులయ్యారు. అయన బోని సర్పంచ్‌గా విశేషమైన సేవలు అందించడంతో ఉత్తమ పంచాయితీగా రాష్ట్ర ప్రభుత్వ అవార్డును సాధించారు. అలాగే టిడిపి పార్టీ అభివృద్ధికి విశేషమైన సేవలు అందించారు. దాన్ని గుర్తించిన అధిష్టానం డైరెక్టర్‌గా నియమించింది. ఈ మేరకు ఆయన భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలియజేసారు. సత్యారావును పలువురు పార్టీ నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని వొమ్ము చేయకుండా నాగవంశం సామజిక వర్గం అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.

## తెలుగు సాహిత్యంలో ప్రచండ భాస్కరుడు బ్రౌన్‌ఏయూ
### తెలుగు విభాగంలో ఘనంగా 10వ జయంతి



ఆనందపురం, నవంబర్ 10, ప్రభాతవార్త:
తెలుగు భాషోద్ధారకుడు చార్లెస్ పిలిప్ బ్రౌన్ నవంబర్ 10వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆంధ్ర విశ్వ కళాపరిషత్ తెలుగు శాఖలో బ్రౌన్ 227వ జయంతి జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎ.నరసింహ రావు, తెలుగు శాఖాధిపతిజర్రా అప్పారావు సిపి బ్రౌన్ చిత్రపటాన్ని పూల మాలతో అలకరించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన ఆంధ్ర విశ్వ కళాపరిషత్ తెలుగు శాఖాధిపతి జర్రా అప్పారావు మాట్లాడుతూ, కారుమేఘాలలో మెరుపులాంటి మహానీయుడు సిపి బ్రౌన్.మనుచరిత్ర.. వసుచరిత్ర, భారతం, దశావతార చరిత్ర మొదలైన ఎన్నో గ్రంథాలను సేకరించి పరిష్కరించిన సాహితీ మూర్తి సిపి బ్రౌన్. పేదల పెన్నిధి బ్రౌన్.ఉచిత భోజన సౌకర్యంతో పాఠశాలను ఏర్పాటు చేసిన మానవతావాది. రెండు వేల వేమన పద్యాలు సేకరించి సమాజానికి అందించిన మహోన్నత మూర్తి బ్రౌన్ అని శాఖాధిపతి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎ.నరసింహరావు మాట్లాడుతూ తెలుగు భాషకు ఆయన చేసిన సేవ అద్భుతం, అనన్య సామాన్యం. పేదలకు ఉచిత విద్య భోజన వసతి కల్పించిన ఆదర్శమూర్తి బ్రౌన్ అని చెప్పారు. అరసం ప్రధాన కార్యదర్శి ఉప్పల అప్పలరాజు మాట్లాడుతూ తెలుగు భాషకు సిపి బ్రౌన్ చేసిన సేవలను గుర్చి వివరించి ఒక కవిత కూడా రాసి వినిపించారు. ఎన్నో తెలుగు గ్రంథాలను ఆంగ్లంలో అనువదించాడు అని పేర్కొన్నారు.సిపి బ్రౌన్ జన్మదినాన్ని తెలుగు పండుగలా జరుపుకోవాలి అని సూచించారు. ఆచార్య గజ్జా యోహాను బాబు మాట్లాడుతూ ఒక ఆంగ్లేయుడు తెలుగు భాషకు కృషి చేయటం చెప్పుకోదగ్గ విషయం. నిరంతర నిర్విరామంగా తెలుగు భాషకు కృషి చేసిన సాహితీ మూర్తి అని అన్నారు. డాక్టర్ దామెర వెంకట సూర్య రావు మాట్లాడుతూ 19వ శతాబ్దం తెలుగువారి సాంస్కృతిక జీవనంలో తెలుగు భాష సాహిత్య వికాసంలో చార్లెస్ పిలిప్ బ్రౌన్ అనే ఆంగ్లేయుడు కృషి చిరస్మరణీయం. మన భాషని, మన సంస్కృతిని, మన సాహిత్యాన్ని, మనమే సరైన దృష్టితో పట్టించుకోని రోజుల్లో మరో దేశం మరో మాతృభాష కలిగిన వాడు ఈ దేశ భాషల మీద ఎంతో ప్రేమతో మన తెలుగు నేర్చుకుని సేవ చేయటం మరువలేనిది అని తెలియజేశారు. ఆచార్య వెలమల సిమ్మన్న మాట్లాడుతూ, తెలుగు సాహిత్యంలో ప్రచండ భాస్కరుడు సిపి బ్రౌన్. తెలుగు భాషా సాహిత్యాలకు ఎనలేని గౌరవ స్థానాన్ని తెచ్చిన సాహితీ ఆరాధకుడు సిపి బ్రౌన్ అమూల్యమైన తాళపత్ర గ్రంథాల సేకరణలోను, సంస్కరణలలోను పరిష్కరణలోను, ముద్రణలోను వ్యాకరణ రచనలోను నిఘంటు నిర్మాణములోను, లఘు రచనలు రాయడంలోను, వ్యాసాలు రాయడంలోను, తెలుగు వాచకం రాయడంలోను,లేఖలు రాయడంలోను, తెలుగువారికి ఆదర్శప్రాయుడు సిపి బ్రౌన్ అని ఆచార్య సిమ్మన్న అన్నారు.1825 నాటికి తెలుగు సాహిత్యంలో జీవం లేదు.30 సంవత్సరాలలో తెలుగు భాషా సాహిత్యాలకు కృషిచేసి దాన్ని సజీవం చేశాను అని ఘంటాపదంగా చెప్పిన పరిశోధక పరమేశ్వరుడు సిపి బ్రౌన్ వీరు లేకపోతే ప్రజా కవి వేమన మనకు లేడు అని సిమ్మన్న తన అభిప్రాయం చెప్పుకున్నారు. లండన్ విశ్వవిద్యాలయంలో గౌరవ తెలుగు ప్రొఫెసర్గా పనిచేశారు.బ్రౌన్ ఆంగ్లేయుడైనా పుట్టింది ఇండియాలోనే తెలుగు భాషా సాహిత్యాల వికాసానికి తన జీవితాన్ని అంకితం చేసిన సాహితీ మూర్తి, సాహిత్య సంరక్షకుడు, ప్రాతఃస్మరణీయుడు అని సిమ్మన్న కొనియాడారు. బ్రౌన్ జయంతి ప్రభుత్వం కూడా చేయడానికి ముందుకు రావడం ఆనందదాయకం అని సిమ్మన్న ప్రభుత్వాన్ని అభినందించాడు. ఈ సభకు పి.స్నేహలత స్వాగతం పలుకగా బి...ఆశ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పులపర్తి శ్రీనివాసరావు డాక్టర్ మురారి నాగ కృష్ణవేణి డాక్టర్ మొంద్రు దాసు డాక్టర్ మోకా ప్రతాప్,డాక్టర్ బీర సూర్యనారాయణ, డాక్టర్ లోపింటి గిరీష్ డాక్టర్ రాజులపాటి శివజ్యాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి.. పరిశోధక విద్యార్థి గంట్ల శ్రీనుబాబు విద్యార్థులు, పరిశోధకులు, సాహితీ వేత్తలు, భాషాభిమానులు పాల్గొన్నారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు అంతా కృషి చేయాలి..



గాజువాక,నవంబర్ 10,ప్రభాతవార్త
ఐక్యరాజ్యసమితి ప్రకటించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను ప్రతి దేశం 2030 నాటికి చేరుకోవాలని ఐక్యరాజ్య సమితి ఆశించిందని జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ. పి.ఎస్. భాగ్యలక్ష్మి ్మ అన్నారు. సబ్బవరంలోని ఇండియన్ మారిటైం యూనివర్సిటీ విశాఖపట్నం క్యాంపస్‌లో బి.టెక్ (నేవల్ ఆర్కిటెక్చర్ షిప్ బిల్డింగ్) ద్వితీయ సంవత్సర విద్యార్థుల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల వర్క్ షాప్‌లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని పలు అంశాలపై ప్రశంగించారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను ప్రతి దేశం సాధించాలని, అందుకుగాను ప్రభుత్వాలు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు నిరంతరం కృషి చేయాలని అన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఇండియన్ మేరీ టైం యూనివర్సిటీ విశాఖపట్నం క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య కేశవ దేవ్ అభినందించారు.

## మద్ది అయ్యప్ప సేవాపీఠంలో విజయవంతంగా కొనసాగుతున్న అన్నదానం



పద్మనాభం, నవంబరు 10, ప్రభాతవార్త
మండలంలో మద్దిగ్రామంలో పల్లెగెడ్డ వద్ద సింహాచలం రోడ్డు పక్కన ఉన్న శ్రీదర్మశాస్త అయ్యప్ప సేవా పీఠంలో గురుస్వామి సామవేదం బదిరికావాసు, ఎంపీపీ కె. రాంబాబు ఆధ్వర్యంలో దాతలు సహాయంతో అయ్యప్ప, భవానీ, శివమాలలు ధరించిన స్వాములకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతుంది. అయితే సేవాపీఠంలో 28వ రోజున సోమవారం జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ గిరిబాబు ఆర్థిక సాయంతో స్వాములకు అన్నదానం చేసారు. ప్రతి రోజు మధ్యాహ్నం సుమారు 250 మంది స్వాములకు ఎటువంటి ఆటంకం లేకుండా అన్నదానం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్య నారాయణ, బి.శ్రీను, కె.అప్పలరాజు,అముజూరి అప్పారావు పాల్గొన్నారు.

## సి.ఎం.రమణకు దక్కిన నాగవంశ కార్పోరేషన్ అభివృద్ధి డైరెక్టర్ పదవి



పద్మనాభం,నవంబరు 10, ప్రభాతవార్త
విశాఖపట్నం మహరాణి పేటలో నాగవంశం కి చెందిన దొకర రమణ( సి.ఎం.రమణ)కు రాష్ట్ర నాగవంశ కార్పొరేషన్ అభివృద్ధి డైరెక్టరుగా నియమితిలైనట్లు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేసింది. ఈ మేరకు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, నాగవంశ కులపెద్దలు ఆయనకి పదవీ శుభాకాంక్షలు తెలిపారు. అయితే తాను 1989 నుండి నేటి వరకు టీడీపీలోనే ఉండి పార్టీకి, ప్రజలకు, నాగవంశీయులకు అనేక సేవలందించినందుకు గాను ఈ పదవి ఇచ్చిన సి.ఎం.చంద్రబాబుకి, విశాఖ ఎమ్మెల్యేలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నాగవంశీయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లి పరిష్కారానికి కృషిచేస్తారని అన్నారు. కష్టపడిన కార్యకర్తలను టీడీపీ గుర్తిస్తుందని అనడానికి తనను చెప్పుకోవచ్చనని అన్నారు.

## వైభవంగా శివునికి అన్నాభిషేకం



గాజువాక,నవంబర్10,ప్రభాతవార్త
జీవీఎంసీ 65వ వార్డులో కార్తీక మూడవ సోమవారం సందర్బంగా శివునికి పంచామృతాభిషేకలు, ప్రత్యేక పూజలను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బానోజీ కాలనీ శివాలయంలో వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు మహా శివునికి పంచామృత అభిషేకంతో పాటు, దేశంలో వివిధ నదుల నుండి తెచ్చిన 108 బిందెల నీళ్లతో, పాటు అన్నాభిషేకం చేసి, అన్న సమారాధనలు జరిపించారు. ఈ కార్యక్రమంలో దొడ్ల జగదీష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 86వ వార్డ్‌లో వైద్య కళాశాల ప్రైవేటికరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ



గాజువాక,నవంబర్ 10,ప్రభాతవార్త
జీవీఎంసీ 86వ వార్డులో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. వార్డు వైకాపా అధ్యక్షులు చేగొండి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో కృష్ణానగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు వద్ద నుండి సంతకాలు సేకరించారు. వెలుగుల పరశురాముడు, వాడపల్లి రామచంద్ర రాజు భూపతిరాజు శ్రీనివాసరాజు, చిట్టి బాలకృష్ణ, శ్రీనివాస్ పట్నాయక్, సాయి, పట్నాల రాజు, కరణం ఆదిలక్ష్మి ్మ, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి ఉంటాం




గాజువాక,నవంబర్ 10,ప్రభాతవార్త
గత రెండు రోజులుగా వార్డు నాయకులతో మమేకం లేదని ప్రచారం జరుగుతుందని అది అవాస్తవమని, టీడీపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నామని టీడీపీ నాయకులు చదరం తులసిరామ్ పేర్కొన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ వార్డు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో ఎటువంటి విభేదం లేదని తేల్చి చెప్పారు. వ్యక్తిగత కారణంగానే వార్డ్ నాయకులతో పనిచేయలేనని చెప్పారు. ఈ ప్రక్రియలో ఎవరి ప్రమేయం లేదని పూర్తిగా నా సొంత నిర్ణయం అని తెలియజేశారు, అయితే రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మీద అభిమానంతో, వారి ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా వార్డులో పూర్తిస్థాయి ప్రజల సమస్యలు పరిశీలించి,ప్రతి సంక్షేమ కార్యక్రమాలన్నీ పూర్తిస్థాయిలో యధావిధిగా జరుగుతాయని తెలియజేశారు.

## మెడికల్ కాలేజిలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం



విశాఖపట్నం,నవంబరు 10, ప్రభాతవార్త
విశాఖపట్నం 53 వార్డు పార్టీ కార్యాలయం వద్ద మెడికల్ కాలేజిలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం 53 వార్డు కార్పొరేటర్ భర్కత్ అలీ, వార్డు అధ్యక్షుడు గుజ్జు వెంకట రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, పార్లమెంట్, పార్టీ మండల అధ్యక్షులు,సిటీ నాయకులు, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల సభ్యులు, కార్యకర్తలు ఇతర ప్రజా ప్రతినిధులుతో కలసి వై.యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి పాల్గొన్నారు.

## పద్మనాభం మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు సన్నహాలు



పద్మనాభం, నవంబరు10, ప్రభాతవార్త
మండలంలో పలు గ్రామాలలో ఉన్న రైతు సేవా కేంద్రాలలో ఈ సంవత్సరం ఖరీఫ్ సీజను ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరలో ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభు త్వం సన్నహాలు చేస్తుందని మండల వ్యవసాయ శాఖ అధికారి సింహాచలం అన్నారు. దళారులు, ప్రవేటు వ్యాపార స్తులు, మిల్లర్లు చేతిలో రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని ఆయన అన్నారు. ఈ కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.

## మద్దిగ్రామంలో జనవరిలో అఖిలాంధ్ర సాదుపరిషత్ మహా సభలు

పద్మనాభం, నవంబరు 10, ప్రభాతవార్త
మండలంలో మద్దిగ్రామంలో వచ్చే సంవత్సరం జనవరిలో జరగనున్న అఖిలాంధ్ర సాదు పరిషత్ మహా సభలను విజయవంతం చేయాలని సాదు పరిషత్ అధ్యక్షుడు పరమాత్మ నందగిరి స్వామి అన్నారు. సోమవారం ఆయన జన్మస్థలమైన మద్దిగ్రామం రామాలయంలో గ్రామ పెద్దలతో ఏర్పాటు చేసిన సభల నిర్వాహణ సమావేశంలో ఆయన మాట్లాడారు. జనవరి 23,24,25 వ తేదీలలో ఈ సభలను నిర్వహించడానికి సాదు పరిషత్ పండితులు నిశ్చయించారని, ఈ సభలను రాజకీయాలకు, వర్గాలకు అతీతంగా నిర్వహించాలని ఆయన కోరారు. అలాగే ఈ సభలకు ఆర్థికంగా సహాయ అందించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సభల కరపత్రంను విడుదల చేసారు. ఈ కార్యక్రమంను నిర్వహించడానికి గ్రామ పెద్దలు ముందుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె.రాంబాబు, నాయకులు నగేష్, బి.సత్యనారాయణ, కోటి, కె.సత్యనారాయణ, ఎర్రినాయుడు, రంగయ్య, బుగత శ్రీను, సన్నిబాబు, బుజ్జి, గోవింద్, సన్యాసినాయుడు పాల్గొన్నారు.

## శక్తి యాప్ ఉపయోగములపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)
హార్బర్ సబ్ డివిజన్ ఏసిపి ఎన్ కాళిదాసు ఆదేశాలతో వన్ టౌన్ సీఐ వరప్రసాద్ ఆధ్వర్యంలో

## ప్రభుత్వవైద్యసేవలను పొందుతున్న రామారావుకు పరామర్శ

**రాజవొమ్మంగి, నవంబరు 10, ప్రభాతవార్త**



జడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రిలో జ్వరంతో సోమవారం వైద్యసేవలను పొందుతున్న గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావును పలువురు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొన్నారు. రెండు రోజులు పాటు రామారావు జడ్డంగి ఆసుపత్రిలో వైద్య సేవలను పొందాలని డా. పావని అన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ వడుగుల జ్యోతి, చీడిపల్లి అప్పారావు, గిరిజన సంఘం నాయకులు కుంజం జగన్నాధం, కోండ్ల సూరిబాబు, సి.ఐ.టి.యు మండల కన్వీనర్ తాటితూరి శ్రీనివాస్, జిల్లా నాయకులు పుట్టా రామరాజు, వాల్మీకి సంఘ జిల్లా కార్యదర్శి రాళ్లగడ్డ అర్జున్, వాల్మీకి సంఘ మండల గౌరవ అధ్యక్షులు వజ్రపు అప్పారావు, వెలుగు ఏ. పి. యం నీలి సూరిబాబు, ఉపాధి ఏ. పి. ఓ శ్రీనివాస్, లోదొడ్డి పంచాయితీ కార్యదర్శి హేమశ్రీ పాల్గొన్నారు

## అమ్మవారి ఆలయం వద్ద అయ్యప్ప స్వామి సన్నిధానం పూజ

### - ధారణ ఘోషతో దద్దరిల్లిన ప్రాంగణం

**పాడేరు,నవంబర్ 10, ప్రభాతవార్త**








కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా లోకకళ్యాణం పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఓపెన్ ఆడిటోరియంలో మోద కొండమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఉన్న వంతినీభ రాజబాబు, ఈశ్వరరావు గురుశ్వాముల ఆధ్వర్యంలో గురుస్వాములు వెయ్యాకుల సత్యనారాయణ,ఏడుకొండలు పాడేరులో ఉన్న అయ్యప్ప స్వాముల సహాయ సహకారాలతో శబరిమలై శ్రీ అయ్యప్ప స్వామి వారి మహా సన్నిధానం పూజా కార్యక్రమం సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. శబరిమలైలో కొలువుదీరి ఉన్న అయ్యప్ప స్వామి ఆలయాన్ని భారీ సెట్ గా ప్రత్యేకంగా రూపొందించి వ దాల్ది మంది య్యప్ప స్వాములతో సన్నిధానం పూజ ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణం అయ్యప్ప స్వామి శరణ ఘోషతో దద్దరిల్లిపోయింది. అభిషేకాలతో స్వాముల శారణ ఘోషతో అయ్యప్ప స్వామి పాటలతో మార్మోగింది. సన్నిధానం పూజ కార్యక్రమం అనంతరం స్వామ్ములకు సద్ది(టిఫిన్ అల్పాహారం)హాజరైన భక్తులకు టిఫిన్ నిర్వాహకులు ఏర్పాటు చేసారు. అంతకు ముందు పాడేరు పట్టణంలో అయ్యప్పస్వామి విగ్రహాన్ని స్వాములు ఊరేగింపు నిర్వహించి అయ్యప్ప స్వాములు రంగులు చల్లుకుంటూ మందుగుండు సామాగ్రి కాల్చుతు సన్నిధానం వద్దకు ఊరేగింపుగా వచ్చారు.

## ఈనెల 13న సిపిఐ మండల కార్యవర్గ సమావేశం

**కొయ్యూరు నవంబర్ 10 ప్రభాతవార్త**



ఈనెల 13న మండలంలోని కర్నికపాలెంలో సిపిఐ పార్టీ మండల కార్యవర్గ, సమితి సమావేశం నిర్వహించనున్నట్టు మండల కార్యదర్శి ఉల్లి సూరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారన్నారు. కావున పార్టీ నేతలు కార్యకర్తలు విధిగా పాల్గొనాలని సూరిబాబు కోరారు.

## పదోతరగతి పరీక్ష కేంద్రాల సౌకర్యాలను జిల్లా అసిస్టెంట్ కమీషనర్ తనిఖీలు

**రాజవొమ్మంగి, నవంబరు 10, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలంలో గల నాలుగు పదోతరగతి పరీక్ష కేంద్రాలను సోమవారం జిల్లా అసిస్టెంట్ కమీషనర్ ఆర్ శశికుమార్ పరిశీలించారు. రాజవొమ్మంగిలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల,, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, సింగంపల్లి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలిక ఉన్నత పాఠశాల, ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలిక ఉన్నత పాఠశాల (జడ్డంగి ) పరీక్షా కేంద్రాలను సందర్శించి, పరీక్షా కేంద్రాల చుట్టూ ప్రహరీగోడ, బెంచీలు, లైట్లు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు, త్రాగునీటి సౌకర్యాలుతో బాటు అన్ని సదుపాయాలు క్షుణ్ణంగా పరిశీలించి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తగు సూచనలను ఇచ్చారు. సిడి గ్రేడ్ విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ, పదోతరగతి సిలబస్ అంశాలపై ఉపాధ్యాయులతో చర్చించారు. నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఇప్పటి నుంచే పక్కా ప్రణాళిక సిద్ధం చేసి ఉత్తీర్ణత సాధించే దిశగా విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ కమీషనర్ (పరీక్షలు) ఆర్. శశికుమార్ , యం. ఇ. ఓ సూరయ్యరెడ్డి , ప్రధానోపాధ్యాయులు అరుమిల్లి ఆదిలక్ష్మి, పి. సుబ్రమణ్యేశ్వరి, జంపా రాంబాబు, వారాతి శైలజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటి పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు..

### - ఓవర్ ఆల్ ఛాంపియన్ షిప్ ట్రోఫీ కైవసం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని రేబాక గ్రామం లో ఉన్న రైడ్ అండ్ రైజ్ హైస్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన కరాటే ఛాంపియన్ షిప్ 2025 ఆర్గనైజేషన్ కేవ్ మార్షల్ ఆర్ట్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో స్కూల్ విద్యార్థులు అద్భుతమైన రీతిలో రాణించారు. పోటీల్లో సత్తా చాటి గోల్డ్ మెడల్స్ పన్నెండు సిల్వ మెడల్స్, తొమ్మిది బ్రౌంజ్ మెడల్స్, ఆరు, మూడు కరాటేలో కాతా,కుమిటే, టీంఖాతా అనే మూడు విభాగాల్లో విజయం సాధించారు. ఆల్ ఛాంపియన్ షిప్ ట్రోపిని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భగా స్కూల్ కరెస్పాండంట్, ప్రిన్సిపాల్ శిక్షణ ఇచ్చి ఇన్ని పతకాలు సాధించడానికి ముఖ్య కారకులు అయిన పి.శివకుమార్ మాస్టారును అభినందించారు. పిల్లలు భవిష్యత్తులో మరెన్నో మెడల్స్, బహుమతులను సాధించి ఉన్నతమైన స్థానంలో ఉండాలని కొనియాడారు. కరాటీ పోటీల్లో అద్భుత మైన ప్రదర్శన కనబరచి నందుకు పిల్లల తల్లితండ్రులు కూడా చాలా ఆనందాన్ని వ్యక్తపరచారు. మారు మూల గ్రామంలో స్కూల్ తరుపున విద్యతో పాటు అన్ని రంగాల్లో శిక్షణ ఇప్పిస్తూ పిల్లల అన్ని రంగాల్లో రాణించేటట్లు కృషిచేసిన రైడ్అండ్రైజ్ యాజమాన్యాన్ని గ్రామ స్తులు, తల్లితండ్రులు అభినందించారు.



## సర్వసభ్య సమావేశంలో హైడ్రో పవార్ ప్రాజెక్ట్‌పై చర్చ జరపాలి

**హుకుంపట, నవంబర్ 10,ప్రభాతవార్త**



మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన సర్వాసభ్య సమావేశంలో,హైడ్రో పవర్ ప్రాజెక్ట్, అనుమతులను వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా హైడ్రో పవర్ వ్యతిరేక పోరాట కమిటీ కో కన్వీనర్లు టి క్రిష్ణరావు,బి కృష్ణంరాజు మాట్లాడుతూ, ఆదివాసుల ప్రత్యేక హక్కులను చట్టాలను తుంగలోతొక్కి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏకపక్షంగా హైడ్రో పవర్ ప్రోజెక్టు నిర్మాణానికి అనుమతులు ఇచ్చి ఉందాని వారు తెలియజేసారు. ప్రభుత్వం పవార్ ప్రజెక్ట్ కోసం ఆదివాసుల అభీష్టానానికి వెతిరేకంగా, 2,13,51,జీవోలను కూడా విడుదల చేసిఉందన్నారు. ఈ జీఓలు 1/70 చట్టానికి, పేసా చట్టానికి మరియు 1996 అటవీ హక్కుల చట్టానికి విరుద్ధం అన్నారు. వీటిపై ఇప్పటికే ప్రభావిత ప్రాంతాల ఆదివాసీలు జిల్లా వ్యాపితంగా ఉద్యమలు చేపడుతున్నారని గుర్తు చేశారు, అనేక నిరసన ప్రదర్శనలు ఆందోళనలు కూడా చేపడున్నారన్నారు. అందులో భాగంగానే ఈరోజు జరుగుతున్న సర్వసబ్య సమావేశంలో, పవర్ ప్రాజెక్ట్ అనుమతులు జీఓ లు రద్దుచేయాలని తీర్మానం చేయాలని కోరుతూ మెమోరాండం అందజేయడం అయ్యిందన్నారు. పవార్ ప్రాజెక్ట్ నిర్మాణానికి వ్యతిరేకంగా తీర్మానం చేయాలని కోరారు, ఈ కార్యక్రమానికి గిరిజన సంఘం మండల అధ్యక్ష యార్యదర్శులు వి లక్ష్మణ్ రావు టి అప్పలకొండపడల్ వంశీ పోరాటకమిటి నాయకులు ఎస్ పరశురం, ఎం రామకృష్ణ,కె బాలరాజు టి కొండలరావు,పి అరుణ్ కుమార్ ఎం శోభన్ మజ్జి తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలపై నోటీసులు జారీ చేయండి..

### - ఉల్లంఘిస్తే చర్యలు.. ఎంపిడిఓ

**రాజవొమ్మంగి, నవంబరు 10, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండల కేంద్రంలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి భవనాలు కడుతున్న వారికి తక్షణమే నోటీసులు జారీ చేయాలని పంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు. అప్పటికీ నిలుపుదల చేయకపోతే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు అన్నారు. సోమవారం రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్‌తో ఎంపిడిఓ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మండలంలో 4,206 బంగారు కుటుంబాల దత్తతలో ఇంకా మిగిలిన 1,786 కుటుంబాల దత్తతపై దృష్టి సారించాలన్నారు. ప్రతీ గ్రామంలో ఉన్న చెత్త సంపద కేంద్రాలను వినియోగంలోకి తేవాలన్నారు. జ్వరాలు ఎక్కువగా ఉన్న కింద్ర, లబ్బర్తి, లాగరాయి, చిన్నయ్యపాలెం గ్రామాల్లో వారానికి ఒకసారి పాగింగ్ చేయాలని పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. త్రాగునీటి పథకాలను ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వ రరావు, హౌసింగ్ ఏ. ఇ అడపా శ్రీకాంత్, పంచాయితీ కార్యదర్శులు, వీఆర్వోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## కొమరాపురంలో మెడికవర్ ఉచిత వైద్యశిబిరం

**రాజవొమ్మంగి, నవంబరు 10, ప్రభాతవార్త**






వాతంగి పంచాయితీ కొమరాపురం గ్రామ సమీపంలో సోమవారం విశాఖపట్నం (వెంకోజీపాలెం) మెడికవర్ హాస్పిటల్, విజయనగరం పుష్పగిరి కంటి ఆసుపత్రి సంయుక్తంగా ఏ. బి కాలనీ కి చెందిన డా. శేషగిరి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించి మందులను ఇచ్చారు. 400 మందికి డా. హర్ష, డా. భాగ్య రాజ్‌లు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఇ.సి.జి., బి.పి, సుగర్, గైనిక్ సమస్యలపై పరీక్షలను ఉచితంగా చేశారు. పుష్పగిరి ఆసుపత్రి డా.యం. ఎస్. ఎల్. రాజు 15 మందికి కంటి సమస్య రోగులకు వైద్యపరీక్షలను చేశారు. ఈ కార్యక్రమం లో డా. హర్ష, డా. భాగ్యరాజ్, డా. యం. ఎస్. ఎల్ రాజు, కో ఆర్డినేటర్లు శివకుమార్, నాయుడు, కిరణ్, మురళి, స్థానిక పెద్దలు చేదులూరి నాగు, జుర్రా జాన్ బాబు, కె. చిన్నరమణ, పి. అప్పారావు, 450 మంది పాల్గొన్నారు.

## భక్తులతో పోటెత్తిన శివాలయాలు

**పాడేరు,నవంబర్ 10, ప్రభాతవార్త**





కార్తీక మాసం మూడవ సోమవారం శివాలయాలకు భక్తులు పోటెత్తారు. పాడేరు పట్టణంలో ఉన్న, గిరి కైలాస క్షేత్రం శ్రీ ఉమానీలకంటేశ్వరా ఆలయానికి, త్రిలింగేశ్వర ఆలయానికి, పాతపాడేరు శివాలయానికి భక్తులు బారులు తీరారు. దీంతోహర హర మహాదేవ శంభో శంకర...ఓం నమశ్శివాయ అంటూ భక్తులతో శివాలయాలు మార్మోగాయి. పాడేరు గిరీకైలాస క్షేత్రంలో ఉమ్మడి విశాఖ జిల్లా ఛైర్పర్సన్ జల్లిపల్లి శుభద్ర, మూర్తి దంపతులు, పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అఖండ దీపారాధన లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ ఉమానీలకంటేస్వర స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తులు తెల్లవారు జామునుంచే ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడవ సోమవారం స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు అలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు, ధర్మకర్త మండలి సభ్యులు సిహెచ్ రమాదేవి, ఆలయ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం, ఉపాధ్యక్షులు కొట్టగుల్లి రామారావు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

## పంచాయితీల్లో జరిగే అభివృద్ధి పనులు ప్రజాప్రతినిధులకు తెలిపాలి

### - ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర

**హుకుంపేట, ప్రభాతవార్త**



పంచాయతీల్లో జరిగే అభివృద్ధి పనులు పథకాలు స్థానిక ప్రజా ప్రతినిధులుకు తెలియకుండా అధికారులు చేయటం మానుకోవాలని జడ్పీచైపర్సన్ సుభద్ర పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యతిథిగా ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీల్లో గ్రామాల్లో జరిగే అబివృద్ధి పనులపై స్థానిక నాయకులకు సమాచారం లేకుండా అధికారులు పాల్గొన్ని ప్రజలకు నేరుగా అందిస్తున్నారని దీనిని మార్చుకోవాలని కోరారు. ఏ పార్టీ చెందిన నాయకుడు ఉన్న తన గ్రామంలో జరగే "పనులపై సమాచారం అనేది తప్పకుండా ఉండాలని పేర్కొన్నారు. వెలుగుశాఖ ద్వారా ప్రజలకు అందే పథకాలు నాయకులు తెలియటం లేదని తెలిపారు. వెలుగుశాఖలో రాష్ట్ర పథకాలు కంటే కేంద్రం అధికంగా అందిస్తుందని వాటిని ప్రతి గిరిజనుడికి అందిస్తే పేదవాడు ఉండరని దీనిని అధికారులు ప్రజలకు వివరించటం లేదని ఆసహనం వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థలో విద్యార్థులకు విద్యాతో పాటు క్రమశిక్షణ నేర్పించాలని కోరారు. విద్యార్థికి ఎంత విద్యా ఉన్న క్రమశిక్షణ లేని విద్యా శూన్యం అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులు మత్తు పదార్థాలు, బైట తీరుగులకు అధికంగా మక్కువ చూపిస్తున్నారని ఉపాధ్యాయులా ఏటీడబ్ల్యూవోలు పట్టించుకోవాలని అదేశించారు. ఎన్ఆర్జీఎస్, పంచాయతీరాజ్, ట్రైబుల్ వెల్ఫ్ శాఖలు అధికారులు వచ్చిన పథకాలు రహదార్ల నిర్మాణాలు నాయకులతో సంబంధం లేకుండానే పనులు చేస్తున్నారని దీనిపై ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ రాజుబాబు, ఎంపీడీవో రమాదేవి, ఏవో సన్యాసిరావు సర్పంచలు, ఎంపీటీసీలు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పదోతరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

### - జిల్లా అసిస్టెంట్ కమిషనర్( ఎగ్జామ్స్) శశికుమార్

**కొయ్యూరు, నవంబర్ 10, ప్రభాతవార్త**




2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి 2026 లో నిర్వహించే పదో తరగతి పరీక్షల నిర్వహణకు పగడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్టు జిల్లా అసిస్టెంట్ కమిషనర్( ఎగ్జామ్స్) శశి కుమార్ తెలిపారు. సోమవారం ఆయన మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల (బాలురు1), రాజేంద్రపాలెం బాలికల ఆశ్రమ పాఠశాలలను సందర్శించి, తరగతి గదులను, పరీక్ష నిర్వహణకు అవసరమైన సౌకర్యాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈఓ2 ప్రసాద్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్చార్జిహెచ్ఎం గాంధీ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాడేరు ఆర్టిసికి కొత్త బస్సులు మంజూరు చేయండి

### - మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు విజ్ఞప్తి

**గూడెం కొత్త వీధి, నవంబర్ 10, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా పూర్తిగా అటవీ మరియు ఆదివాసీ గిరిజన ప్రాంతం కావడంతో, ప్రజల రవాణా సౌకర్యాల కోసం పాడేరు ఆర్టీసీ డిపోకు కొత్త బస్సులు మంజూరు చేయాలని మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులను కోరారు. ఈ మేరకు ఆయన "రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి"కి పంపిన లేఖలో, ప్రస్తుతం పాడేరు డిపో నుండి సుదూర ప్రాంతాలకు నడుపుతున్న బస్సులు పాతవిగా మారి తరచుగా మార్గమధ్యంలో ఆగిపోతున్నాయని పేర్కొన్నారు. దీని వల్ల ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలోని 98 శాతం ప్రయాణీకులు పేద వర్గాలకు చెందినవారని, వారి రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకొని పాడేరు డిపోకు తగినన్ని కొత్త బస్సులు కేటాయించాలని, అదనంగా మరికొన్ని ముఖ్యమైన మార్గాలకు బస్ సేవలు ప్రారంభించాలని బాలరాజు లేఖలో కోరారు.

## మాడెంలో జన గణన ప్రీ టెస్ట్ పరిశీలన

**గూడెం కొత్త వీధి, నవంబర్ 10, ప్రభాతవార్త**



గూడెం కొత్తవీధి మండలం, దామనాపల్లి పంచాయతీ పరిధిలోని మాడెం గ్రామంలో జనగణన ప్రీటెస్ట్ కార్యక్రమం అమలును తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాన్ని సందర్శించి, జనగణన కార్యక్రమం ద్వారా లభించే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. తహసీల్దార్ అన్నాజీ రావు మాట్లాడుతూ, "దేశ అభివృద్ధికి సరైన గణాంకాలు చాలా కీలకం. అందుకే ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి సమాచారం ఖచ్చితంగా అందించాలి" అని అన్నారు. గ్రామ ప్రజలు జనగణన సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుందేరి రామకృష్ణ, వీఆర్వో తగ్గి రామారావు, జనగణన సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాఫీ కార్మికులకు కనీస వేతనం అమలు: సత్యాంజనేయ

### - కాఫీ కార్మికుల విజయం - కాఫీ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ

**పాడేరు,నవంబర్ 10, ప్రభాతవార్త**



ఏ.పీ.ఎఫ్.డి.సి అధికారులతో కాఫీ కార్మికుల సమస్యలపై విశాఖ ఏ.పీ.ఎఫ్.డి.సీ. కాఫీ వర్కర్స్ యూనియన్ (ఏ.ఐ.టి.యు.సి. అనుబంధం)తో చింతపల్లి డివిజనల్ మేనేజర్ కార్యాలయం వద్ద చింతపల్లి, పాడేరు, ఆర్.వి.నగర్, నర్సీపట్నం ల డివిజన్ మేనేజర్ల తో చర్చలు జరిగాయి. ఈ చర్చల్లో విశాఖ ఏ.పీ.ఎఫ్.డి.సీ. కాఫీ వర్కర్స్ యూనియన్ (ఏ.ఐ.టి.యు.సి. అనుబంధం) గౌరవ అధ్యక్షులు కె.సత్యాంజనేయ పాల్గొని మాట్లాడుతూ గతంలో కాఫీ పండ్ల సేకరణ చేసే కార్మికులకు రోజు కూలీ 320.99 పైసలు ఇచ్చేవారని అయితే గతంలోని కూలి రేట్లు కనీస వేతన పెంచాలని అనేక దఫాలుగా ఏ.ఐ.టి.యు.సి. పోరాటాలు నిర్వహించిందని ఆ పోరాటాల ఫలితంగా కనీస వేతనం 350.82 పైసలు పెరిగిందని అన్నారు. అయితే నాలుగు డివిజన్ల మేనేజర్లు కూడా కనీస వేతనం అమలు చేస్తామని తెలియజేయడంతో యూనియన్ తో జరిగిన చర్చలు సఫలమయ్యాయని సత్యాంజనేయ అన్నారు. అలానే ప్రమాదవశాత్తు చనిపోతే 2 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇస్తామని చెప్పటం జరిగిందని అన్నారు. పి.ఎఫ్. ఖాతాలు సంబంధించి కొన్ని సాంకేతిక లోపాల వలన పి.ఎఫ్ డబ్బులు కట్ అవ్వటం లేదని అన్నారు. ఆయొక్క సాంకేతిక లోపాలను సరి చేయుటకు డివిజనల్ కార్యాలయంకు కార్మికులు వచ్చినట్లయితే అవి సరిచేసి పి.ఎఫ్. కట్టయ్యే విధంగా చూస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. అలానే కాఫీ పండ్ల సేకరణ రేటు ఒక కిలో కు 6 రూపాయల 66 పైసలకు పెంచుతున్నామన్నారు. అలానే 4 వేల హెక్టర్లకు గాను 18 మంది మాత్రమే హెల్పేర్లు ఉన్నారని ఇన్ని హెక్టార్లు ఇంత తక్కువ మంది తో సాధ్యపడదని సత్యాంజనేయ అన్నారు. 4 వేల హెక్టార్లుకు సరిపడ హెల్పర్ల పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేయగా ఉద్యోగ నియామకాల పై ఉన్నత స్థాయి అధికారులకు గతం నుండి తెలియపరచటం జరిగిందని కచ్చితంగా త్వరలో హెల్పేర్ల ఉద్యోగాలు కూడా భర్తీ అవుతాయని డివిజనల్ మేనేజర్లు తెలియపరచటం జరిగిందని అన్నారు. ఈ చర్చల కార్యక్రమంలో జీ.కృష్ణ బాబు (పాడేరు), రత్నా దీప (చింతపల్లి), త్రిమూర్తుల రెడ్డి(ఆర్.వి. నగర), సత్యం (నర్సీపట్నం) డివిజనల్ మేనేజర్లతోపాటుగా అసిస్టెంట్ ఎస్టేట్ మేనేజర్స్, ఏ.ఐ.టి.యు.సి. యూనియన్ నాయకులు అమర్, సత్తిబాబు, దేవరాజు, భీమలమ్మ, ఉదయ్, కుమార్, టిసుబాబు, చినప్పన్న, సురేష్, భీమరాజు, తౌడయ్య, నరసింహమూర్తి, కాంతామణి తదితరులు పాల్గొన్నారు.

## పీఎం జన్మన్ ఇండ్ల బకాయిలు తక్షణమే చెల్లించాలి

### - ఆదివాసి గిరిజన సంఘం

**హుకుంపేట, నవంబరు 10,ప్రభాతవార్త**




మండలం పీఎం జన్మన్ బిల్లులు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో సోమవారం ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో బారి ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. గిరిజన సంఘం కార్యాలయం నుండి స్థానిక తహసీల్దారు కార్యాలయం వరకు చేపట్టిన ర్యాలీలో,పీఎం జన్మన్ ఇండ్ల బకాయిలు తక్షణమే చెల్లించాలనీ, ప్రభుత్వం పెంచిన లక్ష రూపాయలు, ఉపాధి హామీ పథకం నుండి రావలసిన పెండింగ బలులు ఇవ్వాలని, అర్హులైన గిరిజనులు అందరికీ గృహాలు మంజూరు చేసి వాటిని నిర్మాణ అనుమతులు జారీచేయాలని, బిల్లులు చెల్లించడంలో అధికారుల చేతివాటం(లంచాల)విడనాడాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు, తహసీల్దారు అందుబాటులో లేకపోవడంతో ఇంచార్జ్ అధికారి కృష్ణకుమారి కి మెమొరాండం అందజేశారు. అనంతరం గిరిజన సంఘం అద్యక్ష కార్యదర్శులు తాపుల క్రిష్ణరావు పాంగి సోమన్న మీడియాతో మాట్లాడుతూ పీఎం జన్మన్ గృహల బిల్లులు చెల్లించడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. కొత్త ఇల్లు నిర్మాణం కోసం ఉన్న ఇల్లు తీసేసిన గిరిజనులు చిన్న చిన్న గుడిసెలు వేసుకొని కాలం గడుపుతిన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మొన్న కురిసిన మెంథా తుఫానులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. తక్షణమే పెంచిన లక్ష రూపాయలు లబ్ది దారుల ఖాతాలో జమచేయాలన్నారు. ఉపాధి హామీ పథకం నుండి రావలసిన డబ్బు ఇప్పటికీ ఒక్క రూపాయికుడా ఇవ్వలేదన్నారు. పూర్తైన ఇండ్లకు సైతం బిల్లులు చెల్లించకడం దారుణం అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లబ్ధిదారులకు రావలసిన మొత్తం బకాయిలు తక్షమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అర్హులైనవారందరికీ కొత్త ఇండ్లు మంజూరు చేయాలన్నారు లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామన్నారు ఈ కార్యక్రమానికి సోమన్న, పాలకొండ పడాల్ తోపాటు వివిధ గ్రామాలకు చెందిన పీఎం జన్మన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## 94 మంది మహిళలకు రూ.8.6 కోట్లు శ్రీనిధి రుణాలు: మేనేజర్ కృష్ణ

**రాజవొమ్మంగి, నవంబరు 10, ప్రభాతవార్త**



ఆరు మండలాల్లో 994 మంది మహిళలకు రూ. 8.6 కోట్లు శ్రీ నిధి రుణాలను ఇవ్వడం జరిగిందని మేనేజర్ కృష్ణ తెలిపారు. అడ్డతీగల మండలంలో 423 మందికి రూ. 2.68 కోట్లు, గంగవరం మండలంలో 145 మందికి రూ. 96 లక్షలు, దేవీపట్నం మండలంలో 59 మందికి రూ. 49లక్షలు, మారేడుమిల్లి మండలంలో 19 మందికి రూ. 17 లక్షలు, రాజవొమ్మంగి మండలంలో 101మందికి రూ 89 లక్షలు, రంపచోడవరం మండలంలో 247 మందికి రూ. 1.85 కోట్లు రుణాలను ఇవ్వడం జరిగిందన్నారు. రూ. 24 కోట్లు రుణ లక్ష్యానికి రూ. 8.6 కోట్లు ఇచ్చామని వివరించారు. ఈ కార్యక్రమంలో సీసీలు రామకృష్ణ, చిలకమ్మ, రాజశేఖర్ పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
మంగళవారం 11, నవంబర్ 2025






# శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేసిన దేవస్థానం యంత్రాంగం.. ఈ నెల 21 నుంచి వచ్చే నెల 19 వరకు అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు**

8లో

# ఏపీకి దిశ నిర్దేశం చేయనున్న భాగస్వామ్య సదస్సు

**ఏపీలో అపారమైన ల్యాండ్ బ్యాంక్.. ఖనిజ సంపద కూడా.. సింబయోసిస్ సంస్థ అధినేత, రుషికొండ ఐటీ సెజ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఓ.నరేష్ కుమార్**



ప్రభాతవార్త విశాఖపట్నం

విశాఖ నగరంలో ప్రతిష్టాత్మకంగా సిఐఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భాగస్వామ్య సదస్సు 2025 ఆంధ్రప్రదేశ్‌ను దిశా నిర్దేశం చేయనుందని సింబయోసిస్ సంస్థ అధినేత, రుషికొండ ఐటీ సెజ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఓ.నరేష్‌కుమార్ అభిప్రాయపడ్డారు. 40 విదేశాల నుంచి దాదాపు 300కు పైగా ప్రతినిధులు హాజరవుతున్న ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం పెట్టుబడుల ఆకర్షణ అని అన్నారు. రూ.పది లక్షల కోట్ల పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్‌కు రావాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సమ్మిట్‌ను ఈనెల 14, 15 తేదీల్లో నిర్వహిస్తు న్నదని వివరించారు. గడిచిన ఏడాదిన్నర కాలంలో భాగస్వామి సదస్సు ద్వారా రూ.10 లక్షల కోట్ల పెట్టుడులు 8లో

# సీఐఐ సదస్సుకు పకడ్బందీ ఏర్పాట్లు

**విశాఖలో జరగనున్న సీఐఐ సదస్సుద్వారా 410 ఒప్పందాలు.. రూ.9.76 లక్షల కోట్ల పెట్టుబడులు ..7.48 లక్షల ఉద్యోగాలే ధ్యేయం.. రాష్ట్ర అభివృద్ధి కోసం చురుగ్గా అడుగులు వేస్తున్న ప్రభుత్వం**



(ప్రభాతవార్త..విశాఖపట్నం)

ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖలో జరగనున్న సీఐఐ సదస్సు రాష్ట్ర యువత బంగారు భవితకు వేధిక కానుంది. ఈ సదస్సు ద్వారా 410 ఒప్పందాలు, రూ. 9.76 లక్షల కోట్ల పెట్టుబడులు, 7.48 లక్షల ఉద్యోగాలు వస్తాయి. ఈ సీఐఐ సదస్సులో 112 పరిశ్రమలకు ప్రారంభోత్సవాలు చేయనున్నారు. సదస్సుకు 45 దేశాల నుంచి సుమారు 300 మంది ప్రతినిధులు, 200 మంది భారత అగ్రశ్రేణి సంస్థల సీఈవోలు, పలువురు కేంద్ర మంత్రులు 8లో

# మధురవాడకు ల్యాండ్ మార్క్‌గా చంద్రంపాలెం ఫుట్ ఓవర్ బ్రిడ్జి

**ఆర్నెల్లలో అందుబాటులోకి తీసుకురావాలన్న గంటా**



8లో

# ఆకర్షణీయంగా నగరాభివృద్ధి, సుందరీకరణ పనులు

**విశాఖపట్నం నవంబర్ 10, ప్రభాతవార్త:**

విశాఖ నగరంలో చేపట్టే అభివృద్ధి, సుందరీకరణ పనులు జరుగనున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు కోసమే కాకుండా, రానున్న వివిధ కార్యక్రమాలకు సిద్ధంగా ఉండేటట్లు దీర్ఘకాలం ఉండేలా ప్రణాళికలతో అభివృద్ధి, సుందరీకరణ పనులు చేపట్టడం జరిగిందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన ఆర్కే బీచ్‌లో ఎక్కువ కాంతి వచ్చే విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసేందుకు బీచ్ సాండ్ పోల్స్ నిర్మాణ పనులను, పార్క్ హోటల్, సిరిపురం జంక్షన్ ల మీదుగా ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్ వరకు జరుగుతున్న రోడ్లు, ఫుట్ పాతులు, పెయింటింగులు, లైటింగ్, పచ్చదనం, అభివృద్ధి, సుందరీకరణ పనులను సుడిగాలి పర్యటన చేసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసి మంగళవారం (11వ తేదీ) నాటికి అన్ని పనులు పూర్తిచేసే సిద్ధం చేయాలన్నారు. ఈ పరిశీలన అనంతరం భాగస్వామ్య సదస్సు పనులపై విలేకరులతో మాట్లాడారు. నగరంలో చేపడుతున్న అభివృద్ధి, సుందరీకరణ పనులు సిఐఐ భాగస్వామ్య 8లో



**దీర్ఘకాలిక పద్ధతినగా చర్యలు.. ఇప్పటికే 95 శాతం పనులు పూర్తి : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**

# అట్టహాసంగా నిర్వాసితుల ఇల్లు నిర్మాణాలకు భూమి పూజ

(నక్కపల్లి, ప్రభాతవార్త)

ఏపీఐఐసి భూసేకరంలో భాగంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ద్వారా గృహాలు కోల్పోయిన నిర్వాసితులకు మండలంలోని పెద్ద బోధిగలం రైల్వే ట్రాక్ సమీపంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక లేఔట్‌లో నిర్వాసితులకు నూతనంగా గృహాలు నిర్మించుకునేందుకు సోమవారం వేదమంత్రాలు నడుమ భూమి పూజ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. నిర్వాసితులకు బోధిగల్లం వద్ద కేటాయించిన ఇండ్ల స్థలాలు చూసి సంతోషం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన మహిళలు ముందుగా భూమి పూజ కార్యక్రమానికి వచ్చిన జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్‌కు ఘనంగా స్వాగతం పలికారు. లేఔట్‌కి 8లో



**జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌కు స్వాగతం పలికిన మహిళలు**

**వేసవి నాటికి పూర్తి చేయాలనే లక్ష్యం: కలెక్టర్ "విజయ కృష్ణన్"**

# ఢిల్లీలో పేలుడు.. విశాఖలో హైఅలర్ట్

**ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్, టూరిస్ట్ ప్రాంతాలు, లాడ్జిలు, హోటళ్లలో విస్తృత తనిఖీలు**



8లో

# అఖిల భారత తపాలా టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభం





(ప్రభాతవార్త..విశాఖపట్నం)

తపాలా శాఖ ఆధ్వర్యంలో 40వ అఖిల భారత తపాలా టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ సోమవారం నగరంలోని ఎం.వి.పి కాలనీ, ఎస్3 స్పోర్ట్స్ అరేనాలో ప్రారంభమైంది.ఈ టోర్నమెంట్ ను చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్, ఆంధ్రప్రదేశ్ సర్కిల్ కుమారి బి.పి. శ్రీదేవిముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అర్జున అవార్డు గ్రహీత (వెయిట్ లిఫ్టింగ్) నీలంశెట్టి లక్షి ్మ విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోస్టుమాస్టర్ జనరల్, విశాఖపట్నం రీజియన్ వి.ఎస్.జయశంకర్ కూడా పాల్గొన్నారు. దేశంలోని 14 తపాలా సర్కిళ్లకు చెందిన మొత్తం 129 మంది క్రీడాకారులు ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, తమిళనాడు, గుజరాత్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, తెలంగాణ, ఛత్తీస్ గఢ్, అసోం, ఝూర్ఖండ్, పంజాబ్, ఆంధ్రప్రదేశ్ సర్కిళ్ల నుండి పురుషులు, మహిళల విభాగాల్లో పాల్గొంటున్నారు.కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు, క్రీడాకారులను 8లో

# దయనీయ స్థితిలో గుల్లలపాలెం జీవీఎంసీ రిఫరల్ హాస్పిటల్

**అర.. కొర.. వైద్యసేవలతో రోగుల ఇక్కట్లు.. దత్తతకిస్తే రూ.10లకే మెరుగైన వైద్యం అందిస్తామంటున్న కోరమాండల్.. ఫర్టిలైజర్ ప్రతిపాదనకు పచ్చజెండా ఊపిన ఎమ్మెల్యే గణబాబు.. ఓ కార్పొరేటర్ అడ్డంకులతో కౌన్సిల్‌లో ఆగిన ప్రతిపాదన**




8లో

# విశాలాక్షి నగర్‌లో దారుణం

**కొడుకును హతమార్చిన తండ్రి..! భార్య ఫిర్యాదితో ఆలస్యంగా వెలుగులోకి...**

**ఆరిలోవ, నవంబర్ 10, ప్రభాతవార్త**

చిన్నప్పటి నుంచి అల్లారు ముద్దుగా పెంచుకున్న కొడుకుని కన్న తండ్రి హతమార్చిన ఘటన విశాలాక్షి నగర్ పరిధిలోగల చలపతి నగర్‌లో చోటుచేసుకుంది. మృతుడు భార్య ఇచ్చిన ఫిర్యాదుతో ఆలస్యంగా ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. ఆరిలోవ సీఐ హెచ్.మల్లేశ్వరరావు ఇచ్చిన వివరాలు ప్రకారం... ఎల్దూతి ప్రసాద్ (36) అనే వ్యక్తికి ఏడేళ్ల క్రితం రాజీతో వివాహం జరిగింది. వీరు కృష్ణలంక విజయవాడలో నివాసం ఉండేవారు. వీరికి ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. అయితే 8లో



# ఘనంగా ముగిసిన కెనరా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ జాతీయ మహాసభలు






8లో

## చిరంజీవ చిత్రం సూపర్ హిట్ అవుతుంది : హీరో రాజ్ తరుణ్




విశాఖపట్నం, నవంబర్ 10 ప్రభాతవార్త

రాజ్ తరుణ్ తాజా చిత్రం చిరంజీవి ఇటీవల విడుదలై మంచి విజయాన్ని అందుకుంది ఈ నేపథ్యంలో విజయయోత్సవ కార్యక్రమం విశాఖలో జరిగింది. ఈ సందర్భంగా బీచ్ రోడ్‌లో ఓ హోటల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హీరో రాజ్ తరుణ్ మాట్లాడుతూ ఆహాతో మంచి అనుబంధం ఉంది అని చెప్పారు. లాక్ డౌన్ టైమ్‌లో చేసిన ఒరేయ్ బుజ్జిగా ఆహాలో స్ట్రీమింగ్ అయ్యింది అన్నారు. ఇప్పుడు చిరంజీవ మూవీ ఈ నెల 7న రిలీజ్ అయింది ఆహా సబ్ స్క్రైబ్ చేసుకుని ఈ సినిమాను చూడాలని కోరుతున్నా. సినిమాకు అందరం కష్టపడతాం అని చెప్పారు. అభి డైరెక్టర్‌గా మా అందరి కంటే ఎన్నో రెట్లు ఎక్కువ కష్టపడ్డాడు మంచి హిట్ దక్కించుకునేందుకు అతను అన్ని విధాలా అర్హుడు అన్నారు. ఈ సినిమాలో నాతో పాటు కిరీటి, సంజయ్ కృష్ణ.. ఇలా మంచి కోస్టార్స్ నటించారు. వాళ్లందరితో నటించడాన్ని ఎంజాయ్ చేశాను అన్నారు. డైరెక్టర్ అభినయ కృష్ణ మాట్లాడుతూ 23 ఏళ్లుగా ఇండస్ట్రీలో జర్నీ చేస్తున్నాను. పది పన్నెండేళ్ల నుంచి దర్శకుడిగా ప్రయత్నాలుర్ చేస్తున్నాను అని తెలిపారు.

## నవ్వుల బంతి భోజనంలా సినిమా హీరో తిర్వీర్ ఆనందం

విశాఖపట్నం, నవంబర్ 10 ప్రభాతవార్త



రాహుల్ శ్రీనివాస్ దర్శకత్వంలో తిరువీర్, టీనా శ్రావ్య జోడీగా మాస్టర్ రోహన్ కీలక పాత్రలో నటించిన చిత్రం ఖిది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షోఖి. సందీప్ అగరం, అస్మితా రెడ్డి బాసిని నిర్మించారు. కల్పనా రావు సహ నిర్మాతగా వ్యవహరించిన ఈ సినిమా శుక్రవారం విడుదలై హిట్ టాక్‌ని సంపాదించుకుంది. ఇటీవల కాలంలో వచ్చిన బెస్ట్ కామెడీ చిత్రమిదని సినిమా చూసిన ప్రేక్షకులు చెబుతున్నారు. సోషల్ మీడియాలోనూ ఈ సినిమాపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. దీంతో ఈ సినిమాకు బుకింగ్స్ నెమ్మదిగా పెరుగుతున్నాయి అన్నారు. బుకింగ్స్ పెరగడం పట్ల హీరో తీర్వీర్ ఆనందం వ్యక్తం చేశాడు

## సిసి రోడ్ల నిర్మాణానికి నగర మేయర్ శంకుస్థాపన



విశాఖపట్నం నవంబర్ 10 ప్రభాతవార్త

నగరంలోని ప్రతీ వార్డ్‌ను పార్టీలకతీతంగా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జీవీఎంసీ 4వ జోన్ 28 వార్డు పరిధిలో జీవీఎంసీ నిధులతో సుమారు 39.49 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణానికి తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి వార్డును పార్టీలకతీతంగా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విశాఖను ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని, ఈనెల 14, 15 తేదీల్లో సిఐఐ భాగస్వామ్య సదస్సు ద్వారా అనేక పెట్టుబడుల ఒప్పందాలను కుదుర్చుకుంటుందని, తద్వారా అనేక వేలమందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. 28వ వార్డులోని భానోజీ నగర్, రామనగర్ లలో ప్రజల అవసరం మేరకు సుమారు రూ .39.49 లక్షల జీవీఎంసీ నిధులతో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. అనంతరం తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ విశాఖ అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, తూర్పు నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాలను సమదృష్టితో అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రామనగర్‌లో సుమారు రూ.19.85 లక్షలతో సిసి రోడ్డు, భానోజీ నగర్‌లో సుమారు రూ.19.64 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లా అప్పలకొండ, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, ఉపకార్య నిర్వాహక ఇంజనీరు వెంకటేశ్వరరావు, సహాయక ఇంజనీరు పల్లా దుర్గారావు, నక్క రామకృష్ణ, ఇతర జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియం పనుల పురోగతిని పరిశీలించిన నగర మేయర్

విశాఖపట్నం నవంబర్ 10 ప్రభాతవార్త



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియం, పునర్నిర్మాణ పనులను వేగవంతం చేయాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన జీవీఎంసీ స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియం పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియం పునర్నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. విశాఖ క్రీడలకు ఎంతో అనుకూలమని, విశాఖ వేదికగా జాతీయ, అంతర్జాతీయ క్రీడలు జరగడమే కాకుండా విశాఖ నుండి ఎంతోమంది క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో ఆటలాడి విశాఖ నగరానికి ఒక గుర్తింపును తీసుకువచ్చారన్నారు. దాదాపు పది కోట్లతో అభివృద్ధి చేస్తున్న స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియం పనులు మందకొడిగా సాగుతున్నాయని, ఇంకా రూములు పూర్తి కాకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తూ, పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇది పేదలు కు అందుబాటులో ఉండే ప్రభుత్వమని, స్వర్ణ భారతి స్టేడియం పూర్తి చేసి పేదలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపడతామన్నారు. గత ప్రభుత్వం ఆట స్థలాలు పేదలకు అందుబాటులో లేకుండా ప్రైవేటు వారికి దారాదత్తం చేశారని తెలిపారు. త్వరలో స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియం పనులపై అధికారులతో సమీక్షిస్తామని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ స్పోర్ట్స్ డైరెక్టర్ ఇ.ఎ.రాజు, కార్య నిర్వాహక ఇంజనీర్ గంగాధర్ రావు, జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్లు, మొబైల్ ఫోన్ దొంగ అరెస్ట్



(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

విశాఖపట్నం గాజువాక పోలీసు స్టేషన్ పోలీసులు రెండు దొంగతనాల కేసులను త్వరితగతిన ఛేదించారు. 24 అక్టోబర్ మధ్యాహ్నం విశాఖ డెయిరీ పక్కన ఉన్న రెస్టారెంట్ వెనుక గదిలో రెండు గ్యాస్ సిలిండర్లు, ఒక లైట్ బ్యాటరీ దొంగిలించిన ఘటనపై అదే విధంగా 7 నవంబర్ ఉదయం మెహర్నగర్ ప్రాంతంలో ఓ ఇంటి నుండి మొబైల్ ఫోన్ దొంగతనం జరిగిన ఘటనపై కేసు నమోదు చేశారు. దర్యాప్తులో సాంకేతిక ఆధారాల ఆధారంగా గాజువాకకు చెందిన గరికిన సాయి కుమార్ అలియాస్ కిర్రాక్ (22)నే ఈ రెండు దొంగత నాలకు పాల్పడినట్టు పోలీసులు తెలిపారు. ఈ నెల 9న అతనీ అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. రెండు హెచ్.పి గ్యాస్ సిలిండర్లు, ఒక రినో 10 ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. డా.శంఖబ్రత బాగ్చి, ఐపీస్ ఆదేశాలతో డీసీపీ క్రైమ్ కె.లతామాధురి, ఏసీపీ క్రైమ్ అన్నెపు నరసింహ మూర్తి పర్యవేక్షణలో, ఎస్ఐ మన్మధరావు బృందం విజయవంతంగా పూర్తి చేసింది. పోలీసులు ప్రజలకు ఇళ్ళలో ఉన్నప్పుడు లేదా బయటకు వెళ్లే ముందు నాణ్యమైన తాళాలు ఉపయోగించాలని, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అనుమానితులను గమనిస్తే వెంటనే 112 ద్వారా సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

## విశాలాక్షి నగర్‌లో దారుణం

7వ పేజీ తరువాయి

ప్రసాద్ పూర్తిగా మద్యానికి బానిసై ఉద్యోగానికి వెళ్లకపోవడంతో తండ్రి వెల్దుతి లక్ష్మణరావు వద్దకు గత ఏడాది డిసెంబర్లో వచ్చి నివాసం ఉంటున్నారు. అయితే రోజు ఇంట్లోనే ఉంటూ ఫుల్లుగా మద్యం సేవించి భార్యతో పాటు తండ్రితో కూడా తగాదాలకు పాల్పడేవాడు. ఈ క్రమంలో ఈనెల 6వ తేదీన మద్యానికి డబ్బులు కావాలంటూ తండ్రితో గొడవ పడడంతో తండ్రి లక్ష్మణరావువిసిగి ఎత్తిపోయి క్షణికావేశంతో కర్రతో బలంగా కొడుకు ప్రసాద్ తలపై మూడుసార్లు దాడికి పాల్పడడంతో ప్రసాద్ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. తలకి తీవ్రమైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావమై మృతి చెందాడు. ఈ విషయం బయటికి తెలియకుండా ప్రసాద్ మృతదేహాన్ని సమాధి చేశారు. ఐదు రోజులు గడిచిన తర్వాత భార్య రాజీ హత్యకు కారణమైన తండ్రి లక్ష్మణరావుపై ఆరిలోవ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సమాచారం అందుకున్న పోలీసులు సమాధి వద్దకు వెళ్లి మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ ఆసుపత్రికి తరలించారు. చుట్టుపక్కల వారిని నుండి వివరాలు సేకరించారు. ఈ కేసును ఆరిలోవ సీఐ హెచ్ మల్లేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అఖిల భారత తపాలా టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ..

7వ పేజీ తరువాయి

వి.ఎస్.జయశంకర్, విశాఖపట్నం పోస్టుమాస్టర్ జనరల్, ఆహ్వానించి స్వాగతం పలికారు. టోర్నమెంట్‌ను ప్రారంభిస్తూ బి.పి. శ్రీదేవి.. పాల్గొంటున్న జట్లందరికీ శుభాకాంక్షలు తెలియజేసి, "గెలుపుఓటములు సహజం, కానీ నిజమైన విజయం క్రీడాస్ఫూర్తి, స్నేహభావం, ఈ కార్యక్రమంలో ఏర్పడే జ్ఞాపకాలలో ఉంటుంది" అని పేర్కొన్నారు. నీలంశెట్టి లక్ష్మి మాట్లాడుతూ, క్రీడలు ఆరోగ్యాన్ని కాపాడడంలో, చదువు, పనిలో సమతుల్యం సాధించడంలో ఎంత ముఖ్యమో వివరించారు. క్రీడాకారులు క్రమశిక్షణతో కృషి చేసి దేశానికి గౌరవం తేవాలని ఆమె ప్రోత్సహించారు. పురుషుల విభాగంలో తొలి మ్యాచ్ పశ్చిమ బెంగాల్ సర్కిల్, ఉత్తర ప్రదేశ్ సర్కిల్ మధ్య, మహిళల విభాగంలో తొలి మ్యాచ్ ఆంధ్రప్రదేశ్ సర్కిల్, ఉత్తర ప్రదేశ్ సర్కిల్ మధ్య జరిగింది. ఈ సందర్భంగా ఒక ప్రత్యేక కవర్ విడుదల చేయబడింది, దీని వలన ఈ ప్రతిష్ఠాత్మక తపాలా క్రీడా కార్యక్రమానికి మరింత ప్రాధాన్యత లభించింది. ఈ టోర్నమెంట్ ఈ నెల 14వ తేదీ వరకు కొనసాగుతుంది. దేశంలోని వివిధ తపాలా సర్కిళ్లకు చెందిన క్రీడాకారుల ప్రతిభను ప్రతిబింబించే ఉత్కంఠభరిత పోటీలు ఈ సందర్భంగా జరగనున్నాయి.

## ఘనంగా ముగిసిన కెనరా బ్యాంక్ ఆఫీసర్స్ ..

(ప్రభాతవార్త..విశాఖపట్నం)

కెనరా బ్యాంక్ అధికారుల సంఘం 20వ జాతీయ త్రైవార్షిక సమావేశాలు సోమవారం ఘనంగా ముగిశాయి. ఈ నెల 8వ తేదీన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి కెనరా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈవో కే.సత్యనారాయణ రాజు ముఖ్యఅతిథిగా హాజరైన విషయం తెలిసిందే. ప్రారంభోత్సవం సందర్భంగా సత్యనారాయణ రాజు మాట్లాడుతూ కెనరా బ్యాంక్ అభివృద్ధిలో కెనరా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ పాత్ర ఎనలేనిది అని కొనియాడారు. తెలుగు యువకుడైన కే రవికుమార్ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఉన్న బ్యాంక్ అధికారులందరూ ఏకతాటిపై నడిచి అందిస్తున్న బ్యాంకింగ్ సేవలు దేశ ప్రగతికి ఎంతో దోహదపడుతున్నాయన్నారు. ఎమ్‌డి మాట్లాడుతూ, బ్యాంకు అధికారుల సంక్షేమం, బ్యాంకు అభివృద్ధి గురించి రవికుమార్ పడుతున్న తపన, కృషి, దూరదృష్టి, ఆలోచనలు చూస్తుంటే తనను తాను అద్దంలో చూస్తున్నట్టుందన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ రాజు జీవితంలో ఎదిగిన క్రమాన్ని అసోసియేషన్ పొందుపరిచిన ది మాస్టర్ స్ట్రిచ్ అనే పుస్తకాన్ని తన మాతృమూర్తి రామ సీత చేతులమీదుగా ఆవిష్కరించారు. తమని చదివించడానికి తన తల్లి పడిన తపనే తనని ఈ స్థాయిలో నిలబెట్టింద న్నారు. జనరల్ సెక్రటరీ కే రవికుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న బ్యాంక్ అధికారుల ఐక్యమత్యమే వారి బలమని ఆ బలమే దేశంలో రెండో అతిపెద్ద ట్రేడ్ యూనియన్‌గా నిలిపిందన్నారు. బ్యాంక్ అధికారుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, ఐకమత్యమే మార్గంగా కెనరాబ్యాంక్ మూడు సంవత్సరాలలోనే ఏడులక్షలకోట్ల బిజినెస్ పెంచగలిగిందని, దానికి బ్యాంకు అధికారులకృషేప్రధాన కారణమన్నారు. అసోసియేషన్ డిమాండ్లను నెరవేరుస్తూ కెనరా బ్యాంక్ అధికారుల సంక్షేమం, ఉన్నతి, అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్న ఎండి సత్యనారాయణ రాజు గారికి రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు. రెండవరోజు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులను ఘనంగా వేదికపైకి ఆహ్వానించారు. జనరల్ సెక్రటరీ రిపోర్టు ప్రవేశపెట్టారు. దేశం నలుమూలల నుండి వచ్చిన ప్రతినిధులు విస్తృత చర్చల్లో పాల్గొన్నారు. బ్యాంకు అధికారులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించి 100 తీర్మానాలను ప్రవేశ పెట్టి ఆమోదించారు. ఈ తీర్మానాలను బ్యాంకు యజమాన్యంతో చర్చించి సఫలీకృతం చేయుటకు కృషి చేస్తామన్నారు. ఎఐ టెక్నాలజీ తీసుకురానున్న మార్పులకు సిద్ధం కావాలని తగు విధంగా జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని రవికుమార్ పిలుపు నిచ్చారు. అసోసియేషన్‌లో క్రమశిక్షణ, కెనరా బ్యాంక్‌లో అభివృద్ధి తమ విధానమన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. చివరిరోజు ట్రెజరర్ రిపోర్టు ప్రవేశపెట్టా రు. ఈ మూడు సంవత్సరాలు సభ్యుల కోసం చేపట్టిన అన్ని సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు వివరించారు. ఆర్థిక క్రమశిక్షణ పట్ల సభ్యులందరూ అభినందనలు తెలిపారు. తదుపరి నూతన జాతీయ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జనరల్ సెక్రటరీగా మరల కే.రవికుమార్, అధ్యక్షుడిగా రాజీవ్ నిగం, ఛైర్మన్‌గా జాకబ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మూడవసారి జనరల్ సెక్రటరీగా ఎన్నికయిన రవికుమార్ ని సభ్యులందరూ అభినందనలు తెలిపారు. నూతన కార్యవర్గాన్ని ఘనంగా సత్కరించారు. రవికుమార్ మాట్లాడుతూ తన పట్ల నమ్మకం ఉంచిన 50 వేల మంది సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ, తన బాధ్యతలను నిర్వర్తించడానికి మరింత కృషి చేస్తానన్నారు. దేశవ్యాప్తంగా విచ్చేసిన అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులు పెద్దఎత్తున పాల్గొని ఈ సదస్సును పండుగలా జయప్రదం చేశారని కొని యాడారు. విశాఖపట్నంలో ఇంత పెద్ద జాతీయ మహాసభ మూడు రోజుల పాటు విజయవంతంగా నిర్వహించినందుకు రిసెప్షన్ కమిటీ ఛైర్మన్ రమాప్రసాద్‌ను, కమిటీ సభ్యులను అభినందించారు. వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన ప్రతినిధులతో సభ సజావుగా సాగటానికి సహకరించిన పోలీసు యంత్రాంగాన్ని, మీడియా మిత్రులను, విశాఖపట్నం హోటల్ యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలిపారు.

## దయనీయ స్థితిలో గుల్లలపాలెం ..

గాజువాక, నవంబర్ 10, ప్రభాతవార్త

శ్రీహరిపురం గుల్లలపాలెం రిఫరల్ హాస్పిటల్ పరిస్థితి దయనీయ స్థితిలో కొట్టుమిట్టాడుతుంది. పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ జోన్5, 7 వార్డుల పారిశ్రామిక ప్రాంత వాసులకు ఆరోగ్యాప్రదాయినగా ఉండే ఈ ఆసుపత్రి సిబ్బంది కొరత, వైద్య సౌకర్యాల లేమితో ప్రజలకు నరకయాతనలా మారిపోతోంది. ఒకప్పుడు ప్రధాన శస్త్రచికిత్సలు, ఎక్స్‌రే, రక్తపరీక్షలు, చిల్డ్రన్స్, గైనిక్, ఆర్థోపెడిక్ సేవలు సహా అనేక ప్రత్యేక వైద్య విభాగాలు సమర్థవంతంగా పనిచేసిన ఈ ఆసుపత్రి, ప్రస్తుతం అర..కొర..సేవలతోనే కొన సాగుతోంది. దింతో మెరుగైన వైద్యం లేక రోగులు వెనుతిరుగుతున్నారు. నిర్వాహకులు పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైద్య సిబ్బంది, పరికరాలు, మందుల కొరత..రోజుకి 300మందికిపైగా రోగులు వైద్య సేవలకు వచ్చే ఆసుపత్రి,నేడు రోగులు వైద్యానికి రావడానికే భయపడే పరిస్థితికి చేరుకొంది. తగిన వైద్యులు లేరు, ఎక్స్‌రే విభాగం సరిగా పనిచేయడం లేదు, గైనిక్, చిల్డ్రన్స్, ఆర్థోపెడిక్ డాక్టర్లు అందు బాటులో లేరు, రాబిస్, స్నేక్ బైట్ వాక్సిన్లు లేవు, రోజు వారి రోగులకు అవసరమైన బీపీ, షుగర్, ఫీవర్, పెయిన్స్ మందులతో పాటు అత్యవసర మందులు కూడా కష్టంగా దొరికే పరిస్థితి. రోజుకు వందలాది మంది రోగులు వచ్చి తిరిగి వెళ్లిపోతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరోమాండల్ ఫర్టిలైజర్స్ ముందడుగు- కేవలం 10 రూపాయలకే వైద్యం.. పారిశ్రామిక ప్రాంతంలోని ప్రముఖ అంతర్జాతీయ సంస్థ కరోమాండల్ ఫర్టిలైజర్స్ సంస్థ ఈ ఆసుపత్రిని దత్తత తీసుకొని, ప్రతీ రోగికి కేవలం 10 రూపాయల ఫీజుతో నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చింది.వైద్య సిబ్బంది పెంపు, పరికరాల సమీకరణ, అత్యవసర సేవల పునరుద్ధరణతో పాటు ఆసుపత్రిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు సంస్థ సిద్ధంగా ఉందని, అందుకుతగిన ప్రతి పాదనలను స్థానికఎమ్మెల్యే గణబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు సంస్థ తెలిపింది. స్థానిక ఎమ్మెల్యే పి. గణబాబు పూర్తి మద్దతు.....ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పి.గణబాబు కోరోమండల్ సంస్థ చేసిన ప్రతిపాదనకు పూర్తిగా సమ్మతి తెలుపుతూ, జీవీఎంసీ కౌన్సిల్‌కు అనుమతుల కోసం ఫైల్ పంపినట్లు సమాచారం. ప్రజానీకానికి ప్రయోజనం చేకూరే ప్రాజెక్ట్ కావడంతో, త్వరగా అమలు కావాలని ఎమ్మెల్యే కౌన్సిల్‌ను కోరినట్లు అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. కౌన్సిల్‌లో కార్పొరేటర్ అడ్డంకులు....ఫైల్ నిలిచిపోయిన స్థితి....ఇదిలా ఉంటే, సంబంధిత వార్డ్ కార్పొరేటర్ ఈ ప్రతిపాదనకు అడ్డంకులు సృష్టిస్తున్నట్లు జీవీఎంసీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కౌన్సిల్‌లో ఆమోదం కోసం వేచి ఉన్న ఫైల్‌ను వివిధ కారణాలతో నిలిపివేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో కరోమాండల్ సంస్థ కూడా ముందుకు రాకుండా వెనుకంజ వేస్తున్నట్లు సమాచారం. ఫలితంగా ప్రజలు మంచివైద్యం కోసం ఇప్పటికీ దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందుల్లోనే ఉన్నారు. స్థానికుల డిమాండ్....వెంటనే అనుమతులు ఇవ్వాలి.....కార్పొరేటర్ అడ్డంకులను తొలగించి ఫైల్‌కు వెంటనే ఆమోదం తెలపాలని, ఆసుపత్రిని కరోమాండల్ దత్తతకు పచ్చ జెండా ఉపాలని ప్రజలు, పలు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అన్ని వైద్య సదుపాయాలను మునుపటి స్థాయికి తీసుకు రావాలని ప్రజలు కోరుతున్నారు."మా ప్రాంతానికి ఇదొక కీలకమైన హాస్పిటల్. దాన్ని ఆపడం కాదు, అభివృద్ధి చేయాలి. రాజకీయ అడ్డంకులు ప్రజల ప్రాణాలపై ప్రభావం చూపకూడదు" అని స్థానికులు కోరుతున్నారు. సంస్థ ప్రతి పాదనను,ఎమ్మెల్యే గణబాబు సిఫార్సును కౌన్సిల్ అమోదిస్తుందో లేక మరో మూడు నెలలలో పదవి కోల్పోబోతున్న కార్పొరేటర్ మాటకు విలువిస్తుందో వేచి చూడాల్సిందే.

## మధురవాడకు ల్యాండ్ మార్క్‌గా చంద్రంపాలెం ఫుట్ ఓవర్ బ్రిడ్జి

మధురవాడ, నవంబర్ 10, ప్రభాతవార్త

మధురవాడ ప్రాంతానికి ల్యాండ్ మార్క్ అయ్యేలా చంద్రంపాలెం ఫుట్ ఓవర్ బ్రిడ్జిని అధునాతనమైన డిజైన్‌తో నిర్మించి.. ఆర్నెల్లలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశించారు. రూ.3.23 కోట్లతో ప్రతిపాదించిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రంపాలెం ఫుట్ ఓవర్ బ్రిడ్జి మధురవాడ ప్రజల చిరకాల వాంఛని, దురదృష్టవశాత్తు నేషనల్ హైవే, మెట్రో విభాగాల నుంచి అభ్యంతరాలు రావడంతో కొంత ఆల్యమైందన్నారు. ఈ అభ్యంతరాల కారణంగానే స్వచ్ఛందంగా బ్రిడ్జి నిర్మాణానికి ముందుకువచ్చిన యాడ్ ఏజెన్సీ యాజమాన్యం వెనక్కి వెళ్లిపోయిందని తెలిపారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి వల్ల మెట్రో ప్రాజెక్టు డిజైన్‌కు ఆటంకం ఏర్పడే అవకాశముందని అధికారులు అభ్యంతరం వ్యక్తం చేయగా.. మెట్రో ఎండీ రామకృష్ణారెడ్డికి ఫుట్ ఓవర్ బ్రిడ్జి అవసరాన్ని వివరించి డిజైన్ మార్పునకు ఒప్పించానన్నారు. 4 వేల మంది విద్యార్థులతో రాష్ట్రంలోనే అతి పెద్దదైన చంద్రంపాలెం పాఠశాలకు నిత్యం రద్దీగా ఉండే మెయిన్ రోడ్డు దాటి వచ్చే ప్రయత్నంలో అనేకమంది విద్యార్థులు, సామాన్యులు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతో ఈ సమస్యకు తెర పడుతుందన్నారు. వర్షం పడితే నీరు నిలిచిపోతున్న చంద్రంపాలెం పాఠశాల క్రీడా మైదానానికి శాశ్వత పరిష్కారం చూపించే దిశగా పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి డిజైన్లను ఎమ్మెల్యే గంటా పరిశీలించారు. విశాఖకు మరిన్ని ప్రాజెక్టులు ఈనెల 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సులో రూ. 10 లక్షల కోట్ల పరిశ్రమలకు ఒప్పందాలు జరగనున్నాయని.. వాటిలో విశాఖ ప్రాజెక్టులు కూడా ఉన్నాయని గంటా చెప్పారు. గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్, సిఫీ, సత్వా వంటి అంతర్జాతీయ సంస్థలు ఏర్పాటు కానుండడంతో విశాఖ రాష్ట్రాభివృద్ధికి గ్రోత్ ఇంజన్ కానుందన్నారు. వచ్చే ఏడాది జులైకి భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో రూ. 175 కోట్లతో 7 మాస్టర్ ప్లాన్ రోడ్లను యుద్ధ ప్రాతిపదికన నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతిరాజు, కార్పొరేటర్లు మొల్లి హేమలత, పిల్లా మంగమ్మ, లొడగల అప్పారావు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గాడు వెంకటప్పడు, గంటా నూకరాజు, మొల్లి లక్ష్మణరావు, పిల్లా వెంకట్రావు, నాగోతి సత్యనారాయణ, మామిడి దుర్గారావు, కె.అచ్యుతరావు, గరే గుర్నాథ్, మంగాదేవి, గాడు అప్పలనాయుడు, బోయి రమాదేవి, దొరబాబు, పోతిన ప్రసాద్, లొడగల జానకిరాం తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో పేలుడు.. విశాఖలో హైఅలర్ట్

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

ఢిల్లీ ఎర్రకోట సమీపంలో పేలుడుఘటన నేపథ్యంలో అన్ని రాష్ట్రాలను కేంద్ర హోం శాఖఅప్రమత్తం చేసింది. ఇటు ఆంధ్రప్రదేశ్లోనూ భద్రకట్టుదిట్టం చేశారు. అందులో భాగంగా విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు విశానరిహద్దులో పోలీసులు విస్తృతంగా తనిఖీలునిర్వహిస్తున్నారు. టూరిస్ట్ స్పాట్లలోని లాడ్జిలలోనూసోదాలు కొనసాగుతున్నాయి. కొత్తగా ఆయా ప్రాంతాల్లోకివచ్చిన వారి వివరాలను పోలీసులు సేకరించారు. అలాగే రైల్వే స్టేషన్, బస్టాండ్లలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.. ప్రధాన రహదారుల వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహించారు.. అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులు ఎక్కడైనా కనిపిస్తే డయల్ 100కు కాల్ చేయాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు..ఎర్రకోట సమీపంలోని రద్దీ ప్రాంతంలో సోమవారం సాయంత్రం ఓ కారులో శక్తివంతమైన పేలుడు సంభవించింది. ఈ దుర్ఘటనలో 8 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 24 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన నేపథ్యంలో పలు రాష్ట్రాలు, జిల్లాల వ్యాప్తంగా అధికారులు హై అలర్ట్ ప్రకటించారు. దేశంలోని పలు నగరాల్లో కేంద్ర హోంశాఖ హై అలర్ట్ ప్రకటించింది..

## అట్టహాసంగా నిర్వాసితుల ఇల్లు నిర్మాణాలకు భూమి పూజ

7వ పేజీ తరువాయి




వచ్చిన జిల్లా కలెక్టర్ అక్కడ గృహాలు నిర్మించుకునేందుకు ముందుకు వచ్చిన కుటుంబ సభ్యుల సందడి చూసి సంతోష వ్యక్తం చేశారు. ఆ కుటుంబ సభ్యులతో ఒకనిగా ఉండి కొంత సమయం సంతోషంగా గడిపారు. ఇటువంటి గొప్ప అవకాశం దొరికినందుకు నిర్వాసితుల కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఆర్డిఓ వివి రమణ ఆధ్వర్యంలో తాసిల్దార్ ఆర్.నరసింహమూర్తి పర్యవేక్షణలో వేదమంత్రాలు నడుమ జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సోమవారం ఉదయం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నిర్వాసితులకు సంబంధించిన పలు పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. మండలంలోని అమలాపురం గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు సూరకాసుల గోవిందు, గంట నరసింగరావు, డిఎల్ పురం మాజీ సర్పంచ్ గింజల లక్ష్మణరావు తదితరులు పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకు వచ్చారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని, ఏ ఒక్కరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె చెప్పారు. ఈ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ద్వారా నాలుగు నెలల్లో లేఔట్ అన్ని విధాలుగా సిద్ధం చేయడం.. పరిశ్రమల అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేసే విషయంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత కృషికి ధన్యవాదాలు తెలిపారు. మంత్రి అనిత కృషి వలనే ఇంత వేగంగా గృహాల నిర్మించుకోవడానికి అవకాశాలు ఏర్పడ్డాయని కలెక్టర్ అన్నారు. వేసవి నాటికి లేఔట్ లో అన్ని గృహాలు నిర్మాణం కావాలని, ఆ విధంగా అధికారులకు నిర్వాసితులందరూ సహకరిస్తే సాధ్యమవుతుందని, అదే లక్ష్యంతో పని చేస్తున్నామని ఆమె అన్నారు. గృహాలు నిర్మించుకునేందుకు ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరిని ఆప్యాయతగా పలకరిస్తూ ముందుకు సాగారు. ఎవరికి ఎటువంటి సమస్యలు వచ్చినా తన దృష్టికి తీసుకురావచ్చు అని సూచించారు. ఈ భూమి పూజ కార్యక్రమం లో కూటమి నాయకులు కురం దాసు నూకరాజు, వైబోయిన వెంకటరమణ, గరికిన సింహాద్రి, సర్పంచ్ శంకర్రావు, ఉప తాసిల్దార్ నారాయణరావు, ఆర్ఐ రవి, వీఆర్వో తోపాటు సివిల్ సప్లై డిటి ప్రసాద్, పలువురు గ్రామస్తులు ఉన్నారు.

## ఏపీకి దిశ నిర్దేశం చేయనున్న భాగస్వామ్య సదస్సు

7వ పేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌కి ఇప్పటికే వచ్చాయని గుర్తు చేశారు. ఏపిలో అపారమైనటువంటి ల్యాండ్ బ్యాంక్ ఉందని, అలాగే ఖనిజ సంపద, గ్రీన్ ఎనర్జీ, సోలార్ ఎనర్జీ, హైడ్రాలిక్ ఎనర్జీ, పవన విద్యుత్ ఉంటే అనేక విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. అలాగే జల వనరులు పుష్కలంగా ఉన్నా యని, పెట్టుబడులు పెట్టడా నికి ఇదే మంచి అవకాశం అని అన్నారు. భాగస్వామ్య సదస్సులో పాల్గొ నున్న ప్రతినిధులకు ఈ సదస్సు ఉపయుక్తంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. పోలవరం ప్రాజెక్టు ద్వారా జలవనరులు లభ్యత ఉంటుందని, పెట్టుబడుదారులకు అన్ని విధాల మౌలిక వసతులు కల్పిం చడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. భూ ఉపరితల రవాణా, జల రవాణా సంబం ధించి సదుపాయాలు ఉన్నాయని, జలరవాణాకి సంబంధించి అదనంగా మరో నాలుగు పోర్టులు ఆంధ్ర ప్రదేశ్లో రానున్నాయని గుర్తు చేశారు. మచిలీపట్నం, రామాయపట్నం, కాకినాడ, మూలపేటలలో ఈ పోర్టులు నిర్మాణాలు చేస్తున్నట్టు తెలిపారు. దీనివల్ల జల రవాణా పెరిగే అవకాశం ఉందని తెలి పారు. రాష్ట్రంలో 7 ఎయిర్ పోర్టులు కొత్తగా రానున్నాయని వివరించారు. ఆంధ్రప్రదేశ్లో మౌలిక వస తులు.. రోడ్డు రవాణా అభివృద్ధి సంబంధించి కేంద్ర ప్రభుత్వం 65 బిలియన్ల పెట్టుబడులు కల్పిం చిందని గుర్తు చేశారు. ఐటీ రంగం అభివృద్ధితోపాటు, విశాఖపట్నంలో, గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు అవుతుందని, దీనివల్ల మరిన్ని ఐటి కంపెనీలు రావడానికి మార్గం సుగమం అవుతుందని అన్నారు. రానున్న కాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రపంచానికి ఒక దిశ నిర్దేశం చేయనుందని.. సాంకేతిక రంగంలో మరింత దూసుకుపోయే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు వేస్తుందని పేర్కొన్నారు. వివిధ దేశాల నుంచి వస్తున్న ప్రతినిధులు ఏపీలో పెట్టుబడులు పెట్టి, రాష్ట్ర ప్రభుత్వ ఆతిథ్యాన్ని పొందాలని ఆకాంక్షించారు.

## సీఐఐ సదసుకు పకడ్బందీ ఏర్పాట్లు

7వ పేజీ తరువాయి

హాజరవుతారు. ఈ సదస్సులో భాగంగా 48 కీలక సెషన్లతో పాటు ఆంధ్రప్రదేశ్ పెవిలియన్, హ్యాకథాన్, బిజిన్ సెస్ టూ గవర్నమెంట్ సమావేశాలు జరుగుతాయని నాయకులు తెలిపారు. విశాఖ సీఐఐ సదస్సు చిరస్థాయిగా చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఈ సదస్సును రాష్ట్రంలోని ప్రజలు, విద్యార్థులు వీక్షించేలా ఏర్పాట్లు చేయమని ముఖ్యమంత్రి ఆదేశించారని, అందుకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆకర్షణీయంగా నగరాభివృద్ధి, సుందరీకరణ పనులు

7వ పేజీ తరువాయి

సదస్సు కోసమే కాకుండా దీర్ఘకాలం ఉండేలా చేపట్టడం జరిగిందన్నారు. నగరంలో గత మూడు నెలల నుండి జీవీఎంసీ యంత్రాంగం చేపట్టిన నగర అభివృద్ధి, సుందరీకరణ పనులు దాదాపు 95 శాతం పూర్తయ్యాయని తెలిపారు. ఈ అభివృద్ధి పనులలో నగరంలో గత మూడు నెలల నుండి చేపట్టిన అభివృద్ధి పనులలో భాగంగా 9.5 కిలోమీటర్లు తారు రోడ్లు నిర్మాణం, 26 కిలోమీటర్లు ఫుట్పాత్ మరమ్మతులు, పెయింటింగ్స్, 57 కిలో మీటర్లు మీడియన్ కెర్బ్ రిపేర్లు ,పెయింటింగులు, మీడియన్ గ్రిల్స్ రిపేర్లు,పెయింటింగులు, నూతనంగా మీడియన్ గ్రిల్స్ ఏర్పాటు, మ్యూరల్ ఆర్ట్స్, రోడ్ లేన్ మార్కింగ్‌లు, బస్ బేల అభివృద్ధి, స్ట్రీట్ లైటింగ్, హార్టికల్చర్ విభాగం ద్వారా సెంటర్ మీడియనులు, పచ్చదనం అభివృద్ధి తదితర అభివృద్ధి, సుందరీకరణ పనులను చేపట్టడం జరిగిందని కమిషనర్ తెలిపారు. పకడ్బందీగా చర్యలు గత 3 నెలల కాలం నుంచి నగరంలో 26 స్ట్రెచెస్‌లో, ఐదు కేటగిరిలలో రోడ్డు పనులు చేపట్టామని, ప్రజా ఆరోగ్య విభాగం, ఇంజనీరింగ్ విభాగం, హార్టి కల్చర్ విభాగం అధికారులు, జోన్ల కమిషనర్లు ఈనెల 14, 15 తేదీల్లో జరుగనున్న సిఐఐ భాగ స్వామ్య సదస్సుకు చాలా కష్టపడి నిరంతరం పని చేస్తున్నారని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలి పారు. నగరంలో సుందరీకరణకు పలు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. సిఐఐ భాగస్వామ్య సదస్సుకు దేశ విదేశాల నుండి అనేకమంది అతిథులు, ప్రతినిధులు నగరానికి వస్తున్నందున వారికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు మంచి విజన్‌తో జీవీఎంసీ ఈ దీర్ఘకాలిక కార్యాచరణ చేపట్టిందన్నారు. వ్యాపారస్తులు వ్యర్థాలను రోడ్లపై పడవేయకుండా ప్రత్యేకంగా వారు మనుషులతో పరిశుభ్రత చర్యలు చేపట్టాలని, అందుకు జీవీఎంసీ "షీ" టీమ్స్ శానిటేషన్ అభివృద్ధికి నిరంతర కార్యచరణ చేపట్టిందని, ప్రజలు కూడా అవగాహనతో నగర పరిశుభ్రతకు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి..

(ప్రభాతవార్త విశాఖపట్నం)

ఈనెల 21 నుంచి వచ్చే నెల 19వ తేదీ వరకు జరగనున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవములకు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. శివాజీ పాలెంలో వున్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు పాల్గొన్నారు. మార్గశిర మహోత్సవాల్లో భాగంగా మొదటి గురువారం నవంబర్ 27న, రెండవ గురువారం డిసెంబర్ 4 న, మూడవ గురువారం డిసెంబర్ 11న, నాల్గవ గురువారం డిసెంబర్ 18న మరియు రథయాత్ర డిసెంబర్ 13వ తారీకున, మహా అన్నదాన ప్రసాదం 18వ తేదీన జరగనున్నట్లు ఆలయ ఉప కమిషనర్, కార్య నిర్వహణాధికారి శోభారాణి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ సామాన్య భక్తులకు, నియోజకవర్గ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దర్శనాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. త్వరలో అమ్మవారి మార్గశిర మాసోత్సవముల నిర్వహణకు సంబంధించిన సమన్వయ కమిటీ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. అమ్మవారి ఆది నుంచి నడుస్తున్న సాంప్రదాయాలను కొనసాగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఆనంద్‌కుమార్, ఈఈ రమణ, డిఈ హరి రాజు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నరసింహనాయుడు, సదరణ ఇన్స్టిట్యూట్స్ అధినేత సతీష్ పొన్నం, ఇతర పెద్దలు పాల్గొన్నారు.

## 12 సాయంత్రం నాటికి భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లు పూర్తికావాలి..

### అధికారులకు నిర్దేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్టణం, నవంబర్ 10, ప్రభాతవార్త

ఈ నెల 14, 15వ తేదీల్లో జరగనున్న భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లు 12వ తేదీ సాయంత్రం నాటికి పూర్తికావాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ నిర్దేశించారు. ఎక్కడా ఎలాంటి సమన్వయ లోపం రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సోమవారం ఉదయం కలెక్టరేట్లో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో పేర్కొన్నారు. సదస్సులో భారత ఉప రాష్ట్రపతి, రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు భాగస్వామ్యం కానున్నారని, కావున పక్కా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రధాన సదస్సు 14, 15వ తేదీల్లో జరగనుండగా, రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు రోజుల ముందుగానే ఈ నెల 12వ తేదీ రాత్రికి నగరానికి చేరుకుంటారని చెప్పారు. 13వ తేదీ సీఐఐ, రాష్ట్ర స్థాయి అధికారులతో ప్రత్యేకంగా సమావేశమవుతారని, ప్రాథమిక స్థాయి సమావేశాలు నిర్వహిస్తారని, సాయంత్రం అతిథులతో కలిసి గాలా డిన్నర్లో పాల్గొంటారని, కావున అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని సూచించారు. రెండు రోజుల పాటు జరిగే సదస్సు నిర్వహణలో భాగంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు. స్పాట్ రిజిస్ట్రేషన్ ఉండదని స్పష్టం చేశారు. అన్ని విభాగాల అధికారులు 12వ తేదీ సాయంత్రం నాటికి ఏర్పాట్లు పూర్తి చేసుకొని డ్రై రన్ నిర్వహించుకోవాలని సూచించారు. కస్టమ్స్, ఇమ్మిగ్రేషన్, పోలీసు విభాగాల అధికారులు భద్రతాపరమైన చర్యల్లో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని విషయాల్లో సమన్వయం చేసుకోవాలన్నారు. రేంజ్ 1 డీఐజీ గోపానాథ్ జెట్టీ, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషన్ కేతన్ గార్గ్, డీసీపీలు మేరీ ప్రశాంతి, మణికంఠ చందోలు, సత్తిబాబు, లతామాధురి, వెంకటరత్నం, వివిధ విభాగాల రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు, సీఐఐ ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 11/10/2025 11:12 PM Page 1






## నేడే పారిశ్రామికఅభివృద్ధి పనులకు స్పీకర్ అయ్యన్న శంకుస్థాపన

**మాకవరపాలెం నవంబర్ 10 ప్రభాతవార్త**



మాకవరపాలెం మండలంలో ఎంఎస్ఎంఇ పార్క్, అభివృద్ధి పనులకు స్పీకర్ శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు మాకవరపాలెం మండలం రాచపల్లి రెవెన్యూ పరిధిలోని 737లో యరకన్నపాలెం సమీపంలో ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా ఎం ఎస్ ఎం ఈ పార్కు ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్నారు. అదేవిధంగా మండలంలోని మాకవర పాలెంతాళ్లపాలెం రోడ్డు ఆనుకొని జడ్.గంగవరం రోడ్డు కు అయ్యన్న చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నారు.రూ.45లక్షలతో జెడ్. గంగవరం తారు రోడ్ నిర్మాణానికి అయ్యన్నపాత్రుడు శంకుస్థాపన చేయనున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచపల్లి రెవెన్యూ పరిధిలోని యరకన్నపాలెం సమీపంలో పారిశ్రామిక అభివృద్ధికి అయ్యన్న చేతుల మీదుగా మంగళవారం శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు. మాకవరపాలెం మండలంలో ఎం ఎస్ ఎం ఎం ఇ పార్కుకు అయ్యన్న పాత్రుడు చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుండడంతో మండల ప్రజలలో ఆనందం వ్యక్తపరుస్తున్నారు. దీనిలో భాగంగా సోమవారం ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఇప్పటికే శంకుస్థాపనకు అవసరమైన చర్యలు చేపట్టారు. మాకవరపాలెంలో డ్వాక్రా సంఘాలతో నిర్వహించబడుతున్న మహిళా మార్ట్ లో వచ్చిన లాభాలను స్పీకర్ చేతుల మీదుగా సభ్యులకు అందజేస్తారని వెలుగు ఏపిఎం మంగ తెలిపారు.

## రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటిలకు జోగంపేట హైస్కూలు విద్యార్థులు

**గొలుగొండ నవంబర్ 10, ప్రభాతవార్త**



రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు జోగుంపేట విద్యార్థులు ఎంపికయ్యారు. మాకవరపాలెం మండలంలో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్ 14 సాఫ్ట్ బాల్ పోటీల్లో విద్యార్థులు జి.లీల విష్ణు వర్ధన్, ఎం. నూకరత్నం, ఆర్. సాత్విక రాష్ట్ర స్థాయి అండర్14 సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యారని ప్రధానోపాధ్యాయులు వి నాగభూషణం తెలిపారు. సోమవారం ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటిలకు విద్యార్థులు ఎంపిక అవడంపై అభినందిస్తూ రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభను కనబరిచి జిల్లాక, పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలని అన్నారు. విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సందర్భంగా తోటి విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు జి సుబ్బారావు, రామరాజు, ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు బి. లోవరాజు, ఈశ్వరరావు, క్రాంతికుమార్ ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆల్ ది బెస్ట్ తెలిపారు.

## శ్రీనివాసరావుకు అదనపు బాధ్యతలపై.. అభినందనలు తెలియజేసిన సిబ్బంది

**గొలుగొండ నవంబర్ 10, ప్రభాతవార్త**





మండల ఇన్చార్జ్ ఎంపీడీవో గా ఉలబాల శ్రీనివాసరావుకు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా అధికారుల నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో మేరీ రోజ్ బదిలీ అవ్వగా డిప్యూటీ ఎంపీడీవో బాబురావుకు అదనపు బాధ్యతలు అప్పగించారు. గత నెలలో బాబురావు మ్యూచువల్ ఒప్పందంపై అచ్యుతాపురం మండలానికి బదిలీ కాగా అక్కడ డిప్యూటీ ఎంపీడీవో గా పనిచేస్తున్న ఉలబాల శ్రీనివాసరావు గొలుగొండ డిప్యూటీ ఎంపీడీవో గా బదిలీపై వచ్చారు. జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఉత్తర్వులలో ఉలబాల శ్రీనివాసరావును అదనపు ఎంపీడీవో గా నియమిస్తూ సోమవారం ఆదేశాలు జారీ అయ్యాయని ఈవో మహేశ్వర రావు తెలిపారు. ఈ సందర్భంగా 27 గ్రామపంచాయతీల కార్యదర్శులు, కార్యాలయం సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, జూనియర్ అసిస్టెంట్, టైపిస్ట్ సహాయ సిబ్బంది ఈ సందర్భంగా ఉలపాల శ్రీనివాసరావుకు అభినందనలు తెలియజేశారు.

## జాతరలో జరిగిన ఘర్షణ.. ఒకరు మృతి..

**ఎలమంచిలి నవంబర్ 10, ప్రభాతవార్త**



జాతరలో జరిగిన ఘర్షణలో ఒక వ్యక్తి మృతి చెందినట్లు ధనుంజయ్ రావు తెలిపారు. పట్టణ పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ రావు సోమవారం పత్రిక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ధనుంజయరావు మాట్లాడుతూ గత నెల 25వ తారీఖున పంచ రాత్రి మహోత్సవాలలో భాగంగా నాగుల చవితి ఆఖరి రోజు సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రోగ్రాం లో పట్టణానికి చెందిన నెట్టి శివ సీత తులసి థియేటర్ వీధిలోంచి వస్తుండగా అదే వీధిలో ధర్మ వారానికి చెందిన ముగ్గురు యువకులు, కాకివాని చెందిన ఒక యువకుడు నలుగురు కలిసి వెళుతుండగా నెట్టి శివ వీరిలో ఒకరికి తాకగా నలుగురు యువకులు నెట్టి శివ మీదకి దురుసుగా వెళ్లగా అప్పటికే శివ వీరికి క్షమాపణ చెప్పగా వీరు శాంతించకపోవడంతో నెట్టి శివ మీద దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన నెట్టి శివను బంధువులు మిత్రులు కలిసి ఎలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స నిమిత్తం అనకాపల్లికి అక్కడి నుండి కేజిహెచ్ తరలించి చికిత్స జరుగుతున్న సమయంలో నెట్టి శివ ఆదివారం రాత్రి మృతి చెందడంతో మృతుడి సోదరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా దాడి చేసిన నలుగురు యువకులు పట్టణానికి చెందిన వెదుళ్ళ మోహన్, కసింకోట గురువులు, గున్నా బత్తుల విగ్నేష్, కొత్తూరు రవితేజ అరెస్టు చేసి రిమాండ్కు తరలిస్తున్నట్లు సిఐ తెలిపారు.



## చెర్లోపాలెంలో మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమం

**- ముఖ్యఅతిథిగా హాజరైన జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సూర్యచంద్ర**

**నర్సీపట్నం,నవంబర్ 10,ప్రభాతవార్త**




నాతవరం మండలం చెర్లోపాలెం గ్రామంలో సోమవారం మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమ నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బిసి కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర హాజరై మాట్లాడారు. స్వయం సహాయక సంఘాల మహిళ ఆర్థిక స్వాలంబనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం మన డబ్బులు మన లెక్కలు అనే ప్రత్యేక యాప్ తీసుకువచ్చిందన్నారు. ఇప్పటి వరకు బ్యాంకులకు చెల్లింపులు చేస్తున్న సభ్యుల పేరిట అక్రమంగా రుణాలు పొందటం తదితర అవకతవకలు జరుగుతున్నాయని, ఇకపై అలాంటి మోసాలకు చెక్ పెట్టేలా యాప్ను తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇంటికో మహిళ పారిశ్రామిక వేత్తను తయారు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం బ్యాంక్ లింకేజీ, ముద్ర రుణాలు, పీఎం సూర్యఘర్, డిజిలక్ష్మి, పీఎం స్వయం నిధి, పీఎంఈజీపీ తదితర కార్యక్రమాల్లో భాగంగా స్వయం సహాయక సంఘాలన్ని మహిళలకు భారీగా లబ్దిచేకూరుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీసీ తల్లిబాబు, వీఓఏ పాల్గొన్నారు.

# ఘనంగా జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు

**- స్వామి వివేకానంద సందేశాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**









**అనకాపల్లి (కొత్తూరు కూడలి) నవంబర్ 10, ప్రభాతవార్త**

నేటి యువత స్వామి వివేకానంద సందేశాన్ని ఆదర్శంగా తీసు కొని యోగ, ధ్యానం వంటివి ప్రతిరోజు వారి రోజు వారి దినచర్యలో బాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. సోమవారం అనకాపల్లి పట్టణం కొత్తూరు స్థానిక ఎఎంఎఎల్ డిగ్రీ కళాశాలలో జిల్లా యువజన సర్వీసుల శాఖ (సెట్విజ్) ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కలెక్టర్ విజయకృష్ణన్ హాజర య్యారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటమునకు పూలమాల వేసి జిల్లా స్థాయి యువజన ఉత్స వాలు కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. జిల్లా స్థాయి యువజన ఉత్సవాలలో భాగంగా నిర్వ హించిన వివిధ పోటీలలో జానపద నృత్యం, గీతాలు, కథ రచన, పెయింటింగ్, కవిత్వం, ఆవిష్కరణ, డిక్లమేషన్ పోటీలలో విజేత లుగా నిలిచిన వివిధ కళాశాలలకు చెందిన సుమారు 350 మంది యువతీ యువకులకు ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ మెమెంటోలు, ప్రశంస పత్రాలు కలెక్టర్ చేతులు మీదుగా ప్రధానం చేశారు. కార్యక్రమం లో జిల్లా జిల్లా యువజన సర్వీసు ల శాఖ జిల్లా ముఖ్య కార్యనిర్వాక అధికారి కె కవిత, డిఇఒ జి అప్పారావు నాయుడు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి వినోద్ బాబు, కళాశాల ప్రిన్సిపాల్ మరియు కరెస్పాండంట్ డాక్టర్ జయ బాబు, వెంకట రామారావు, పెద్దఎత్తున విధార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శుభ్రత పరిశుభ్రత కార్యక్రమంలో ఆదిత్య డిగ్రీ కాలేజీ విద్యార్థులు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



శుభ్రత పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా మండలంలోని చినదొడ్డిగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రత్యేక క్యాంపులో భాగంగా పరిసరాలను శుభ్రం చేశారు. ప్రధానోపాధ్యాయులు వి. బాలాజీ లను కలిసిన ఆదికవి నన్నయ్య




విశ్వవిద్యాలయము, ఆదిత్య డిగ్రీ కాలేజీ ( తుని) ప్రిన్సిపాల్ ఎం. ఎన్. వి. జి. ఏ. దీప్తి, వైస్ ప్రిన్సిపాల్ జి. మనీయా ఆధ్వర్యంలో డిగ్రీ చదువుతున్న 60 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కలసి ఈ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఉన్నత పాఠశాల ఆవరణ చుట్టు ఉన్న పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్, చెత్తను తొలగించారు. పరిసరాలు పరిశుభ్రంగా తయారు చేశారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ మన్నయ్య మాట్లాడుతూ విద్యార్థులు మానసికంగా, శరీరకంగా ఎలా దృఢంగా ఉండాలో, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు, పాస్ అయిన తర్వాత ఉన్నత చదువులు పట్ల ఆసక్తి కలిగే కోర్సులు ఎంచుకొని చదవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలసి గ్రామములోని పురవీధుల్లో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ వ్యాధి ప్రబలకుండా నివారణ పై ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ మేరకు విద్యార్థులు చేస్తున్న శ్రమదానం పట్ల స్థానిక సామాజిక సేవా కార్యకర్త, నక్కపల్లి మండల బిజెపి ఉపాధ్యక్షులు జి. సన్యాసిరావు (నానాజీ) ఆదిత్య డిగ్రీ కాలేజీ యాజమాన్యానికి, సిబ్బందికి, డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ కే. తమ్మారావు, డి. దుర్గాబాందవి, ఏపీఓ ఎస్ సి హెచ్. జ్యోతి, ఎన్. త్రిమూర్తులు పాల్గొన్నారు.

## చోడవరం శివాలయాన్ని సందర్శించిన ఎండోమెంట్స్ ఏ.సి.

**చోడవరం, నవంబర్ 10, ప్రభాతవార్త**



చోడవరం స్వయంభు శివాలయాన్ని ఎండోమెంట్స్ అసిస్టెంట్ కమిషనర్ సుధారాణి సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. దేవాలయంలో భక్తులకు అందిస్తున్న సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గూనూరు సురేష్, దేవాలయ కమిటీ సభ్యులు ఏసీకు ఘనస్వాగతం తెలిపారు. స్వయంభు గౌరీశ్వర స్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కొడమంచిలి చలపతిరావు ఆలయ విశిష్టతను ఏసీ కి తెలియజేశారు. ఎండోమెంట్స్ ఏ.సి మాట్లాడుతూ ఇటీవల కాలంలో కార్తీక మాసం పర్వదినాలు వరుసగా వస్తుండడంతో దేవాలయాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని తెలిపారు. దేవాలయాలు పరిరక్షణకు, భక్తుల సౌకర్యం కోసం ఆయా కమిటీలు, ఈవో తగిన జాగ్రత్తలు.., పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా భక్తుల రద్దీతో దేవాలయాలు కిటకిటలాడుతున్నాయని భక్తుల రక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులు దేవాలయ కమిటీ వారికి తెలిపారు. అనంతరం సబ్బవరం మండలం లింగాల తిరుగుడు, మాడుగుల స్వయంభు శివాలయాలను సందర్శిస్తామని తెలియజేశారు. ఏసీ తో పాటు స్థానిక ఎండోమెంట్స్ ఈవో ఎస్. వి.వి. సత్యనారాయణ మూర్తి దేవాదాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు ఉమ్మడి జిల్లా నుండి 90 మంది క్రీడాకారులు ఎంపిక

**చోడవరం, నవంబర్ 10, ప్రభాతవార్త**

ఈనెల తొమ్మిదవ తేదీన అనకాపల్లి ఏ ఎస్ కే కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఇండోర్ హాల్లో సబ్ జూనియర్, క్యాడిట్,సీనియర్ క్యోరుగి, పూమ్ సే డివిజన్లో విశాఖపట్నం జిల్లా తైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలను నిర్వహించారు. ఈ ఛాంపియన్షిప్లో సుమారుగా 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ ఛాంపియన్షిప్ ని ఏఎంఏ వర్తక సంఘం సెక్రెటరీ కొణతాల లక్ష్మనారాయణ పెదబాబు,ఎస్ కే కాలేజ్ కరస్పాండెంట్ అండ్ చాంపియన్షిప్ చైర్మన్ కొణతాల బాలసుబ్రమణ్యం లు



జిల్లాస్థాయి తైక్వాండో పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పెదబాబు జిల్లాస్థాయి ఛాంపియన్షిప్ క్రీడాకారుల ను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడాకారులు స్పోర్టివ్ గా తీసుకోవాలని, గెలుపు, ఓటమి లు సహజం అని, రాష్ట్రస్థాయిలోను అలాగే జాతీయ స్థాయిలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాకు, అనకాపల్లి జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజేతలకు బంగారు పతకం ఎ ధనూష్ (చోడవరం), రజత పతకం జయంత్( అనకాపల్లి), చార్వి, ప్రణీత్ (వైజాగ్)కాంస్య పతకాలు. ఆయన అందజేశారు. ఈ పోటీల్లో ఉమ్మడి జిల్లా నుండి 90 మంది క్రీడాకారులు, సబ్ జూనియర్,క్యాడెట్, సీనియర్ క్యోరుగి, పూమ్ సే డివిజన్ లో ఎంపికయ్యారని, ఈ నెల 14 వ తేది నుండి 16 వ తేది వరకు కాకినాడలో జరగబోయే రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటిల లో పాల్గుంటారని రాష్ట్ర టైక్వాండో అసోసియేషన్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పల్లం మురళీకృష్ణ, కోశాధికారి చంద్రశేఖర్ తెలిపారు. గెలిపొందిన క్రీడాకారుల ను తైక్వాండో ఫేడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ టి హర్ష వర్ధన ప్రసాద్ అబినందించారన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్స్ కళ్యాణి, డివి రమేష్,యస్ రఘురామ్,నేషనల్ రిఫ్రీస్ వాగ్దేవి, ఎం రంగారావు, గండిశేఖర్, కోచస్ మనీ, సాయిరాజ్, షేక్ హుస్సేన్, నాగరాజు, రవి, బాలరాజులు పాల్గొన్నారు.

## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జయప్రదం చేయండి.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**





నక్కపల్లి మండలం చిన దొడ్డిగల్లు శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయాధికారి కే. జనార్ధన్ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారము ప్రధానోపాధ్యాయులు వి. బాలాజీ ఆధ్వర్యంలో గ్రంథాలయాధికారి జనార్ధన్ విద్యార్థులతో మాట్లాడారు. వారోత్సవాలు సంబంధించి కరపత్రాన్ని ప్రధానోపాధ్యాయులు బాలాజీ కి అందించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 1 ప్రధానోపాధ్యాయులు బి. శివప్రసాద్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల2 ప్రధానోపాధ్యాయులు పి. నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు రాజేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి పీవీపీ రాజశేఖర్ లకు వారోత్సవాలు వివరాలను తెలియజేశారు. ఈ వారోత్సవాల్లో భాగంగా 14న వారోత్సవాలు ప్రారంభం, నెహ్రూ జన్మదినం పురస్కరించుకొని బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, 16న క్విజ్, చిత్రలేఖనం, పద్యములు పోటీలు 17న వ్యసరచన పోటీలు గ్రంథాలయ ఉద్యమానికి కృషిచేసిన అయ్యంకి వెంకట రమణయ్య, గాడిచర్ల హరి సర్వోత్తమరావు, పాతూరి నాగభూషణం వంటి నాయకుల జయంతి కార్యక్రమాలు సందర్భంగా 18న పాటలు పోటీలు ( దేశభక్తి గీతాలు), కబాడీ, మ్యూజికల్ చైర్, వాలీబాల్, 19న మహిళా దినోత్సవం నృత్య పోటీలు 20న వారోత్సవాలు నిర్వహించనున్నామని తెలిపారు. చివరి రోజు ముగింపు కార్యక్రమంలో భాగంగా లో వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బండారు చారిటబుల్ ట్రస్ట్ అధినేత బండారు గోవిందరావు బహుమతులు అందజేయనున్నారని జనార్ధన్ తెలిపారు.

## విద్యార్థులకు ప్రశంసాపత్రములు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



భగవాన్ సత్య సాయి బాబావారి శతవర్ష జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలో వివిధపాఠశాలల్లో గతనెలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో స్థానిక బాలికోన్నతపాఠశాల విద్యార్థిని ఏ.యశస్విని ప్రధమస్థానం కైవసంచేసుకున్నట్లు సత్యసాయి సేవా జోన్ ఇన్ ఛార్జ్ నున్న విశ్వేశ్వరరావు తెలిపారు.సోమవారం పాఠశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించి హెచ్.ఎమ్ శ్రీలక్ష్మి చేతులమీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. విద్యార్థిని మండలవిద్యాశాఖాధికారులు కే.నరేష్, ఆర్.నాగన్నదొర, తదితరులు అభినందించారు.ఈ ఈకార్యక్రమంలో సత్యవతి, తెలుగు ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి,కాంతమ్మ లు పాల్గొన్నారు.

## అమలాపురంలో అన్నదానం.. పోటెత్తిన భక్తులు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా మండలంలోని అమలాపురం శివారు పాటిమీద శివాలయంలో ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సుమారు 2000 మంది వరకు ఈ అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రహదారిని వెడల్పు చేయండి.. జిల్లా కలెక్టర్కు వినతి.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నిర్వాసితుల కాలనీ నిర్మాణం సందర్భంగా నక్కపల్లి జాతీయ రహదారి నుంచి పెద్ద బోధిగలం గ్రామానికి వెళ్లే రహదారి పూర్తిస్థాయిలో పాడైందని, తక్షణమే ఆ రహదారిని వెడల్పు చేయాలని మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. తాసిల్దార్ కార్యాలయం వచ్చిన జిల్లా కలెక్టర్ ను నానాజీ మర్యాదపూర్వకంగా కలిసి ఆ రహదారి పరిస్థితులను వివరిస్తూ ఈ రహదారిలో పరిమితిని మించిన బరువుతో లారీలు వెళుతున్నాయని , దానివల్ల రోడ్డు పాడవుతున్నాయని, తక్షణమే రహదారులు వెడల్పు చేయాలని కోరారు. స్పందించిన జిల్లా కలెక్టర్ పూర్తి స్థాయిలో పరిశీలించమని ఎంపీడీవో కు ఆదేశించారు. తాసిల్దార్ ఆర్ .నరసింహమూర్తి ఉన్నారు.

## జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ.. అభినందించిన జిల్లా కలెక్టర్.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



అనకాపల్లి ఏఎంఏఎల్ కళాశాల ఆవరణలో జరిగిన జిల్లా యువజన ఉత్సవం 2025 పోటీలలోజూనియర్ కళాశాలల విభాగంలో స్థానిక జూనియర్ కళాశాల విద్యార్థులు పి జ్యోతి ప్రకాష్, వ్యాసరచన పోటీలు లో ప్రథమ స్థానం గెలుపొందగా వక్తృత్వంలో కే. మహాలక్ష్మి, పెయింటింగ్ విభాగంలో పి. మాధవిలు బహుమతులు గెలుచుకున్నారు. వీరిని సోమవారం జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అభినందించి ఆమె చేతులమీదుగా బహుమతులు అందజేశారు. కళాశాల అధ్యాపకులు గ్రామ పెద్దలు తదితరులు చిన్నారులను అభినందించారు.



Main tab page 1.0_Main tab page 1.0.qxd 11/10/2025 11:14 PM Page 1






# కొనసాగుతున్న మంచినీటి కష్టాలు.. ఊట నీరే ఆధారాం..



**- పెదవలస(దిగవీధి)నడిబొడ్డున మంచి నీరుకు నోచుకోని 20 కుటుంబాలు**



**గూడెం కొత్తవీధి, నవంబర్ 10, ప్రభాతవార్త**

మండలంలోని పెదవలస పంచాయతీ పెదవలస నడిబొడ్డున దిగ వీధిలో మంచి నీటి కష్టాలు ఎన్నో రోజులుగా కొనసాగుతున్నాయి ఈ సమస్యపై పలుమార్లు పంచాయతీ అధికారులు తెలియజేసిన చలించలేదని కనీసం నీరు అందుతుందా లేదా అని పర్యవేక్షణ కూడా జరగలేదని దిగ వీది గ్రామస్తులు తీవ్ర ఆవేదన చెందారు. పేరుకే మంచినీటి ట్యాంక్ సరఫరా మాత్రం శూన్యమని, పంచాయతీ నడిబొడ్డులోనే ఇలాంటి సమస్యలు ఉంటే మరి పంచాయతీ అంతా ఎలా మంచినీటి సరఫరాలు చేస్తున్నారో అధికారులకే తెలియాలని అసహనం వ్యక్తం చేశారు. లక్షలు ఖర్చు చేసి మంచినీటి ట్యాంకు ప్రారంభించారు. నాటి నుండి నేటి వరకు సరఫరా మాత్రం జరుగుతుందా లేదా అనే విషయాన్ని అధికారులు మర్చిపోయారని గ్రామస్తులు తెలిపారు. మంచినీరు తెచ్చుకోవడానికి కిలోమీటర్ నడిచి గొప్పలు ఎక్కి పొలాలు దాటితే తప్ప గాని తాగటానికి చుక్క నీరు ఉండదని గ్రామస్తులు వాపోతున్నారు. మంచినీటి కుండీ సైతం పైకప్పు లేకపోవడంతో అపరిశుద్ధ నీటిని త్రాగవలసి వస్తుందని ఇలాంటి నీటిని తాగితే రోగాలు వస్తున్నాయని అన్నారు. ఇప్పటికైనా పంచాయతీ మరియు మండల స్థాయి అధికారులు పర్యటించి మంచినీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని గ్రామ పెద్దలు పోతురాజు మోహనరావు, గత్తున మూర్తి నాయుడు, కంకిపాటి సుబ్రహ్మణ్యం పడాల్, కంకిపాటి సింహాచలం పడాల్, కుర్జీ చిన్నబ్బాయి మరియు గ్రామస్తులు తెలిపారు.

## పీఎం జన్మాన్ హౌసింగ్ పేమెంట్లు మంజూరు చేయాలి

**- ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్కు వినతి**

**కొయ్యూరు, నవంబర్ 10, ప్రభాతవార్త**




పీఎం జన్మాన్ పథకంలో భాగంగా పివిటిజి గ్రామాల్లో ఇళ్లు నిర్మించుకున్న లబ్దిదారులకు వెంటనే పేమెంట్లు మంజూరు చేయాలని కోరుతూ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు తాసిల్దార్ కు వినతి అందించారు. మండలంలో 938 ఇళ్లకు గాను కేవలం 240 మంది లబ్దిదారులు మాత్రమే ఇళ్ళు నిర్మించుకున్నారన్నారు. వారికి పేమెంట్లు సకాలంలో అందలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ. లక్ష, అలాగే ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ఇవ్వాల్సిన పేమెంట్లు కూడా ఇవ్వలేదన్నారు. కొండపోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, అలాగే హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణ జీఓ రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్. సూరిబాబు, తిరుపతిరావు, రమణబాబు, కె. కొండబాబు, సాగిన సంజీవ్, నారాయణ, కొండబాబు పాల్గొన్నారు.

## గిరిజన హక్కుల కోసం రాజీలేని పోరాటాలు సాగిస్తాం

**వై.ఆర్.పురం,నవంబర్ 10,ప్రభాతవార్త**




పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఒకటు రాజకీయాలకు ఆదివాసీ గిరిజనులు నిత్యం మోసపోతూనే ఉన్నారని, గిరిజన హక్కుల సాధనకోసం రాజీలేని పోరాటాలు సాగిస్తామని, ఆ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కారం.సుందరయ్య, పూనెం.ప్రదీప్ కుమార్ లు అన్నారు. సోమవారం రేకులబోయిన బొప్పెన.భీమయ్య భవనంలో కారం.సుందరయ్య, పూనెం.ప్రదీప్ కుమార్ లు ప్రభాతవార్త తో మాట్లాడారు. ఆదివారం మండలంలోని కుంజవారిగూడెం గ్రామంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల నాలుగో మహాసభ జరిగింది. మండల మహాసభ అనంతరం 21 మందితో కూడిన నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. 21 మంది సభ్యులు 9.మందిని కార్యవర్గ వర్గంగా ఎన్నుకోవటం జరిగింది. వారిలో యువకులు, విద్యావంతులు, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే, పోరాట ప్రభ కలిగిన సుందరయ్య, ప్రదీప్ కుమార్ లను అధ్యక్ష, కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొని, యువతలో ఉత్తేజం నింపారు. రానున్న రోజుల్లో పార్టీలకు అతీతంగా ఆదివాసీ గిరిజన విద్యావంతులు, మేధావులు, యువతి, యువకులను సంఘటితం చేస్తామని చెప్పారు. ఏజన్సీలో విద్యా,ఉద్యోగాల్లో ఆదివాసీ గిరిజనులకు దక్కవాల్సిన 100 కు 100 శాతం వాటా కోసం అవిశ్రాంత పోరాటం చేస్తామని, నూతన అధ్యక్ష, కార్యాదర్శులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## సి.ఐ.టి.యు జిల్లా మహాసభను జయప్రదం చేయండి

**రాజవొమ్మంగి, నవంబరు 10, ప్రభాతవార్త**



ఈ నెల 16, 17 తేదీల్లో రంపచోడవరంలో జరిగే సి.ఐ.టి.యు రెండో జిల్లా మహాసభను జయప్రదం చేయాలని మండల సి.ఐ.టి.యు కన్వీనర్ తాటితూరి శ్రీనివాస్ ఆశ వర్కర్స్ను కోరారు. సోమవారం జడ్డంగి పిహెచ్ సి.లో ఆశవర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదివారం జరిగే బహిరంగ సభకు ప్రతి కార్మికులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి కోండ్ల సూరిబాబు, ఆశవర్కర్ యూనియన్ నాయకురాలు చంద్రావతి, భవాని, సీత, శశికళ, సలిబెం వెంకటలక్ష్మి, చదల ఏసమ్మ, పొత్తూరి నాగమణి, ముర్ల కొండమ్మ, వడుగుల రాజులమ్మ, కాకర పద్మ, కె. పార్వతి, మాకాడ నూకరత్నం, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

## వసతిగృహాల్లో ఆరోగ్య కార్యకర్తలను నియమించాలి

**- యు.చీడిపాలెం సర్పంచ్ దడాల రమేష్**

**కొయ్యూరు, నవంబర్ 10, ప్రభాతవార్త**



వసతి గృహాల్లో ఆరోగ్య కార్యకర్తలను నియమించాలని యు. చీడిపాలెం సర్పంచ్ దడాల రమేష్ కోరారు. సోమవారం మండలంలోని యు.చీడిపాలెం ఆశ్రమ పాఠశాలను అయన సందర్శించారు. విద్యార్థులకు అందించే మెనూపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, ప్రస్తుత ఉపాధ్యాయుల బోధన విధానం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆరోగ్య సమస్యలపై సిబ్బంది స్పందించే తీరుపై ఆరా తీశారు.ఆరోగ్య ఇబ్బందులు వస్తే బయట హాస్పటల్స్ కీ తీసుకువెళ్ళటానికి టీచర్స్ సమయం వెచ్చించాల్సి వస్తుందని, ఏఎన్ఎం లేదా హెల్త్ అసిస్టెంట్స్ నియామకం జరిగేలా అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సర్పంచను విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూగతంలో ప్రతి వసతిగృహంలో ఒక్కో ఆరోగ్య కార్యకర్త ఉండేవారని, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకునేవారని తద్వారా హాస్టల్లో మరణాలు పెద్దగా ఉండేవి కావని, గత కొన్ని సం.లు గా ఎక్కడా ఆరోగ్య కార్యకర్తల నియామకం జరగకపోవడం వలన మరణాల సంఖ్య పెరిగిందని, కావున గిరిజన విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వసతి గృహాల్లో ఆరోగ్య కార్యకర్తలను నియమించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు మెంబర్ శ్రీను, హెచ్.ఎం. కృష్ణ, వార్డెన్ ట్రైసన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబును మర్యాద పూర్వకంగా కలిసిన దివంగత నేత సివేరి సోమ కుటుంబ సభ్యులు

**అరకులోయ, నవంబర్ 8, ప్రభాతవార్త**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను సోమవారం దివంగత నేత అరకు మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ కుటుంబ సభ్యులు మర్యాదపూర్వ కంగా కలుసుకున్నారు. సివేరి సోమ రెండవ కుమారుడు సివేరి సురేష్ కుమార్ కు చంద్రబాబు నాయుడు హామీ మేరకు డిప్యూటీ తహశీల్దార్ గా నియమిస్తూ రెవెన్యూశాఖ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో విజయవాడ లోని వెలగపూడి సచివాలయంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి నేతృత్వంలో సివేరి కుటుంబ సభ్యులు సిఎం ను కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు. అలాగే సోమ కుమారులు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు సివేరి అబ్రహం దంపతులు, సివేరి సురేష్, సోమ సతీమణి ఇచ్చావతి లు మాట్లాడుతూ అరకు నియోజకవర్గ సమస్యలు ను సీఎం దృష్టికి తీసుకువెళ్లామన్నారు. అరకు ఏరియా ఆసుపత్రిను మల్టీస్పెషలిటి ఆసుపత్రిగా అభివృద్ధి చేసి లాప్రోస్కోపీ, సి.టి స్కాన్ పరికరాలు అందుబాటులోకి తీసుకురావాలని, అరకు లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని, అరకు నుండి పాచిపెంట మీదుగా సాలూరు వరకు రోడ్డు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా సీఎం ను కోరినట్లు తెలియజేశామన్నారు. తమ కుటుంబం సిఎం చంద్రబాబు కు జీవితాంతం రుణపడి ఉంటామని, పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేస్తామని సందర్భంగా తెలియజేసినట్లు అబ్రహం విలేకరులకు తెలిపారు.

## అరకు చలిఉత్సవాలకు ఆహ్వానం

**: జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్**

**పాడేరు, నవంబర్ 10, ప్రభాతవార్త**



2026 సంవత్సరానికి గాను అరకు చలి ఉత్సవాలను జనవరి 3వ 4వ తేదీలలో ఉండవచ్చని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. గత సంవత్సరం ఉత్సవాలను విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ ఈ సంవత్సరం కూడా చలి ఉత్సవాలను జయప్రదం చేయాలనీ జిల్లా కలక్టర్ దినేష్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి జిల్లా అధికారులతో ఉత్సవాల కార్యాచరణపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులకు కీలక కార్యకలాపాలను అప్పగించారు. మొదటి రోజు ఉత్సవాలు మారథాన్ రన్ తో ప్రారంభమవుతాయి. అనంతరం స్టాల్స్ ప్రారంభోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు, జూనియర్, సీనియర్ చిత్రలేఖన పోటీలు జరుగుతాయని, అలాగే రెండవ రోజు సైక్లింగ్, లేజర్ షో, ఫైర్ షో మరియు వివిధ గిరిజనుల సాంప్రదాయాలను ప్రతిబింబించే కార్నివాల్ ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. దీంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు.




దేశ నలుమూలల నుంచి కళాకారులను ఆహ్వానించాలని ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ ఐటీడీఏల నుంచి స్టాల్స్ ఏర్పాటు చేసేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. సైక్లింగ్ కోసం గ్రామీణ రహదారిని కలుపుతూ, పర్యాటక గమ్యస్థానాలు ఉండేలా, ఎలాంటి ప్రమాదాలు లేకుండా జాతీయ రహదారిలో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రెండు రోజుల పాటు పర్యాటకులకు, ప్రజలకు వీలుగా ఫుడ్ స్టాల్స్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అరుకు చలి ఉత్సవాలపై టీజర్ మరియు పోస్టర్ తయారు చేయమని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఐటిడిఏ పిఓ తిరుమణి శ్రీ పూజ, జిల్లా రెవెన్యూ అధికారి కే పద్మలత, జిల్లా పర్యాటకశాఖ అధికారి కే.దాసు, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు పరిమళ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రజల హక్కు

**- కోటి సంతకాల సేకరణలో పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు!**

**పాడేరు,నవంబర్10, ప్రభాతవార్త**



పాడేరు మండలం గబ్బంగి పంచాయతీ పనస పల్లి గ్రామంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు వైసీపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు,ఎంపీ డా"గుమ్మ తనూజ రాణి,అరకు పార్లిమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్,పాడేరు మాజీ శాసన సభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ,రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్లా అనురాధ,పాడేరు అరకు నియోజకవర్గాల పరిశీలకులు ఏడువాక సత్యారావు,పార్టీ నాయకులు హాజరై సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు,స్థానిక సర్పంచ్ గొల్లోరి నీలకంఠం, ఎంపీటీసీ దూసురు సన్యాసయ్య,,జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్లన్న దొర,జిల్లా మహిళా అధ్యక్షురాలు కురుస పార్వతమ్మ, జిల్లా అధికార ప్రతినిధి కూడా సురేష్ కుమార్,ఎస్టీ సెల్ అధ్యక్షులు శరభ సూర్యనారాయణ, వైస్ ఎంపీపీ కుంతూరు కనకాలమ్మ, సర్పంచులు,ఎంపీటీసీలు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 12న యూనియన్ బ్యాంక్ సిబ్బంది పాడేరులో రక్తదాన శిబిరం

**పాడేరు, నవంబర్ 10, ప్రభాతవార్త**

స్థానిక యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాడేరు బ్రాంచ్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో ఈనెల 12వ తేదీ బుధవారం రక్తదాన శిబిరంనిర్వహించనున్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బృందం విజ్ఞప్తి మేరకు తమ వంతు సేవా దృక్పథాన్ని చాటుకునేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందుకు వచ్చింది. యువకులు ఔత్సాహికులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తపు నిలువలు పెంచేందుకు విశేష కృషి చేస్తుందని అవగాహన కలిగి రక్తదానం చేసేందుకు ప్రజలు ముందుకు రావాలని కోరారు. రక్తదాతలు అపోహలు విడనాడి ఆపదలో ప్రాణాపాయంలో ఉన్న ప్రాణాన్ని రక్షించేందుకు ముందుకు రావాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు నిర్వహించేందుకు స్థానిక రెడ్ క్రాస్ సొసైటీ బృందం విస్తృత కృషి చేస్తుందని తమకు సహకరించాలని కోరారు. ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెడ్ క్రాస్ సొసైటీ బృందం సంయుక్తంగా ప్రకటనలో తెలిపారు.

## నాలుగు మండలాల సమస్యల పరిష్కారానికై పి.ఓకి వినతి..

**- పి.ఓ తిరుమణి శ్రీ పూజకి వినతిపత్రం అందజేసిన అభ్యుదయ రైతు గడుతూరి రామలక్ష్మీ**

**గూడెం కొత్తవీధి నవంబర్ 10, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐ.టి.డి.ఏ పి.ఓ తిరుమణి శ్రీ పూజిత, ఐ.ఏ.ఎస్ ప్రాజెక్ట్ అధికారి, ఐ.టి.డి.ఏ, జాయింట్ కలెక్టర్, అదనపు జిల్లా మేజిస్ట్రేట్,వారిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. అభివృద్ధిలో వెనుకబడిన చింతపల్లి, గూడెం కొత్తవీధి, కొయ్యూరు మరియు జి. మాడుగుల మండలాల గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ మండలాలకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించడంలో పాలకులు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఇవి ఇతర మండలాల కంటే చాలా వెనుకబడి ఉన్నాయని, కొయ్యూరు మండలంలో వ్యవసాయానికి చెక్డామ్స్,తాగునీరు, రహదారుల పరిస్థితి చాలా దారుణంగా ఉన్నాయని, గూడెం కొత్తవీధి మండలంలోని రహదారుల పరిస్థితి కూడా చాలా దారుణంగా ఉందని,దశాబ్ద కాలానికి పైగా ఆర్.వి. నగర్ - గూడెం కొత్తవీధి - సీలేరు - పాలగెడ్డను కలిపే అంతర్రాష్ట్ర రహదారి మరమ్మత్తులు లేకుండా తీవ్రంగా తినందున ఈ రహ దారిపై ప్రయాణించాలంటే ప్రజలు భయపడుతున్నారని, చింతపల్లి మండలంలో తహసీల్దార్ కార్యాలయ అదనపు భవన నిర్మాణం చాలా సంవత్సరాలుగా పూర్తి చేసుకోకుండా ఉండిపోయిందని, చింతపల్లి ఏరియా ఆసుపత్రి అభివృద్ధి, వైద్యుల నివాసాలు,స్పోర్ట్స్ కాంప్లెక్స్ (ప్రతిపాదిత క్రీడా సముదాయము) నిర్మాణం ఇవన్నీ నిర్లక్ష్యానికిగురై ఉన్నాయని,పర్యాటక ప్రాంతం అయినప్పటికీ చింతపల్లి మండలంలో కనీసం ఒక రోజు ఉండటానికి కూడా పర్యాటకుల కోసం అతిథి గృహాలు సరిగా లేవని, జి. మాడుగుల మండలంలో రహదారులు, ప్రాథమిక వసతులు లేకపోవడం వల్ల ప్రజలు తీవ్రమైన కష్టాలను ఎదుర్కొంటున్నారు. ఈ మండలాల్లో వ్యవసాయానికి నీటిని అందించే చెక్ డ్యామ్లు దెబ్బతిన్నాయి. అందువల్లపై సమస్యలను పరిశీలించి ఈ మండలాల అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రాజెక్ట్ అధికారిని కోరడమైనది. ఆమె సానుకూలంగా స్పందించి,ఈ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## అల్లూరి జిల్లా రవాణా శాఖ అధికారిగా సాయి రమేష్

**హుకుంపేట నవంబర్ 10 ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా రవాణా శాఖ అధికారిగా చేబోలు సాయి రమేష్ వారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు పనిచేసిన శ్రీధర్ బదిలీ పై వెళ్ళడంతో ఆయన స్థానంలో ఇన్చార్జిగా సాయి రమేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన దారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడప రాదని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, నిబంధనలు పాటించని వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఉనికికై అవసరం లేదు డప్పు.. కావాలి ప్రజల మెప్పు..!

**- టిడిపి తీరులో అంతా వివక్ష వైసిపి నేతల ధ్వజం**

**కొయ్యూరు నవంబర్ 10 ప్రభాతవార్త**



తమకు ఉనికి కోసం డప్పు కొట్టుకోవాల్సిన పనిలేదని, తమకు కావాల్సింది ప్రజల మెప్పేనని వైసీపీ మండల ఉపాధ్యక్షుడు నర్సి కృష్ణ అన్నారు. మండల కేంద్ర రాజేంద్రపాలెం టిడిపి సర్పంచ్ పీటా సింహాచలం పనితీరులో అంతా వివక్ష దాగి ఉందన్నారు. గత ఎంపీ మాధవి పంచాయతీలో సిసి రోడ్ల నిర్మాణాలకు రూ. 6,50,000లు నిధులు మంజూరు చేస్తే, ఆ నిధులతో స్మశానానికి సిసి రోడ్డు తో పాటు, గ్రామంలో అత్యవసరమైన సిసి రోడ్ల నిర్మాణాలకు తాము ఎంతగానో ప్రయత్నిస్తే, పంచాయతీ ద్వారా తీర్మానం ఇవ్వాల్సిన సర్పంచ్ ఎంతో వివక్ష చూపుతూ, ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేశారని, చివరకు అధికారుల జోక్యంతో తీర్మానం ఇచ్చారని, ఇది వివక్ష కాదా అని ప్రశ్నించారు. గిరిజన భవనం నిర్మాణానికి కూడా 3 నెలల వరకు తీర్మానం ఇవ్వలేదని, దీనిని ఏమంటారని ప్రశ్నించారు. తాము జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన విన్నపం మేరకు మంజూరైన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి కూడా తీర్మానం ఇవ్వడంలో 6నెలల పాటు వివక్ష చూపారన్నారు. 4 సం.ల వ్యవధిలో తమ వీధిలోని మూడు డ్రైనేజీల్లో ఒక్కసారి కూడా పూడికతీత తీయలేదని, ఇది వివక్ష కాదా? అన్నారు. ప్రజలు వద్దన్న చోట సీసీ రోడ్లు నిర్మించి, కావాలన్న చోట నిర్మించకపోవడాన్ని ఏమంటారన్నారు. వీధిలైట్ల ఏర్పాటులో కూడా స్పష్టంగా వివక్ష కనబడుతోందన్నారు. తాము మాత్రం ఎప్పుడూ ప్రజల పక్షానే ఉంటామన్నారు. కార్యక్రమంలో దిబ్బా కుమారి, కాకర బాలరాజు, నర్సి కిరణ్, దిబ్బ రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## రామ.. రామ.. జాతీయ రహదారి పరిహారంలో దేవుని శఠగోపుం మేనా..

**- మూడేళ్లు సమీపిస్తున్నా పరిహారానికి ఎదురుచూపులు**

**రాజవొమ్మంగి, నవంబరు 10, ప్రభాతవార్త**




జాతీయ రహదారి 516 ఈ విస్తరణ పనులు ప్రారంభించి మూడేళ్ల సమీపిస్తున్నా ఇంకా పరిహారం కోసం రోజులు అంటూ అధికారులు నోటి వెంట వెలువడే మాధుర్య పలుకులుతో బాధితులు కాలం వెళ్ళ దీస్తున్నారు. ఇప్పుడు లోపాలు సరి చేస్తున్నామని అధికారులు అంటున్నారు. రాజవొమ్మంగి మండలంలో జడ్డంగి గ్రామ రామాలయం, ఆంజనేయస్వామి ఆలయాలను జాతీయ రహదారి పనుల్లో తొలగించారు. అధికారులు కు ఇవ్వాల్సిన అన్ని వివరాలను ఆలయ కమిటీలు ఇచ్చారు. నేటికీ నష్టపరిహారం రాలేదని సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అన్నారు. రాముడికే శఠగోపం.. అనే రీతిలో ప్రజలు అనుకొంటున్నారు. ఈవిషయంపై హైవే పర్యవేక్షణ ఏ. ఇ చక్రవర్తిని ప్రభాతవార్త ఫోన్ లో పలు సమస్యలపై వివరణ కోరడం జరిగింది. భూమిరాశి యాప్ లో ఒకే సర్వే నెంబర్ చాలా ఇళ్లు చూపించడం వల్ల ఒక నెంబర్ కు ఒక సారి మాత్రమే పరిహారం వస్తుందన్నారు. నూతన పద్ధతులను చూస్తున్నామన్నారు. కొత్తగా సబ్ కలెక్టర్ రావడం వల్ల డి. ఎస్ లాగిన్ మార్పుకు విజయవాడలో జరగాలన్నారు. వివాదాస్పద భూములు. పరిహారం కూడా కొంత ఉందన్నారు. జాతీయ రహదారికి ఇరుప్రక్కల రాత్రి వేళల్లో వెలిగే వీధిదీపాలు నిర్వహణలో విద్యుత్ శాఖకు బిల్లుల చెల్లింపుల బాధ్యత పంచాయితీల దేనని అన్నారు.



జాతీయ రహదారికి ఇరుప్రక్కల తొలగించిన త్రాగునీటి చేతిపంపులు స్థానంలో అధికారులు ఇచ్చిన ప్రకారం నూతనంగా వేసామన్నారు. కొత్త పంపులు వేసే అవకాశం లేదన్నారు. జడ్డంగి గ్రామంలో బస్ షెల్టర్ కు స్థలం చూపిస్తే ఏర్పాటు చేస్తామన్నారు. విజయవాడలో సమస్యలు పరిస్కారం కాకపోతే ఢిల్లీ వెళ్తా మన్నారు. పరిహారం అందిస్తారా లేక పరిహాసంగా మిగులుతుందో చూడాలి మరి.

## వాహన నిభందనలను పాటించకపోతే చర్యలు

**రాజవొమ్మంగి, నవంబరు 10, ప్రభాతవార్త**



వాహన నిభందనలు పాటించకపోతే మోటార్ చట్ట ప్రకారం చర్యలు తీసుకొంటామని రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ గౌరీశంకర్ అన్నారు. సోమవారం జడ్డంగిలో ఎస్. ఐ చినబాబు ఆధ్వర్యంలో జరుగుతున్న వాహన తనిఖీలను సి. ఐ పరిశీలించారు. వాహన చట్ట నిభందనలపై అవగాహన కల్పించారు. రికార్డులు లేని వాహనదారులకు జరిమానాలను వేశారు. దేవుడు, సురేష్, ఎ.పి ఎస్. పి పోలీసులు పాల్గొన్నారు

## తెలుగు సాహిత్యంపై కృషి చేసిన ఆంధ్ర భాషోద్ధారకుడు సి.పి. బ్రౌన్

**- మన మాతృభాష తెలుగును మరవద్దు: జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్**

**పాడేరు, నవంబర్ 10, ప్రభాతవార్త:**



తెలుగు భాషా పరిశోధన మరియు గ్రంథ పరిష్కరణకు సుస్థిరమైన మార్గం వేసిన మహనీయుడు, అటువంటి వారిని ఆదర్శంగా తీసుకోని అందరూ మన మాతృభాష తెలుగును మరవద్దని, తెలుగులో సంతకం అందరూ పెట్టాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అన్నారు. చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ 227వ జయంతి సందర్భంగా సోమవారం కలెక్టరెట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి కె. పద్మలత, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ఎల్ లక్ష్మీ ప్రసాద్ తో కలసి సి.పి. బ్రౌన్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలనగావించి పూలమాల వేసి ఘనంగా నివాళులార్పించారు. 1798 నవంబర్ 10న కలకత్తాలో జన్మించిన బ్రౌన్, ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారిగా పనిచేస్తూనే, మాతృభూమి కాని తెలుగు భాషకు అపారమైన సేవ చేశారన్నారు. 1817లో ఈస్ట్ ఇండియా కంపెనీలో చేరిన బ్రౌన్, 1820లో కడపలో డిప్యూటీ కలెక్టరుగా పనిచేస్తున్న సమయంలో తెలుగు నేర్చుకోవడంలో ఉన్న ఇబ్బందులను గుర్తించి. తెలుగు నేర్చుకోవడానికి సరళమైన, శాస్త్రీయమైన పద్ధతి లేకపోవడం చూసి చలించిపోయారు. ఈ లోటును పూడ్చేందుకే ఆయన తన జీవితాన్ని తెలుగు పరిశోధనకు అంకితం చేశారు. ప్రాచీన తెలుగు కావ్యాలను వెలికితీసి, వాటిని పరిష్కరించి, సామాన్యులకు సైతం అర్థమయ్యేలా ప్రచురించారు, తెలుగు భాషకు ఒక స్థిరమైన, శాస్త్రీయమైన నిఘంటువు, వ్యాకరణం ఏర్పడటానికి ఆయన మార్గదర్శకత్వం వహించారన్నారు.ఈ జయంతి కార్యక్రమానికి వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## నాణ్యత ప్రమాణాలు పాటించడంలో సిబ్బంది అప్రమత్తం

బొబ్బిలి 10 నవంబర్ ప్రభాతవార్త

ఖరీఫ్ వరి కొనుగోలు చేసేటప్పుడు డేటా ఎంట్రీ ఆపరేటర్ టెక్నికల్ సిబ్బంది శాంపిల్ తీసి నాణ్యత ప్రమాణాలు ఉన్న వాటిని ట్రక్సి కొట్టి కొనుగోలు కేంద్రాలు పంపించాలని తహసిల్దార్ శ్రీను. అగ్రికల్చర్ అధికారి మద్ది శ్యాంసుందర్ తెలియజేశారు. రూ.2369 వారికి మద్దతు ధర అందజేస్తున్నమని అన్నారు. సిబ్బంది సక్రముగా పనిచేస్తే అక్కడ తప్పిదాలు ఏర్పడమని మీరు ఎప్పటికప్పుడు అప్డేట్లో ఉండాలని అన్నారు. జిఎస్టి సాయికుమార్ ఎంపీడీవో రవికుమార్ పాల్గొన్నారు.

## బొబ్బిలి కోటలో పడిపూజ

బొబ్బిలి 10 నవంబరు ప్రభాతవార్త



పట్టణ పరిధిలో ఉన్న బొబ్బిలి కోటలో ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే రంగారావు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడి పూజ నిర్వహించారు. సోమవారం అయ్యప్ప భక్తులు కోసం బొబ్బిలి కోటలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజా కార్యక్రమం చేసి అనంతరం వెయ్యి మందికి అన్న ప్రసాదం అందజేశారు.



## బొంతలకోటి"కి జాతీయ అవార్డు ప్రధానం

గజపతినగరం, నవంబర్ 10 (ప్రభాతవార్త)

నేషనల్ గ్లోరీ అవార్డుకు ఎంపికైన డాక్టర్ బొంతలకోటి శంకరరావుకు ఆదివారం విశాఖపట్నంలోనీ సాయి ప్రియా బీచ్ రీసార్ట్స్ లో జరిగిన కార్యక్రమంలో ప్రధానం చేశారు. ఈ విషయాన్ని శంకర్రావు సోమవారం విలేకరుల కు తెలిపారు. కేంద్రప్రభుత్వ దూరదర్శన్ సోషల్ ఆక్టివిస్ట్ డాక్టర్ ఓ.పి.పురోహిత్, పూరి జగన్నాథ ఆలయం ప్రధాన పీఠాదిపతులు భవానిదాస్ మహారాజ్, దేశంలోని ప్రధాన విశ్వ విద్యాలయముల పూర్వ వైస్ ఛాన్సెలర్స్, కమ్యూనిటీ డెవలప్మెంట్ సెంటర్ ఆచార్యులు, చేతులమీదుగా శంకర్రావు మాస్టారు ఈ నేషనల్ గ్లోరీ అవార్డును అందుకున్నారు.ముఖ్య అతిథులు మహారాజ్, రాజ పురోహిత్ మాట్లాడుతూ శంకరరావు మాస్టర్ కళాబోధన దేశంలో అపూర్వ సృష్టి అని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని కొనియాడారు. పూర్వ పార్లమెంట్ సభ్యులు డా.డి.వి.జి శంకరరావు, సి. డి.సి ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్. అన్నపూర్ణ, పువ్వల శ్రీనివాసరావు కూడా పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

దత్తరాజేరు, నవంబర్ 10 (ప్రభాతవార్త)



12వ తేదీన నియోజకవర్గ కేంద్రంలో చేపట్టిన ప్రజా ఉద్యమ కార్యక్రమానికి మండల వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలిరావాలని ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు మండల పార్టీ అధ్యక్షులు రాపాక కృష్ణార్జున తెలిపారు సోమవారం దత్తరాజేరు మాజీ సర్పంచ్ మహాదేవ ఫణేంద్ర ఇంటి వద్ద వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ఉద్యమ పోస్టర్లను ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేస్తే ప్రభుత్వ పేదలకు నాణ్యమైన విద్య వైద్యం అందదు అన్నారు రాష్ట్ర భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని వైసిపి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి 17 ప్రభుత్వ మెడికల్ కళాశాల మంజూరు చేస్తే కూటమి ప్రభుత్వం తమకు స్వార్థం కోసం ప్రైవేటీకరించాలని చూస్తుందన్నారు ఎప్పటికీ రెండు లక్షల కోట్లు రూపాయలు అప్పు చేసిన కూటమి ప్రభుత్వం ఏడాదికి 1000 కోట్లు కేటాయిస్తే చివరి దశలో అసంపూర్తిగా ఉన్న మెడికల్ కళాశాలను పనులు పూర్తవుతాయి అన్నారు ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిన కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరవాలని సూచించారు పెదకాల గ్రామంలో వైయస్సార్ పార్టీ నాయకుడు సామారెడ్డి లక్షణ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం వ్యతిరేకంగా వైద్య కళాశాల ప్రైవేటు కర్ణను నిలుపుదల చేయాలని 600 మంది వైసీపీ అభిమానులతో సంతకాల పెట్టించడం జరిగిందన్నారు గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు వైయస్సార్ పార్టీకి ప్రజలు మొగ్గు చూపుతున్నారని తెలిపారు.మాజీ జడ్పిటిసి మంత్రి అప్పలనాయుడు వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్ నాయుడు సర్పంచ్ క్రాంతి కుమార్ యువజన నాయకుడు దత్తి చిరంజీవి శ్రీను శంకర్ సింహాచలం బాబ్జి పాల్గొన్నారు.

## గురుదేవోభవ" అవార్డు అందుకున్న "చందర్రావు"



గజపతినగరం, నవంబర్ 10 (ప్రభాతవార్త)

మండలంలోని మర్రివలస ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న కనకాల చంద్రావు గురుదేవోభవ జాతీయ అవార్డుకు ఎంపికైన విషయం తెలిసిందే. ఈ అవార్డును ఆదివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రావు మాస్టారు అందుకున్నారు. ప్రముఖ సేవా సంస్థ ప్రగతి ఫౌండేషన్ ఎంపిక చేసిన ఈ అవార్డును ఉపాధ్యాయుడు కనకల చంద్ర రావు హర్యానా మాజీ గవర్నర్, మాజీ కేంద్ర మంత్రివర్యులు బండారు దత్తాత్రేయ, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, దైవజ్ఞ శర్మ గార్ల చేతుల మీదగా అందుకున్నారు. సేవలను వక్తలు ప్రశంసించారు. వల్లూరి ఫౌండేషన్ నిర్వాహకులు డా.వి.ఆర్ శ్రీనివాసరాజు కూడా పాల్గొన్నట్టు తెలిపారు.

12 న మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బైకు ర్యాలీ

## ఉద్యమ పోస్టర్ ఆవిష్కరించిన వైకాపా నాయకులు

గరివిడి, నవంబర్ 10 (ప్రభాతవార్త)




రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా ఈ నెల 12న వైకాపా ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు గరివిడి మండల వైకాపా నాయకులు తెలిపారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణ కు నిరసనగా చేపట్టే ఉద్యమ పోస్టర్ను మండల వైకాపా అధ్యక్షుడు మీసాల విశ్వేశ్వర రావు,మాజీ ఎంపిపి కొనిసి కృష్ణం నాయుడు, వైస్ ఎంపీపీ గుడిమెట్ల శ్రీరాములు నాయుడు, కోనూరు,తాటిగూడ పి ఏ సి ఎస్ మాజీ అధ్యక్షులు యలకల అప్పలనాయుడు, యడ్ల అప్పారావు, కొండపాలెం సర్పంచ్ ప్రతినిధి పి.కుమార్, వైకాపా నాయకులు బొంపల్లి వెంకట రావు, కడుముల రాంబాబు,పల్లి జగదీశ్వర రావు, ఇబ్బాల్ షరీఫ్ తదితరులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మీసాల విశ్వేశ్వర రావు పాత్రికేయులు తో మాట్లాడుతూ కూటమి సర్కారు ప్రభుత్వ కళాశాలలు ప్రైవేటీకరించడం పై మండిపడ్డారు. అమరావతి లో వేల ఎకరాలు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే పాలకులు ప్రభుత్వ వైద్య కళాశాలలు నిర్మించక పోవడం విచారకరమన్నారు. పేదలకు ప్రభుత్వ వైద్య అందకుండా చేయడం హేయమైన చర్య అని వారన్నారు. శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ, జిల్లా వైకాపా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ఆదేశాలు మేరకు నిర్వహించే ప్రభుత్వ వైద్య కళాశాలలు కాపాడుకునేకే ఉద్యమానికి ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. గరివిడి శివారు పెనుబర్తి జంక్షన్ నుండి గరివిడి ప్రధాన రహదారి మీదుగా చీపురుపల్లి తహశీల్దార్ కార్యాలయం వరకు సాగే ర్యాలీ లో 400 కి పైగా బైకులు వినియోగిస్తామన్నారు.

## 13న వికలాంగ విద్యార్థులకు సహాయ ఉపకరణాలు అందించే ఉచిత వైద్య శిబిరం

గరివిడి నవంబర్ 10 (ప్రభాతవార్త)

కొండపాలెం ఉన్నత పాఠశాలలో గల భవిత కేంద్రంలో ఈ నెల 13న వికలాంగ విద్యార్థులకు ఉపకరణాలు సహాయ ఉపకరణాలు అందించే ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారులు పి.రామారావు, డి.అప్పలనాయుడు తెలిపారు. సమగ్ర శిక్షా సహిత విద్యావిభాగం ఆధ్వర్యంలో జరిగే వైద్య శిబిరం కళాశాల, పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న 18 ఏళ్ళ వయస్సు కలిగిన వారు అర్హులన్నారు. గరివిడి,గుర్ల,చీపురుపల్లి, మెరకముడిదాం మండలాలకు చెందిన వారందరు యుడిఐడి, ఆధార్, రేషన్ కార్డు తదితర ధ్రువీకరణ పత్రాలతో హాజరవ్వాలని వారు సూచించారు. మరింత సమాచారం కోసం 9398043117 నెంబర్ సంప్రదించాలని కోరారు.

## శివనామస్మరణతో మారుమ్రోగిన శివాలయాలు



శృంగవరపుకోట,నవంబర్10,ప్రభాతవార్త

కార్తీక మాసం మూడవ సోమవారం కావడంతో భక్తుల శివనామస్మరణతో శివాలయాలు మారుమ్రోగి పోయాయి. ఎస్.కోట పుణ్యగిరి అలాగే మండల పరిధిలో ఉన్న తాటిపూడి, కొత్తూరు, వెంకటరమణపేట, రాజీపేట, గోపాలపల్లి శివాలయాలకు భక్తులు పోటెత్తారు. స్వామి వారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముఖ్యంగా పుణ్యగిరి శ్రీఉమా కోటిలింగేశ్వర స్వామి ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.మొత్తం మీద మూడవ సోమవారం కావడంతో శివాలయాలు కిక్కిరిసి పోయాయి.

## పోలీస్ స్టేషన్లు తనిఖీ చేసిన ఎస్పీ ఏఆర్ దామోదర్

దత్తిరాజేరు నవంబర్ 10 ప్రభాతవార్త



మండలంలోని ఎస్ బూర్జవలస, పెదమానా పురం పోలీస్ స్టేషన్లను జిల్లాఎస్పీ ఏఆర్ దామోదర్ సోమ వారం తనిఖీ చేశారు ముందుగా పోలీస్ స్టేషన్ చుట్టుపక్కల పరిసరాలను పరిశీలించారు క్రైమ్ రికార్డులు సీజైన వాహనాలను కోర్టు ద్వారా వేగవంతంగా పరిష్కారం చేయాలని అన్నారు అనంతరం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ గంజాయి తాగిన అమ్మిన రవాణా చేసిన వారిపై చట్టపరమైన క్రిమినల్ కేసులు పెడతామని అన్నారు సైబర్ క్రైమ్ లపై మేము తక్షణమే చర్యలు చేపడతామని వాటిని అవగాహన కలిగి ఉండాలని ఫోన్ కాల్ వస్తే వారికి లొంగిపోకూడదని వెంటనే పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయాలని అన్నారు ట్రాఫిక్ సమస్యలపై దృష్టి సారించాలని వృద్ధులు వికలాంగులు ఆడపిల్లలపై అక్రమాలు చేసే వారిపై కఠిన చర్యలు విధించనున్నారు తాగి డ్రైవింగ్ చేసిన వారిపై కఠిన శిక్షలు విధించాలని పోలీసులను ఆదేశించారు రహదారులు ఆక్రమించి వ్యాపారం చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షలు విధించి విధిగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట డిఎస్పీ భవ్య రెడ్డి సిఐ రమణ ఎస్సైలు రాజేష్ జయంతి పోలీసులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కలింగ కోమటి కలింగవైస్య కార్పొరేషన్ డైరెక్టర్గా సాయి రమేష్

బొబ్బిలి నవంబర్ 10 ప్రభాతవార్త



పట్టణానికి చెందిన సుంకర సాయి రమే రాష్ట్ర కళింగ వైశ్య కోమటి కార్పొరేషన్ డైరెక్టర్గా సుంకరి సాయ రమేష్ సీనియర్ తెలుగుదేశం పార్టీ లీడర్ ఎంపికయ్యారని అన్నారు. ఈ అవకాశాన్ని స్థానిక నాయన సోదరులు సుజయకృష్ణ రంగారావు. ఆర్విఎస్ కే రంగారావు ఎమ్మెల్యే సిఫార్సుతో ఈ పదవి వచ్చిందని వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని సుంకర సాయి రమేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు తదితర నాయకులు సాయి రమేష్ అభినందించారు.

## 11న దివ్యాంగుల ఉపకరణాల కొరకు గుర్తింపు శిబిరం

రామభద్రపురం, నవంబర్ 10 ప్రభాతవార్త

రామభద్రపురం, బొబ్బిలి, బాడంగి, తెర్లాం మండలాలకు సంబంధించిన 3సం,లనుండి 18 సంవత్సరముల గల విభిన్న ప్రతిభావంతుల పిల్లలు అందరికీ ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ కొరకై రాష్ట్ర పథక సంచాలకులు, జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు సమగ్రశిక్ష వారి సౌజన్యంతో తేదీ 11.11.2025న వైద్య నిర్ధారణ శిభిరం రామభద్రపురం భవిత కేంద్రం వద్ద అనుభవజ్ఞులు అయిన వైద్యులచే, ప్రముఖ కృత్రిమ అవయవాల తయారీకేంద్రం అలిమ్కో వారి సహాయంతో నిర్వహించ బడుతుంది, కావున వీల్ చైర్ ట్రైసైకిల్, వినికిడి యంత్రాలు అవసరం ఉన్న విభిన్న ప్రతిభావంతుల పిల్లలు ఆధార్, సదరం, యుడిఐడి కార్డ్,రేషన్ కార్డు,రెండు ఫొటోలు తీసుకొని వచ్చి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎంఈఓ 1!!2 తిరుమల ప్రసాద్,పెంటయ్య ప్రకటనలో తెలియజేసారు.

## కూటమి ప్రభుత్వంలో వైద్యం అందని ద్రాక్ష : మాజీ డిసీఎం..

### మెడికల్ కాలేజీల ప్రవేటీకరణ వ్యతిరేక ర్యాలీ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

సాలూరు నవంబర్ 10 ప్రభాతవార్త



నాడు వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల వైద్యం కోసం మెడికల్ కాలేజీలు తీసుకొస్తే నేడు కూటమి సర్కార్లో చంద్రబాబు బినామీల నైవేద్యం కోసం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చేస్తున్నారని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర ఆరోపించారు. సోమవారం ఉదయం ఆయన నివాసం వద్ద వైసీపీ శ్రేణులకు కలిసి ఈనెల 12వ తేదీ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేక భారీర్యాలీ గోడపత్రిక ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతు ఆరోగ్యమనేది వైద్యం ద్వారా వస్తుందని ఆ వైద్యమనేది ప్రజలకు ఉచితంగా అందాలని స్పష్టం చేశారు. అలాగే మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేస్తే వైద్యం పేదప్రజలకు అందని ద్రాక్ష అవుతుందని క్లారిటీ ఇచ్చారు. అందుకే నియోజవర్గ ప్రజలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మేధావులు అలాగే పార్టీలతో సంబంధం లేకుండా సిపిఎం, సిపిఐ కాంగ్రెస్ పార్టీ వారు ఈ వ్యతిరేక ర్యాలీలో పాల్గొని మనయొక్క మనోభావులు ఇంకా అభిప్రాయాలు కూటమి సర్కార్ కళ్ళు తెరిపించినట్లు చేయాలని కోరారు. అంతేకాకుండా ప్రజా వైద్యమనేది ప్రజల హక్కని దానిని హరించడం చాలా దారుణమని అలాగే ప్రజలపక్షాన నిలబడే ప్రతి ఒక్కరూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ర్యాలీకి వచ్చి విజయవంతం చేయాలని మాజీ డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు పార్టీ టౌన్ ప్రెసిడెంట్ అప్పలనాయుడు, గిరి రఘు, గొర్లె మధు, రమణ,రెడ్డి సురేష్,రామకృష్ణ,భరత్, తదితరులు పాల్గొన్నారు.



## రామతీర్థంలో ఘనంగా కార్తీక సోమవార పూజలు

నెల్లిమర్ల, నవంబర్ 10, ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానానికి కార్తీక మాస మూడో సోమవారం పవిత్ర దినాన్ని పురస్కరించుకొని భక్తులు పోటెత్తారు. వేకువ జాము నుంచే భక్తులు వేలాదిగా దేవస్థానానికి తరలి వచ్చారు. ప్రధానంగా ఉమా సదాశివ ఆలయాన్ని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయ అర్చకులు రేజేటి మల్లికార్జున శర్మ నుంచి ఆశీర్వాదం అందుకు న్నారు. శివాలయం వద్ద భక్తులతో క్యూలైన్లు బార్లు తీరాయి. కార్తిక సోమవారాన్ని పురస్కరించుకొని పలువురు శివ భక్తులు శివమాల ధారణ చేశారు. వీరికి అర్చకులు మల్లికార్జున శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి మాల ధారణ చేయించారు. అనంతరం భక్తులు ప్రధాన దేవాలయానికి చేరుకొని సీతారా ములను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాని దేవాలయం వద్ద కూడా క్యూలైన్లు భక్తులతో బార్లు తీరాయి. భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా దేవస్థానం ఈవో వై శ్రీనివాసరావు పర్యవేక్షణలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నెల్లిమర్ల పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## ఎస్పీ దామోదర్ తనిఖీలు..



గజపతినగరం, నవంబర్ 10 (ప్రభాతవార్త)

జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ను సందర్శించి తనిఖీలు చేశారు. సాధారణ తనిఖీల్లో భాగంగా స్థానిక స్టేషన్ కు వచ్చిన ఆయన పోలీస్ స్టేషన్ పరిసరాలను క్షుణంగా పరిశీలించారు. లాకప్ గదులను, రిసెప్షన్ కౌంటర్లో రిజిస్టర్లను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను తనిఖీ చేశారు. అనంతరం ఎస్సై కిరణ్ కుమార్ నాయుడు ను కేసులు వివరాలుపై ప్రశ్నించారు. సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు వాడకంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి డిఎస్పి భవ్య రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ సి.ఏ.వి రమణ, సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ నాయుడు పాల్గొన్నారు.



## శివాలయం నిర్మాణానికి లక్ష విరాళం

వేపాడ, నవంబరు 10, ప్రభాతవార్త:

మండలంలోని చామలాదేవి అగ్రహారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం నిర్మాణానికీ ఒక లక్ష రూపాయలు విరాళం అందించి ఉదారతను చాటుకున్న సంఘటన చోటు చేసుకుంది.ఈ గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు కొత్తవలస మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోటాన అర్జునరావు, సత్యవతి దంపతులు విరాళము అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఏడేళ్ల క్రితం గ్రామానికి చెందిన కోటాన వారి భూముల్లో పనులు చేస్తుండగా శివలింగం వెలిసింది. దీంతో గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు కోటాన అర్జునరావు సత్యవతి దంపతులు గ్రామ సర్పంచ్ సేనాపతి లీల అప్పారావు చేతుల మీదగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కోటాన పైడింనాయుడుకి లక్ష రూపాయల నగదును అందించారు. అలాగే విరాళధాత కోటాన అర్జున రావు మాట్లాడుతూ ఆ భగవంతుని సత్సంకల్పంతో శివాలయం నిర్మాణానికి అందరం కలిసి ముందుకి వెళ్దామని ఆ భగవంతుని కృప ఉంటే ఈ ఏడాది లాగే వచ్చే ఏడాది కూడా మరోక లక్ష విరాళంగా అందిస్తానని హామీ ఇచ్చారు.

## సాధారణ సర్వసభ్య సమావేశానికి అందరూ హాజరు కావాలి: ఎంపీడీవో

మక్కువ నవంబర్ 10 ప్రభాతవార్త



మక్కువ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు సాధారణ సర్వ సభ్య సమావేశం ఎంపీపీ మర్రి పారమ్మ ఆధ్వర్యంలో ఉదయం 11 గంట లకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అర్జునరావు తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు. మధ్యాహ్నం 2:30కు 2026..27 సంవత్స రానికి సంబంధించి బడ్జెట్ సమావేశం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ప్రజా ఉద్యమంలో భాగస్వామ్యులు కావాలి.. వైసీపీ నేతల పిలుపు




చీపురుపల్లి నవంబర్ర 10 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అమలు జరుపుతున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా ఈ నెల 12న చేపడుతున్న ప్రజా ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని చీపురుపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం వలిరెడ్డి శ్రీనివాస నాయుడు మీసాల వరహాల నాయుడు కోరారు. పాలకొండ గరివిడి మెయిన్ రోడ్ లో గల శంకర్ ఫంక్షన్ హాల్ దగ్గర నుండి బైక్ ర్యాలీ ప్రారంభం అవుతుంది అన్నారు. గరివిడి నుండి చీపురుపల్లి మూడు రోడ్ల కూడలి వరకు బైక్ ర్యాలీ ప్రారంభం అనంతరం స్థానిక మూడు రోడ్ల కూడలి కూటమి ప్రభుత్వ అరాచకాల పైన నిరసన తెలియజేయడమవుతుందన్నారు. శాసనమండలి ప్రతిపక్ష నాయకులు బొత్స సత్యనారాయణ మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్. జిల్లా పరిషత్తు చైర్మన్ మజ్జి శ్రీనివాసరావులు పాల్గొని కూటమి ప్రభుత్వ అరాచకాలను ఎండగడతారన్నారు. నియోజకవర్గం యూత్ అధ్యక్షులు బెల్లాన వంశీ, జిల్లా మేధావుల అధ్యక్షులు కొంచాడ శ్రీనివాస్ కుమార్, టౌన్ అధ్యక్షులు పతివాడ రాజారావు, నియోజకవర్గం మేధావుల అధ్యక్షులు రాజు మాస్టారు, సర్పంచ్ రఘుమండ త్రినాథ్, వైస్సార్ పార్టీ నాయకులు ఇప్పిలి గోవింద, గవిడి సురేష్, ముళ్ళు పైడిరాజు,గిరిడి రామదాసు, నియోజకవర్గం పార్టీ డిజిటల్ మేనేజర్ కర్రోతు ప్రసాద్, కోసిరెడ్డి రమణ పిసిని శ్రీను,చింతాడ లక్ష్మ ్మణ,రేవల్ల సత్తిబాబు, కర్రోతు రమణ,పాండ్రంకి సత్యం, బలగ రమేష్, సోషల్ మీడియా నియోజకవర్గం కన్వీనర్ ప్రభాత్, జమ్ము అప్పలనాయుడు, రౌతు పైడిరాజు,కంచు పల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అలజంగిలో ఉచిత కంటి వైద్య శిబిరం

చీపురుపల్లి నవంబర్ 10 ప్రభాతవార్త



చీపురుపల్లి మండలం అలజంగి గ్రామంలో సోమవారం డా.బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్సీపీ మండల వైస్ ప్రెసిడెంట్,మాజీ సర్పంచ్ రఘుమండ త్రినాధరావు పాల్గొనగా ఈ శిబిరంలో 50 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో సుమారు 15మందికి విజయనగరం పుష్పగిరి కంటి ఆసుపత్రి లో శాస్త్ర చికిత్సలు అవసరం కావడంతో ఆసుపత్రికి తరలించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బి.కిషోర్ కుమార్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు డి.రాము మానవీయత స్వచ్ఛంద సంస్థ అద్యక్షులు గోవిందరాజులు నవభారత్ ఫౌండేషన్ యు.హరి పుష్పగిరి ఆసుపత్రి క్యాంప్ మేనేజర్ బి.నాగరాజు కంటివైద్య నిపుణులు జి.పావని ప్రియ వై.పందు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years



## శివనామస్మరణతో మారుమోగిన సైవక్షేత్రాలు

కొమరాడ, నవంబర్10, ప్రభాతవార్త

శివనామస్మరణతో కొమరాడ మండలంలో పలు శైవక్షేత్రాలు మార్మోగాయి. కార్తీక సోమవారం కావడంతో నాగావళిజంఝావతి నదుల సంగమంలో అధిక సంఖ్యలో భక్తులు నదీ స్నానాలు ఆచరించి గుంప సోమేశ్వర స్వామిని దర్శించుకుని అభిషేకాలు చేశారు. కొట్టు, కొమరాడ, చోళ్ళపదం, గుమడ, దేవుకోన, రాజ్యలక్ష్మీ ్మపురం, శివిని, పాలెం తదితర గ్రామాలలో ఉన్న శివాలయాలలో భక్తులు పూజలు చేశారు.

## నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ సత్యవతిని అభినందించిన వైసీపీ నాయకులు

నెల్లిమర్ల, నవంబర్ 10, ప్రభాతవార్త

రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్గా నియమితులైన జరజాపు పేట గ్రామానికి చెంది టిడిపి నాయకురాలు కాళ్ల సత్యవతిని అదే గ్రామానికి చెందిన నాగవంశం కులానికి చెందిన వైసిపి నాయకులు అభినందించారు. సత్యవతికి రాష్ట్రస్థాయి నాగవసం కార్పొరేషన్ డైరెక్టర్గా పదవి రావడం పట్ల వారంతా హర్షం వ్యక్తం చేశారు. నగర పంచాయతీ వైస్ చైర్మన్ రామారావు, కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మద్దిల వాసు సత్యవతికి దుస్సాలువతో సత్కరించారు. రామారావు మాట్లాడుతూ నాగవంశం కులస్థుల సంక్షేమనికిసత్యవతి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రామారావు వాసులతో పాటు వైసిపి నాయకులు నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి, నల్లి శివకుమార్, కనకల హైమావతి పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రవేటీకరణ వ్యతిరేకిస్తూ పోస్టర్ను ఆవిష్కరణ

కొత్తవలస, నవంబర్ 10, ప్రభాతవార్త



కొత్తవలస వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు "వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమం" పోస్టర్ను ఆవిష్కరణ రాష్ట్ర కార్యదర్శి నెక్కల నాయుడుబాబు, శృంగవరపు కోట నియోజకవర్గం నాయకులు, సోమవారం అవిష్కిరంచిరు. వారు మాట్లాడుతు నవంబర్ 12న నియోజకవర్గ కేంద్రంలో జరిగే ర్యాలీ వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద యెత్తున పాల్గోని విజయవంతం చేయాలి అని పిలుపు నిచ్చారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గోరపల్లి శివ, జగన్నాధం, మోపాడ కుమార్, సత్యన్నారాయణ, గొర్లె రవికుమార్, నీలంశెట్టి గోపమ్మ, పాల్గొన్నారు.



## పంటలను పాడు చేస్తున్న ఏనుగుల గుంపు

కొమరాడ నవంబర్ 10 ప్రభాతవార్త

గజరాజులు గుంపు కొమరాడ మండలం చెక్కవలస, మాదలంగి గ్రామాల మధ్య ఉన్న పంట పొలాలలో గత రెండు రోజులుగా సంచరిస్తున్నట్లు రైతులు తెలిపారు. ఏనుగులు గుంపు పంట పొలాలలో సంచరించడం వల్ల పంటలు పూర్తిగా నాశనమవు తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి కొద్ది రోజులలో వరి పంట చేతికి అంది వస్తుందన్న తరుణంలో ఏనుగుల గుంపు పంటలను పాడు చేయడంతో తాము పెట్టిన మదుపులు కూడా దక్కే పరిస్థితి లేదని ఆవేదన చెందుతున్నారు తక్షణమే ఏనుగుల గుంపులు ఈ ప్రాంతం నుంచి తరలించి రైతులను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## సెంచూరియన్లో లక్ష దీపోత్సవ సమారాధ

నెల్లిమర్ల, నవంబర్ 10, ప్రభాతవార్త

కార్తీక మాసోత్స వాన్ని పురస్కరించుకొని సోమవారం రాత్రి సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో లక్ష దీపోత్స వ సమారాధన నిర్వహించారు. ఆ సంస్థ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డి. ఎన్. రావు, సతీమణి పద్మ దంపతులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం లో వైస్ ఛాన్సె లర్ ప్రొఫెసర్ మహంతి, డీన్లు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అమృత భూమి ఆర్గానిక్ బయో ఇన్పుట్ రిసోర్స్ సెంటర్ ప్రారంభం

మక్కువ నవంబర్ 10 ప్రభాతవార్త:



మక్కువ మండలం పనసభద్ర పంచాయతీ దుగ్గేరు గ్రామంలో సోమవారం మండల వ్యవసాయాధికారిని ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ బయో ఇన్పుట్ రిసోర్స్ సెంటర్ ప్రారంభించారు. ముందుగా వ్యవసాయ అధికారిని చింతల భారతి, గ్రామ సర్పంచ్ సీదరపు నాగేశ్వరావు కలసి రిబ్బన్ కట్ చేసి, అమృత భూమి ఆర్గానిక్ నేచురల్ బయో ఇన్పుట్స్ మరియు అవుట్ పుట్ సెంటర్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ సహజ సిద్ధంగా పండించిన ఆహార ఉత్పత్తులనే తిందాం, ఆరోగ్యాన్ని కాపాడుకుందామని, ప్రకృతి వ్యవసాయం ప్రతీ ఒక్కరు చెయ్యాలని సూచించారు. ఏఈఓ వెన్నెల, ప్రకృతి వ్యవసాయ మండల ఇంచార్జి ఉర్లక నాగార్జున, గ్రామ పెద్దలు వేగుల వీరాభోగం, పోతుల దుర్గారావు, షాపు యజమాని దీసరి వెంకటరావు, ఐసిఆర్పీలు రెడ్డి సుందరరావు, కొండతామర అప్పలరాజు, సీదరపు పాపారావు, ఊయక భగత్, మచ్చ చంటి, రైతులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లోచోరి పోలీస్ ఎంక్వయిరీ .. 37 వేలు క్యాష్ 7 గ్రాముల గోల్డ్ మిస్సింగ్



సాలూరు నవంబర్ 10 ప్రభాతవార్త :

సాలూరు పట్టణ పరిధి బంగారమ్మపేటలో గతరాత్రి తాళం వేసిన ఇంట్లో దొంగతనం జరిగిందని టౌన్ సీఐ అప్పలనాయుడు స్థానిక విలేకరులకు తెలిపారు.సోమవారం ఆయన తెలియజేసిన వివరాలు ఇలా ఉన్నాయి. బంగారమ్మపేటలో నివాసం ఉంటున్న దేవిపల్లి. వెంకట్రావు భార్యలక్ష్మీ ్మతో కలసి విశాఖపట్నంలో ఉంటున్న తన కూతురు ఇంటికి అయ్యప్పస్వామి పూజ నిమిత్తం వెళ్లారన్నారు. దీంతో ఇంట్లో ఎవరూ లేరని రెక్కీ నిర్వహించిన దొంగలు తాళంవేసిన ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉన్న 37 వేలు నగదు ఇంకా 7 గ్రాముల బంగారం దొంగతనం చేసారన్నారు. ఈ విషయం వెంకట్రావు ఇంటి పక్కన ఉన్న శేఖర్ ఫోన్ చేసి సమాచారం ఇవ్వగా హుటాహుటిన విశాఖ నుండి వచ్చిన వెంకట్రావు ఇంట్లోకి వెళ్లి చూడగా బంగా రం, నగదు దొంగతనం జరిగిందని గమనించారు. వారు వెంటనే టౌన్ పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయగా కేసునమోదు చేసి ఎస్.ఐ.అనిల్ కుమార్ పోలీస్ స్టాఫ్దర్యాప్తు చేపట్టారని సీఐ తెలియజేశారు.

## కొత్తవెలగాడ ఆలయ శివ లింగానికి వెండి నాగాభరణం వితరణ



విజయనగరం, నవంబర్ 10, ప్రభాతవార్త

ప్రతినిధిగంట్యాడ మండలం కొత్తవెలగాడ గ్రామంలోని శ్రీ దక్షి ణ కాళీ శివ గణేశ్ ఆలయంలోని శివలింగానికి ఒక లక్ష 60 వేల రూపాయల విలువ గల వెండి నాగాభరణాన్ని ఆ గ్రామానికి చెందిన, జరజాపు పేట ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు శివుకు బంగారయ్య, ఆ గ్రామ మాజీ సర్పంచ్ రామసూర్యం కలసి వితరణగా అంద జేశారు. కార్తీక మాస పవిత్ర మూడో సోమవారాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శివలింగానికి కొత్తగా తయారు చేసిన నాగాభరణాన్ని అలంకరించారు. గ్రామస్తులు బంగారయ్య మాష్టారిని, రామ సూర్యాన్ని అభినందించారు.



## ఓం నమశ్శివాయ.. మార్మ్మ్రోగిన శివాలయాలు

గజపతినగరం, నవంబర్ 10, ప్రభాతవార్త

కార్తీక మూడో సోమవారం కావడంతో సోమవారం మండ లంలోని శివాలయాలు, పలు దేవాలయాలు శివనామస్మరణతో మారు మ్రోగాయి. గజపతినగరం శివాలయం, అలాగే వెంకటాపురంలోని అభయ ఆంజనేయ ఆలయంలో గల మర్కస శివలింగానికి సహస్ర లింగార్చన చేసి భక్తులు తమ స్వహస్తాలతో సహస్ర దీపలంకరణ చేశారు. సంత తోటలో గల శివాలయం భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక సత్యసాయి మందిరం ఎదుట ఉప్పుగల్లుతో వేసిన శివలింగ ఆకారం విద్యుత్ కాంతులు నడుమ ఆకర్షణగా నిలిచింది. భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## టిడిపి నేత సత్యవతికిరాష్ట్ర స్థాయి డైరెక్టర్ పదవి..

నెల్లిమర్ల, నవంబర్ 10, ప్రభాతవార్త

నెల్లిమర్ల నగర పంచాయతీ జరజాపు పేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకురాలు కాళ్ల సత్యవతి రాష్ట్ర నాగవంశం సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్గా నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. సత్య వతి గత 30 సంవత్స రాలుగా తెలుగుదేశం పార్టీలో కొన సాగుతూ పార్టీ పటిష్టత కు కృషి చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో గ్రామాభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. 2020లో జరిగిన స్థానిక ఎన్నికలలో నెల్లిమర్ల నగర పంచాయతీ జరజాపు పేటలోని 19వ వార్డుకుటిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. నెల్లిమర్ల నగర పంచాయతీ లో టిడిపిలో చెరుకైన మహిళా నాయకురాలుగా ఆమెకు పేరు ఉంది. సత్యవతికి రాష్ట్రస్థాయి పదవి రావడం ప పార్టీ శ్రేణుల్లో సర్వత్రా హర్షం వ్యక్తం

# ఐటిడిఏ ప్రజా గ్రీవెన్స్‌కు 54 వినతులు



సీతంపేట, నవంబర్ 10 ప్రభాతవార్త

సీతంపేట ఐటీడీఏ ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ 54 వినతులు స్వీకరించినట్లు ట్రైబుల్ వెల్ఫేర్ ఈఈ రమాదేవి, డిప్యూటీ డిఈవో జి.రామ్మోహన్ రావు తెలిపారు. సీతంపేట మండలం చిన్నరామ గ్రామానికి చెందిన బిడ్డిక శ్రీరాములు అన్నదాత సుఖీభవ డబ్బులు ఇప్పించాలని వినతి పత్రం సమర్పించారు. మోహన్ కాలనీకి చెందిన సవర సరస్వతి కుట్టుమిషన్ మంజూరు చేయాలని, ఈతమానుగూడకి చెందిన సవర కూర్మారావు నాటు కోళ్ల షెడ్డు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపిడి శ్రీహరిరావు, డీపీయం రమణ, పశు సంవర్ధక శాఖ ఏడి శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ డిఈ రాధారాణి, పాల్గొన్నారు.

# హరహర మహాదేవ శంభోశంకరా...!

## ఉమా పాలేశ్వర సన్నిధిలో మహా అన్నసమారాధన



సంతబొమ్మాళి, నవంబర్ 10 ప్రభాతవార్త :

కార్తీకమాసం మూడో సోమవారం సందర్భంగా మండలంలోని శివాలయాలు హర హర మహాదేవ శంభోశంకరా అంటూ శివ నామ స్మరణతో హోరెత్తాయి. వేకువజాము నుంచే శివాలయాలలో భక్తులు బారులు తీరారు. సంతబొమ్మాళి ఉమా పాలేశ్వర స్వామి ఆలయంలో వేకువ జామున రెండు గంటల నుంచే ఉమాపాలేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు ఆరంభమయ్యాయి. అలాగే కాపు గోదాయవలస శివ సన్నిధిలో పరమ శివునికి విశేష పూజలు నిర్వహించారు. మూలపేట ముక్తేశ్వర స్వామి ఆలయంలో వేలాది మంది భక్తులు స్వామిని పూజించారు. బోరుభద్ర, డీజిపురం, నౌపడ, పాలనాయుడు పేట వల్లేవలస, వడ్డివాడ, భావనపాడు, సున్నాపల్లి తదితర గ్రామాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సంతబొమ్మాళిలోని ఉమా పాలేశ్వర స్వామి సన్నిధిలో మహా అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. వేలాది మంది భక్తులు ఈ అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ప్రసాదం ఆరగించి తరించారు. ప్రతి ఏటా మూడో సోమవారం ఈ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు సంఘటితంగా భక్తులు సహకారంతో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం నిర్వహించారు. మూడు రోడ్లు కూడలి అయిన ఈ ఉమా పాలేశ్వరస్వామి సన్నిధి అన్నసమారాధనలో సంతబొమ్మాళి పంచాయతీలోని భక్తులతో పాటు తాళ్లవలస, వడ్డీతాండ్ర గ్రామ పంచాయతీ లనుంచి భక్తులు తరలి వచ్చి పాల్గొన్నారు. అలాగే రావివలస ఎండల మల్లికార్జున స్వామి దర్శనం కోసం ఆటోలు ద్విచక్ర వాహనాలలో ఈ రూటులో వెళ్లిన వేలాది మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలోసంతబొమ్మాళి ఎస్సై సింహాచలం ఆధ్వర్యంలో పోలీసులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా గట్టి బందోబస్త్ ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, యువకులు ఈ అన్న సమారాధనలో పాల్గొని సేవలు అందించారు.

# కాకినాడ శ్రీఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం




శ్రీకాకుళం, నవంబర్ 10 ప్రభాతవార్త

స్థానిక ఆర్ట్స్ కళాశాల రోడ్డులో గల కాకినాడ శ్రీఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థులు వాకలవలస గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వాకలవలస గ్రామ పంచాయతీ కార్యాలయ పరిసరాలను మరియు వీధులను శుభ్రం చేసి మొక్కలను నాటారు. అనంతరం విద్యార్థులు ప్లాస్టిక్ నివారణ కొరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నినాదాలు చేస్తూ ప్లాస్టిక్‌ను నివారించమని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ ముప్పు నివారించే మార్గాలను తెలుపుతూ విద్యార్థులు నినాదాలు చేశారు. సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.వి.వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రతిరోజు ప్రపంచ వ్యాప్తంగా కొన్ని లక్షల టన్నులకు పైగా ప్లాస్టిక్ వినియోగం జరుగుతున్నదని దీని వలన పర్యావరణానికి ఎంతో ముప్పు జరుగుతున్నదని అన్నారు. ప్రతీ ఒక్కరూ ప్లాస్టిక్‌ను నివారించిన యెడల మానవాళిని భవిష్యత్తు ప్రమాదం నుండి కాపాడవచ్చునని తెలిపారు. తమ విద్యార్థులు చేపట్టిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం సందర్భంగా ప్రజలలో అవగాహన తీసుకురావడం తమ ధ్యేయమని తెలిపారు. విద్యార్థులు వీధి వీధి తిరుగుతూ నినాదాలు చేస్తూ ర్యాలీ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం పంచాయతీ కార్యాలయాన్ని శుభ్రపరిచారు.

# ఘనంగా కార్తీక మాసం మూడో సోమవారం ప్రత్యేక పూజలు



ఎచ్చెర్ల, నవంబర్ 10 ప్రభాతవార్త

ఎచ్చెర్ల మండలం పొన్నాడ పంచాయతీ పాతపొన్నాడ గ్రామంలో శ్రీకాత్యాయని సహిత కాశీవిశ్వేశ్వర శివాలయంలో కార్తీక మాసం మూడో సోమవారం ప్రత్యేక పూజలు ప్రధాన అర్చకులు మరియు హనుమత్ ఉపాశకులు రేజేటి చిట్ట వెంకటనారాయణమూర్తి పంతులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలాగే కార్తీక మాసం 4వ సోమవారం కూడా ఏకాహం, తిరువీధి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సోమవారం 15 మందికి శివమాలలు వేయడం జరిగిందని, వారికి ప్రతి రోజు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# హర హర మహాదేవ శంభో శంకర...!



జలుమూరు, నవంబర్ 10 ప్రభాతవార్త

కార్తీక మాసం మూడో సోమవారం శ్రీముఖలింగేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. వంశధార నదీ తీరంలో భక్తులు వేకువజాము నుంచే స్నానం చేసి క్యూలైన్‌లో కిటకిటలాడారు. హర హర మహాదేవ శంభో శంకర శివనామ స్మరణతో ఆలయం భక్తులతో హోరెత్తింది. ఒరిస్సా, తెలంగాణ రాష్ట్రాల నుండి కూడా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నరసన్నపేట సీఐ ఎం.శ్రీనివాసరావు, స్థానిక ఎస్సై అశోక్‌బాబు ఆధ్వర్యంలో సుమారు 70 మంది సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉండడంతో ఈవో ట. ఏడుకొండలు అందుకు తగ్గ ఏర్పాట్లు చేశారు. భక్తులకు వైద్యాధికారులు గురునాధరావు, ప్రసన్నలక్ష్మి, సిబ్బంది అందుబాటులో ఉండి సేవలను అందించారు.

# కోటి సంతకాలు గవర్నర్‌కు అందజేస్తాం



కోటబొమ్మాళి, నవంబర్ 10 ప్రభాతవార్త:

ప్రభుత్వం మెడికల్ కళాశాలను ప్రైవేటు పరం చేయడాన్ని నిరసనగా సేకరించిన కోటి సంతకాలను రాష్ట్ర గవర్నర్‌కు అందజేస్తామని మాజీ ఉపముఖ్యమంత్రి, వైకాపా జిల్లా అధ్యక్షులు ధర్మాన క్రిష్ణదాస్, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేరాడ తిలక్‌లు అన్నారు. మండలం యలమంచిలి, లఖందిడ్డి, గంగరాం పంచాయతీలలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో వీరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రైవేటీకరణను ప్రజలందరూ పెద్ద ఎత్తున వ్యతిరేకించాలని కోరారు. ప్రజల ఓట్లతో ఎన్నో ఏళ్ళు గెలిచిన కేంద్ర రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడు జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమీ లేదని అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత ఇస్తామని చెప్పిన సూపర్ సిక్స్ హామీలను విస్మరించారని ధ్వజమెత్తారు. మెడికల్ కళాశాలు ప్రైవేటీకరణతో పేద విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సంపతిరావు హేమసుందరరాజు, జిల్లా ఉపాధ్యక్షులు అన్నెపు రామారావు, ఎంపీపీ రాసంకి ఉమామల్లేశ్వరరావు, దుబ్బ వెంకటరావు, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ ఉపాధ్యక్షులు నూక సత్యరాజు, పేడాడ వెంకటరావు, వైస్ ఎంపీపీ దుక్క రామకృష్ణ, సుంకరి జనార్దన్ రెడ్డి, విప్ప బొడ్డు అప్పన్న, కాళ్ళ సంజీవరావు, సింగపూరపు వినోద్, కాల గణపతిరావు, మెట్ట సింహాచలం, బొడ్డు వెంకటరమణ, శ్రీనివాస్ రెడ్డి, పొన్నాడ మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

# శివాలయాల్లో అర్చన, ఆరాధనలతో సేవలు అందుకుంటున్న శివయ్య



సరుబుజ్జిలి, నవంబర్ 10 ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల సరుబుజ్జిలి గ్రామంలో ఉమా సోమనాథేశ్వరాలయంలో కార్తీక మాసం వచ్చిందంటే చాలు శివ భక్తులతో సందడిగా ఉంటుంది. అది ప్రత్యేకంగా సోమ వారాలంటే చెప్పుకోవాల్సిన అవసరం లేదు ఎక్కడ చూసినా బారులు తీరిన భక్తులతో కోలాహలంగా ఉంటాయి శివాలయాలు. మూడో సోమవారం కావడంతో మండల కేంద్రంలో ఉమా రామలింగేశ్వరాలయం, సరుబుజ్జిలిలో ఉమా సోమనాథేశ్వరాలయం, ఎరగాం మధుర పెద్దమాలపేటలో నీలకంఠేశ్వర ఆలయంలో బారులతో భక్తులు ఉదయం నాలుగు గంటల నుంచి మధ్యాహ్నం వరకు కిటకిట లాడింది. పెదమాలపేటలో శివ లింగం స్వయంభు అవడం వల్ల మరియు దక్షిణ కాశీగా పేరొందిన శ్రీముఖలింగంలో ఒక్క లింగం తక్కువ కోటి శివలింగాల్లో భాగంగా వంశధార నది తీరంలో మధురమాలపేట వద్ద వెలసిన నీలకంఠేశ్వర లిం గం ఒకటిగా భక్తులు నమ్మకం. అందువల్ల ఈ శివాలయంలో ఎప్పటికప్పుడు రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు జరుగుతూనే ఉంటాయి. ఈ కార్తీక సోమవారం స్థానికులు, చుట్టుప్రక్కల గ్రామాల వారు పూజా అనంతరం ఆలయ ప్రాంగణంలో గుంపులు గుంపులుగా వనభోజనాలు చేస్తారు. సాయంత్రం వరకు ఆలయం భక్త జన కొలాహలంతో సందడిగా ఉంటుందని, ఈ ఆలయంలో రోజు కాసేపు కూర్చుంటే పచ్చని చెట్ల ప్రకృతితో మనస్సు ప్రశాంతంగా, ఆహ్లాదకరంగా ఉంటుందని భక్తులు తెలుపుతున్నారు.

# అయ్యప్ప స్వాములకు కార్తీక మాస మహా భారీ అన్నప్రసాద వితరణ



ఆముదాలవలస, నవంబర్ 10 ప్రభాతవార్త:

కార్తీక మాసం సందర్భంగా అయ్యప్ప స్వామి మాల ధారణ దీక్ష స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మహా అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. కార్తీక మాస మూడో సోమవారం సందర్భంగా ఆముదాలవలస పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వాములకు కొత్త కోటవారి వీధికి చెందిన బొడ్డేపల్లి తేజేశ్వరరావు, పారిజాతం దంపతులు ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. అనంతరం అయ్యప్ప భక్తులకు ఫలదాన కార్యక్రమం చేపట్టారు. మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, ఆలయ కమిటీ నిర్వహణ సభ్యులు అన్నెపు సురేష్, సిల్లా మల్లికార్జునరావు, అయ్యప్ప భక్తులు కెవి రమణమూర్తి, గొండు రమణమూర్తి, పాల్గొన్నారు.

# 150 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



సీతంపేట, నవంబర్ 10 ప్రభాతవార్త

దోనుబాయి గ్రామంలో 150 మంది నిరుపేద గిరిజన వృద్ధులకు చీరలు, దోవతులు, దుప్పట్లను సోమవారం పంపిణీ చేశారు. విజయనగరం జిల్లా రాజాం నగర పంచాయతీ పునుగుటివలస గ్రామానికి చెందిన శాసపు వెంకటరమణ, విశ్రాంతి వ్యవసాయ అధికారి సతీమణి భవాని సహాయ సహకారాలతో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దోనుబాయి సర్పంచ్ కూరంగి వెంకునాయుడు. కూరంగి అజయ్ కుమార్. మాజీ ఎంపీటీసీ నిర్మల సత్యనారాయణ. ధూప కళ్యాణి. శాసపు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కళింగ వైశ్య కార్పోరేషన్ డైరెక్టర్‌గా సంతోష్



ఇచ్ఛాపురం, నవంబర్ 11 ప్రభాతవార్త

రాష్ట్ర కళింగ కోమటి (కళింగ వైశ్య) వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ బోర్డు డైరెక్టర్‌గా మున్సిపాలిటీకు చెందిన వూనా సంతోష్‌ను నియమించారు. నియోజకవర్గంలో బి.శ్రీకాంత్ అనే మరో వ్యక్తికి కూడా డైరెక్టర్ పదవి వరించింది. సంతోష్‌కు పదవి లభించడం పట్ల 7వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ రంగాల శ్రీనివాస్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మధ్యాహ్నా భోజన పథకంను పరిశీలించిన ఎంఈఓ



జలుమూరు, నవంబర్ 10 ప్రభాతవార్త:

మండలంలోని కరవంజి మోడల్ స్కూల్ విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకంను మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు సోమవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అనేది మోడల్ స్కూల్ విద్యార్థులు నిరూపించినట్లు సంతృప్తిని వ్యక్తం చేశారు. సుమారుగా 500 మంది విద్యార్థులు క్రమశిక్షణతో మధ్యాహ్నం భోజనం చేయడం జరిగింది. ప్రతి విద్యార్థి భోజనం దుర్వినియోగం చేయకుండా ఆరగించడం ఇక్కడ ప్రత్యేకత అని తెలియజేయుటకు ఎంతో సంతోషంగా ఉన్నదని ఎంఈఓ తెలిపారు. విద్యార్థులు క్యూలైన్‌లో భోజనం ప్లేట్లు పట్టుకొనే ముందు ఉపాధ్యాయులకు, వంట చేసేవారికి నమస్కరించి భోజనం చేయటం జరుగుతుందని తెలిపారు. వీరిని ఇంత క్రమశిక్షణగా ఉంచడంలో ప్రిన్సిపాల్ శివకుమార్, శ్రీనివాసరావు, పిడి వినోద్ ప్రధాన పాత్ర పోషించినట్లు పేర్కొన్నారు.

# కన్నుల పండుగగా రెయ్యమ్మ తల్లి ఊరేగింపు



సంతబొమ్మాళి, నవంబర్ 10, ప్రభాతవార్త

మండలంలోని గోవిందపురంలో శ్రీ రెయమ్మ తల్లి సంబరాలు రెండో రోజు అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. సాము గరిడీలు, డప్పు వాయిద్యాలు మధ్య పుర వీధులలో రెయ్యమ్మ తల్లిని అత్యంత వైభవంగా ఊరేగించారు. మూడో రోజున పెద్ద ఎత్తున ఘటాలతో భక్తులు అమ్మవారికి మొక్కులు సమర్పించనున్నారు. రెయ్యి రామిరెడ్డి, ప్రసాదరెడ్డి ఇలవేల్పు రెయ్యమ్మ తల్లి సంబరాలు మూడు రోజులు పాటు జరిపిస్తారు. ఈ సంబరాలు సందర్భంగా అమ్మవారి ఆలయం, గ్రామంలో ప్రధాన వీధులు విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరణ చేశారు. అలాగే రాత్రి వేళ పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# హరనామస్మరణతో మార్మోగిన శివాలయాలు



కోటబొమ్మాళి, నవంబర్ 10 ప్రభాతవార్త:

కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా కోటబొమ్మాళి మండలంలోని శివాలయాల్లో భక్తులు ఓంకారం, హరనామ స్మరణతో మార్మోగాయి. స్థానిక ఉమా మల్లేశ్వరస్వామి ఆలయంలో వేకువజామున 3 గంటల నుంచే భక్తులు క్యూ కట్టారు. భక్తులు రద్దీని చూసి ఆలయ కార్యనిర్వహాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ, సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. కొత్తపేటలో గల శివకేశవ పంచాయతన క్షేత్రంలో ఆలయ ప్రదాన అర్చకులు బి.గౌరీశంకరశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అలాగే జర్జంగి, యలమంచిలి ఉన్న శివాలయాల్లో రెండో సోమవారం సందర్భంగా భక్తులతో రుద్రాభిషేకం, ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. అలాగే సుబ్బరావుపేట, చవితిపేట, చిట్టేవలస, దంత, లఖందిడ్డి, కురుడు, లఖందిడ్డి, హరిశ్చంద్రపురం తదితర గ్రామాల్లో గల శివాలయాల్లో భక్తులు అభిషేక పూజలతో శివనామస్మరణ చేశారు.

# ఫీజు రీయంబర్స్‌మెంట్ ఎక్కడా..? మళ్ళీ బకాయిల పర్వం మొదలైంది!!

కొత్తూరు, నవంబరు 10 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి పాలనలో మళ్లీ ఫీజు బకాయిల పర్వం ప్రారంభమైందని వైఎస్సార్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద విద్యార్థుల చదువులకు తీవ్ర ఆటంకం కలిగించే విధంగా ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకం టీడీపీ ప్రభుత్వంలో అతి గతి లేకుండా పోయిందని ఆమె తెలిపారు. పేదరికం కారణంగా ఏ విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి ఆశయాలకు టీడీపీ పూర్తిగా విరుద్ధంగా వ్యవహరించిందని విమర్శించారు. టీడీపీ కూటమి పాలనలో ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు విపరీతంగా పేరుకుపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులపై ఆర్థిక ఒత్తిడి తెచ్చాయని అన్నారు. సకాలంలో ఫీజులు చెల్లించకపోవడం వల్ల ఎందరో పేద విద్యార్థులు చదువు మధ్యలోనే వదిలేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డి పాలనలో జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన అనే పథకాల ద్వారా ప్రతి పేద విద్యార్థికి పూర్తి ఫీజు రీయంబర్స్‌మెంట్ లభించిందని ఆమె గుర్తు చేశారు. ప్రతి త్రైమాసికానికి ఎటువంటి ఆలస్యం లేకుండా తల్లుల ఖాతాల్లోకి నేరుగా నిధులు జమ చేయడం ద్వారా ప్రభుత్వం పేద విద్యార్థుల చదువులకు భరోసా కల్పించిందని తెలిపారు. పేద విద్యార్థుల తల్లిదండ్రులు అప్పుల బారిన పడకుండా ఉండాలనే లక్ష్యంతో వైఎస్సార్సీపీ ప్రభుత్వం విద్యారంగంపై వేల కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టిందని, దీనివల్ల రాష్ట్ర విద్యారంగం అభివృద్ధి పథంలో ముందుకు సాగిందని రెడ్డి శాంతి పేర్కొన్నారు.


# హవా చాటిన కత్తులకవిటి హైస్కూల్ విద్యార్థులు



వీరఘట్టం, నవంబర్ 10 ప్రభాతవార్త

పలు పోటీలలో తమ సత్తాను చాటి జిల్లా, రాష్ట్రస్థాయి లలో పాఠశాల పేరును ఇనుమడింపజేసిన మండలంలోని కత్తులకవిటి హైస్కూల్ విద్యార్థులకు సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పైల సుధారాణి వారి సిబ్బంది విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పోటీలలో రాణించాలంటూ వారిని ఆశీర్వదించారు. సరదా చదువులు సంస్థ ద్వారా పాలకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన శ్రీ సత్యసాయి టాలెంట్ హంట్ పరీక్షలో వివిధ మండలాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. అయితే ఈ పరీక్షలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థి గొడ్డు చైతన్య ప్రథమ స్థానం సాధించారన్నారు. ప్రథమ స్థానం సాధించిన తమ హైస్కూల్ విద్యార్థికి 5000 రూపాయల నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రాన్ని కూడా అందజేశారన్నారు. అలాగే తమ పాఠశాలకు చెందిన సిహెచ్ గాయత్రి, టి.నికేష్ వర్మ సాఫ్ట్ టెన్నిస్ విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని హెచ్ఎం సుధారాణి తెలిపారు. వీరు ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధారాణి, ఉపాధ్యాయులు ఎస్ఎంసి చైర్మన్, గ్రామ పెద్దలు తదితరులు ప్రత్యేకంగా వారిని అభినందించారు.

శ్రీకాకుళం వార్త



# డయాలసిస్ రోగీకి ఎస్‌జీఎఫ్ సంస్థ సహాయం



కవిటి, నవంబర్ 10 ప్రభాతవార్త:

కవిటి మండలం, కొండిపుట్టుగ గ్రామానికి చెందిన కొర్రాయి నీలయ్య (40)అనే వ్యక్తి, గత పదేళ్లుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ గత సంవత్సరం నుంచి డయాలసిస్ చేయించుకుంటున్నారు. తన భార్య ఒక కిడ్నీ ఇవ్వడానికి ముందుకు వచ్చింది. కానీ వైద్యులు చికిత్సకోసం 6 లక్షలు ఖర్చు అవుతాయని అంచనా వేయడం జరిగింది. ఆటో నడిపి కుటుంబాన్ని పోషించే వ్యక్తి అనారోగ్యం కారణంగా వృత్తికి దూరమై ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని గ్రామ యువత సంస్థకు సమాచారం ఇవ్వడంతో ఎస్‌జీఎఫ్ సంస్థ తరుపున తక్షణ సహాయంగా 13000 రూపాయలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్‌జిఎఫ్ సభ్యులు మాట్లాడుతూ దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి నీలయ్య కుటుంబానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

# నీలకంఠేశ్వర స్వామిని దర్శించిన ఎమ్మెల్యే ఎంజీఆర్

## అన్నప్రసాద కార్యక్రమానికి రూ.20వేలు విరాళం అందజేసిన ఎమ్మెల్యే



హిరమండలం, నవంబర్ 10 ప్రభాతవార్త:

పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ నీలకంఠేశ్వర స్వామిని కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో జరిగిన అన్నప్రసాద కార్యక్రమానికి రూ.20,000లు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి వారి ఆశీర్వచనం తీసుకున్నారు. కార్తీక మాసం ఆధ్యాత్మికతకు ప్రతీకగా ప్రతి భక్తుడు తనలోని భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని, సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కేశువస్వామికి ప్రత్యేక పూజలు



రణస్థలం, నవంబర్ 11 ప్రభాతవార్త:

రణస్థలం పంచాయతీ రణస్థలం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ కేశువస్వామి ఆలయాన్ని శ్రీకాకుళం సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీనాయుడు సోమవారం సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. కేలం వెంకటరమణ, గొర్లె కూర్మినాయుడు, మహంతి అప్పలనాయుడు, గొర్లె సూర్యనారాయణ గ్రామ మహిళలు యువకులు పాల్గొన్నారు.

# విద్యుత్ మీటర్లుకు అనుమతులు ఇవ్వాలి



కోటబొమ్మాళి, నవంబర్ 10 ప్రభాతవార్త:

స్థానిక మేజర్ పంచాయతీ పరిధిలో గల ప్రకాశనగర్ కాలనీలో నిర్మించిన ఇళ్లకు విద్యుత్ మీటర్లు పెట్టుకొనేందుకు అనుమతులు ఇవ్వాలని స్థానిక డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్‌కు సోమవారం మండల టిడిపి అధ్యక్షుడు బోయిన రమేష్ పలువురు లబ్ధిదారులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఎన్టీఆర్ ప్రభుత్వ హయంలో ప్రకాష్‌నగర్ కాలనీలో పలువురు లబ్ధిదారులకు ఇళ్లు, స్థలాలు మంజూరు చేశారని, ప్రస్తుతం ఆ ఇళ్లు శిదిలావస్థకు చేరుకోవడంతో అక్కడ నూతనంగా ఇల్లు నిర్మించుకున్న వారికి పూర్తి హక్కులు కల్పించి విద్యుత్ మీటర్లు పెట్టుకొనేందుకు అనుమతులు ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మజ్జి క్రిష్ణారావు, మెట్ట మోహనరావు, అచ్చెయ్యరెడ్డిలు ఉన్నారు.


# రాష్ట్ర కళింగ కోమటి సంక్షేమ అభివృద్ధి డైరెక్టర్‌గా తూముల రమేష్



వీరఘట్టం, నవంబర్ 10 ప్రభాతవార్త

మండల కేంద్రం వీరఘట్టంకు చెందిన సీనియర్ తెలుగుదేశం నాయకులు, వైశ్య సంఘం కుల పెద్ద తూముల రమేష్‌కు రాష్ట్ర కళింగ కోమటి సంక్షేమ అభివృద్ధి డైరెక్టర్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొదటి నుంచి తెలుగుదేశం పార్టీని నమ్ముకుంటూ కార్యకర్తగా, నాయకునిగా ఎదుగుతూ అందరిలో మంచి గుర్తింపు తెచ్చుకున్న రమేష్‌కు ఈ పదవి ఇవ్వడం ఎంతో సముచితమంటూ పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈయన పార్టీకి సేవ చేస్తూ, తన వైశ్య కులాన్ని కూడా అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు శ్రమించారు. ఎంత ఎదిగినా ఒదిగే ఉండడం రమేష్ నైజం ఈయనకు డైరెక్టర్‌గా పదవి లభించడంతో వీరఘట్టం పండగ వాతావరణంగా మారిపోయింది. డైరెక్టర్‌గా నియమితులైన తూముల రమేష్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ తాను నమ్ముకున్న పార్టీ తనను గౌరవించి ఉన్నతమైన పదవిని కట్టబెట్టిందని, ఇందుకు తాను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, మాజీమంత్రి, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావులకు తాను ఎంతో రుణపడి ఉంటానని అన్నారు. అంతే కాకుండా తనకి ఈ పదవిని వచ్చేందుకు సహకరించిన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు ఆయన తెలిపారు. తన పదవీకాలంలో పార్టీ అభివృద్ధితోపాటు తన కులం అభివృద్ధిని కూడా రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తానని ఆయన వెల్లడించారు. ఈయనకు పదవి లభించడం పట్ల తోటపల్లి ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ నిమ్మక పాండురంగ మాజీ ఏఎంసీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, వీరఘట్టం పట్టణం తెలుగుదేశం నాయకులు జామి లక్ష్మీనారా యణ, బల్ల హరిబాబు, నీటి సంఘం అధ్యక్షులు చింత ఉమామహేశ్వరరావు, పొన్నాడ నాగేశ్వరరావు, గొర్లె గౌరు నాయుడు, జంపు శేఖర్, చుక్క శ్రీనుతో పాటు కూటమి నాయకులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.


# ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమి



సంతబొమ్మాళి, నవంబర్ 10 ప్రభాతవార్త

పోతునాయుడుపేటలో ఆర్ అండ్ బి రోడ్డుకు ఆనుకుని ఉన్న 12 సెంట్లు ప్రభుత్వ భూమిని ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆక్రమించుకున్నారు. పంట పొలాలకు నీరు పారే కాలువను ఆక్రమించి మట్టి వేసి ఎత్తు చేశారు. దీనిపై రైతులు ఆందోళన వ్యక్తం చేసి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన రెవెన్యూ అధికారులు ఆక్రమణ వాస్తవమని తేల్చి సంబంధిత రియల్ ఎస్టేట్ వ్యాపారికి నోటీసులను అందజేశారు. నోటీసులు ఇచ్చి రెండు నెలలు కావస్తున్న ఆక్రమణలను తొలగించకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న రెవెన్యూ సిబ్బంది రియల్ ఎస్టేట్ వ్యాపారితో కుమ్మక్కైపోయారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఆక్రమించిన భూమి విలువ ప్రస్తుత మార్కెట్‌లో సుమారు 30 లక్షల వరకు ఉంటుంది. మూలపేట పోర్టు నిర్మాణం చేపట్టడంతో భూములు విలువ అమాంతంగా పెరగడంతో ప్రభుత్వ భూములపై రియల్ ఎస్టేట్ వ్యాపారులు కన్ను పడింది. దీనికి తోడు కొందరు క్షేత్రస్థాయిలో ఉన్న అధికారులు సపోర్ట్ ఇవ్వడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు మరింత బరితెగిస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు. దీనిపై తహసిల్దార్ హేమసుందరరావును అడుగగా ప్రభుత్వ భూమి ఆక్రమణ నిజమేనని, సంబంధిత రియల్ ఎస్టేట్ వ్యాపారికి నోటీసులు కూడా అందజేశామని అన్నారు.

# తుఫాన్ బాధితులకు బట్టలు పంపిణీ



కంచిలి, నవంబర్ 10 ప్రభాతవార్త:

నువాగడ పంచాయతీలో మొంథా తుఫాను ప్రభావం వల్ల ఇల్లు కోల్పోయిన బాధితులకు సోమవారం కంచిలి మండల జడ్పీటీసీ మరియు మాజీ ఎంపీపీ ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు తన వంతుగా బట్టలు అందజేశారు. వారికి మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మరియు భర్త ఋషి, హైకోర్టు న్యాయవాది రత్నాల సారధి చౌదరి, మాజీ వైస్ ఎంపీపీ మునకల వీరాస్వామి, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.